Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
సంపుటి: 3 సంచిక: 82, పేజీలు - 12
బుధవారం, జూన్ 7, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

# మీరే నా బలం.. బలగం

## - నాగర్‌కర్నూల్ సభలో కేసీఆర్ కీలక వ్యాఖ్యలు





- కాంగ్రెస్ వస్తే.. నమలకుండా మింగేస్తారు
- నాగర్‌కర్నూల్‌లో కలెక్టరేట్ ప్రారంభించిన కేసీఆర్
- పాలమూరుపై ప్రేమ చాటుకున్న సీఎం కేసీఆర్
- తెలంగాణ ప్రజలే తన బలగమని చెప్పిన కేసీఆర్

**నాగర్‌కర్నూల్ (ప్రశ్న న్యూస్)** ఉమ్మడి పాలనలో వలసలతో అల్లాడిపోయిన పాలమూరు ప్రస్తుతం అభివృద్ధితో విలసిల్లటం చూస్తుంటే ఆనందం కలుగుతోందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించిన సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, కలెక్టరేట్ ప్రారంభించిన అనంతరం బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే నాగర్‌కర్నూల్‌పై ప్రేమను చాటుకున్నారు కేసీఆర్. పాలమూరు అనగానే విదేశీయులను, ప్రపంచ బ్యాంకువారిని తీసుకువచ్చి చూపించేంత భయంకరమైన పరిస్థితులుండేవని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. తెలంగాణ వచ్చాక అమలు చేసిన మొదటి పథకం మిషన్ కాకతీయ కింద చెరువులకు పునర్ వైభవం కల్పించామని చెప్పుకొచ్చారు. అప్పుడు మురికి తుమ్మలు, లొట్టపీస్ చెట్లతో నిండి

8లో ▶

## రాజస్తాన్‌లో కాంగ్రెస్‌కు

# భారీ షాక్

- సచిన్ పైలట్ వేరు కుంపటి
- నాలుగు సంవత్సరాలుగా ఆధిపత్య పోరు
- అశోక్ గెహ్లాట్‌తో సయోధ్య కుదిర్చిన హైకమాండ్
- కాంగ్రెస్ పార్టీతో అనుబంధం తెంచుకోడానికి సిద్ధం

**జైపూర్ (ప్రశ్న న్యూస్)** మరో నాలుగైదు నెలల్లోనే ఎన్నికల జరనుండగా రాజస్థాన్ కాంగ్రెస్‌లో అసమ్మతి సెగలు రగులుతూనే ఉన్నాయి. ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, మాజీ డిప్యూటీ సీఎం సచిన్ పైలట్ మధ్య గత నాలుగేళ్లుగా జరుగుతోన్న ఆధిపత్యపోరు చల్లార్చడానికి అధిష్ఠానం చేస్తున్న ప్రయత్నాలు అంతంగా ఫలించడం లేదు. ఈ నేపథ్యంలో సచిన్ పైలట్ సొంత కుంపటి పెట్టుకోవడానికి సిద్ధమైనట్లు ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఆయన కాంగ్రెస్‌తో తెగదెంపులు చేసుకుని, కొత్త పార్టీని

8లో ▶



## కాంగ్రెస్‌లోకి

# పొంగులేటి, జూపల్లి.?

- పొంగులేటి, జూపల్లి చేరికకు ముహూర్తం ఫిక్స్
- ఈ నెల 20 లేదా 25న చేరే అవకాశం
- వారితో పాటు మరికొంతమంది నేతలు చేరే అవకాశం

**ఖమ్మం (ప్రశ్న న్యూస్)** ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్‌లో చేరికకు లైన్‌క్లియర్ అయింది. ఈ నెల 20న లేదా 25న వారిద్దరు హస్తం గూటికి చేరే అవకాశముంది. ఈ మేరకు కాంగ్రెస్‌లో చేరే విషయంపై ఇప్పటికే అనుచరులకు కూడా సానుకూల సంకేతాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభలో ఇరువురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారని సమాచారం. పొంగులేటి, జూపల్లికి కాంగ్రెస్‌తో పాటు బీజేపీ నుంచి కూడా ఆహ్వానం వచ్చింది. రాష్ట్ర బీజేపీ చేరికల కమిటీ



8లో ▶

## కేసీఆర్ ఫ్యూజులు

# పీకడం ఖాయం

- బీజేపీ-బీఆర్ఎస్ మధ్యే యుద్ధం అన్న ఈటల



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఫ్యూజ్‌లు పీకటం ఖాయమని బీజేపీ నేత ఈటల రాజేందర్ అన్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించుతామని ప్రజలకు ఎవరు నమ్మకం కలిగిస్తారో వారికి మాత్రమే ఓట్లు వస్తాయన్నారు. రంగారెడ్డి జిల్లా ఆమన్‌గల్‌లో నిర్వహించిన బీజేపీ విజయ సంకల్ప సభలో మాట్లాడిన ఆయన వందల కోట్లు ఖర్చు పెట్టినా కేసీఆర్‌కు ఓటమి తప్పదని అన్నారు.

8లో ▶

## చిన్న సమస్యను పెద్ద విపత్తులా

# చూపే ప్రయత్నం

### - పోలవరంలో సీఎం జగన్ టూర్

- ప్రాజెక్టు పనుల్ని పరిశీలించిన సీఎం
- పోలవరం పనుల పురోగతిపై సమీక్ష, దిశా నిర్దేశం
- చిన్న సమస్యలను విపత్తుగా చూపిస్తున్నారని ఫైర్
- దౌర్భాగ్యమైన మీడియా రాష్ట్రంలో ఉందన్న జగన్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పోలవరంలో పర్యటించారు. తాడేపల్లి నుంచి వెళ్లిన సీఎం.. పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతంలో ఏరియల్ సర్వే చేపట్టారు. ఏరియల్ సర్వే ద్వారా పోలవరం పనులను పరిశీలించారు. దిగువ కాఫర్ డ్యాం దగ్గర పూర్తైన పనులను సీఎం జగన్ పరిశీలించారు. ఈసీఆర్ఎఫ్ డ్యాం గ్యాప్-2 వద్ద కోతకు గురైన డయాఫ్రమ్ వాల్ ఈసీఆర్ఎఫ్ డ్యాం పనుల పురోగతిని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. పోలవరం పనుల పురోగతిపై అధికారులు ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఎగువ కాఫర్ డ్యాం వద్ద ఫోటో ఎగ్జిబిషన్‌ను సీఎం జగన్ తిలకిస్తున్నారు. వరదల సమయంలో ఎగువ కాఫర్ డ్యాం పెంచిన ఎత్తు తీరును, పూర్తైన పనుల వివరాలను అధికారులు సీఎంకు



8లో ▶

## కత్తులు దూసుకున్న పార్టీలు

# కౌగిలించుకుంటాయా.?

- రాష్ట్రంలో రాజకీయ దుమారం లేపుతున్న కర్ణాటక ఫలితాలు
- తెరపైకి బీజేపి టీడిపి పొత్తుల వ్యవహారం
- బీజేపి పెద్దల ఆశిస్సులకై తెగ ఆరాట పడుతున్న చంద్రబాబు
- ఎన్నికలనాటికి రాజకీయ పొత్తులు ఎన్ని మలుపు తిరగనున్నాయో.

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాజకీయాలు ఎప్పుడు ఏ మలుపు తీసుకుంటాయో ఎవరు ఊహించలేరు. కత్తులు దూసుకున్న పార్టీలు కౌగిలించుకోవడం రాజకీయాల్లో సర్వసాధారణం. విమర్శలు చేసిన నోటితోనే పొగడ్తలు వర్షం కురిపించడం ఇక్కడ పరిపాటి. అందుకే రాజకీయాల్లో శాశ్వత మిత్రులు శాశ్వత శత్రువులు ఉండరనే నానుడి

8లో ▶



## ఒక రాష్ట్రంలో ఒక రాజకీయ పార్టీకి రెండు కార్యాలయాలా.?

- కేసీఆర్ సర్కారీ భూములను కూడా వదలడంలేదని షర్మిల ఆరోపణ
- కారు చౌకకే భూములు కాజేస్తున్నాడని మండిపాటు
- దొర ఆడిందే ఆట పాడిందే పాట అంటూ విమర్శలు



8లో ▶

## జగన్ పాలనలో అత్యధికంగా

# నష్టపోయింది రెడ్లే

- కడప జిల్లాలో కొనసాగుతున్న లోకేశ్ పాదయాత్ర
- కడప పుత్తా ఎస్టేట్స్ లో రెడ్డి సామాజిక వర్గ ప్రముఖులతో లోకేశ్ భేటీ
- జగన్ పాలనలో నలుగురు రెడ్లే బాగుపడ్డారని విమర్శలు

**కడప (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి జగన్ సొంత జిల్లా కడప గడ్డపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర కొనసాగుతోంది. పాదయాత్ర

8లో ▶



## అవినాష్ రెడ్డికి ముందస్తు

# బెయిల్ రద్దు చేయండి

- సుప్రీంకోర్టులో సునీత పిటిషన్ - అవినాష్ ముందస్తు బెయిల్‌ను సవాల్ చేసిన సునీత
- ముందస్తు బెయిల్ రద్దు చేయాలని కోరిన సునీత
- గత నెల 31న అవినాష్‌కు ముందస్తు బెయిల్ మంజూరు

**న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్)** వైఎస్ అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్ మంజూరు చేసిన ముందస్తు బెయిల్ పై వైఎస్ సునీత రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వివేకా కేసులో సీబీఐ మోపిన అభియోగాలను హైకోర్టు సరిగ్గా పరిగణనలోకి తీసుకోలేదన్నారు. అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని కోరారు. హైకోర్టు ఇచ్చిన తీర్పులో లోపాలు ఉన్నాయన్నారు. అవినాష్ పై మోపిన అభియోగాలన్నీ తీవ్రమైనవి

8లో ▶



## టీపాస్, ఐపాస్ లాంటి విధానం

# తెలంగాణలోనే ఉంది

- అమెరికాలో కూడా లేదన్న కేటీఆర్

**చౌటుప్పల్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో పరిశ్రమలకు అత్యంత పారదర్శకంగా అనుమతులు ఇస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. అలాగే టీపాస్, ఐపాస్ లాంటి విధానం అమెరికాలో కూడా లేదని పేర్కొన్నారు. చౌటుప్పల్ మండలం దండుమల్కాపూర్ గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో ఏర్పాటు చేసిన పారిశ్రామిక ప్రగతి ఉత్సవంలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈక్రమంలోనే తెలంగాణ టాయ్స్ పార్క్‌కు మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. మృదువైన బొమ్మలు, ఎలక్ట్రానిక్, ప్లాస్టిక్, నాన్ టాక్సిక్, సిలికాన్ బొమ్మలతో పాటు పర్యావరణ అనుకూలమైన బొమ్మల తయారీని ప్రోత్సహించడానికి అనేక చర్యలు

8లో ▶



# తెలంగాణలో మళ్లీ నిలదొక్కుకుంటాం

## - టీడీపీకి పూర్వవైభవం గ్యారంటీ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో తెలుగు దేశం పార్టీకి మళ్లీ మంచి రోజులు వస్తాయని, ఏదో ఒకరోజు తప్పకుండా తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం వస్తుందని ఆపార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రస్తుతం తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా ఉందంటే.. అది తెలుగు దేశం ప్రభుత్వం వేసిన పునాది అని చెప్పుకున్నారు. తెలంగాణలో టీడీపీ అధికారంలో లేకపోయినా పార్టీ శ్రేణుల్లో మాత్రం ఉత్సాహం బాగుందని అన్నారు. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో పార్టీ శ్రేణులను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడారు. ఎన్టీఆర్, పీవీ నరసింహారావు దేశానికి దశ దిశ చూపించారని చంద్రబాబు అన్నారు. టీడీపీ వచ్చిన తర్వాతే తెలుగువారి ప్రతిభ ప్రపంచానికి తెలిసిందని, ఇప్పుడు తెలుగు వారు ప్రపంచం నలుమూలలా ఉన్నారంటే అది తెలుగు

8లో ▶



# కళలతో సంస్కృతి గొప్పతనం తెలుసుకోవాలి

**– త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి**





**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** కళల ద్వారా మన సంస్కృతి,సాంప్రదాయాల విశిష్టత నేటి సమాజానికి తెలుస్తోందని త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి పేర్కొన్నారు.నెల్లూరుజిల్లా కలువాయి మండలం రాజుపాలెం సమీపంలో ఉండే పరమానంద ఆశ్రమం లో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఆశ్రమంలో జరిగిన యాగ,హోమ,పూజ కార్యక్రమాలలో త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన స్వయంగా తిలకించారు.గూడూరు శివలలిత భరత నాట్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో పిండి మల్లిక శిష్య బృందం సాంప్రదాయ,భక్తి గీతాలకు చేసిన నృత్య అభినయం భక్తులకు ఎంతగానో ఆకట్టుకుంది.నృత్య గురువు పిండి మల్లిక,చిన్నారులు సుహర్షిని ,ప్రజ్ఞ,మితిన్ శ్రీనివాస్ ,ప్రియాంక, అమృత, అమూల్య, మోక్ష శ్రీ,షంప్రమిత, భవిష్య ,శ్రీధార,దాన్వి, కారుణ్య, గగన ,ఐశ్వర్య, మనస్వినలను చినజీయర్ స్వామి ప్రత్యేకంగా అభినందించి,ఆయన చేతుల మీదుగా లక్ష్మి పతకాలు, జ్ఞాపికలను అందజేశారు. నిర్వాహకులు అమర్థలూరు వెంకటేశ్వర్లు,శైలజ, మణికంఠ, జయశ్రీ, గురు సాయి, మనీఊర్జిత్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రూప్ - 1 పరీక్షను వాయిదా వేయాలి

**బహుజన విద్యార్థి సంఘాలు, ఓయూ జేఏసీ**

**చలో టీఎస్పీఎస్సీ ముట్టడిని కార్యక్రమంను అడ్డుకున్న ఓయూ పోలీసులు**

**బహుజన విద్యార్థి సంఘాల ఓయూ జేఏసీ నాయకుల అరెస్ట్**





ఓయూ (ప్రశ్న న్యూస్) ఉస్మానియా యూనివర్సిటీలో బుధవారం బహుజన విద్యార్థి సంఘాలు, ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో టీఎస్పీఎస్సీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన విద్యార్థి నిరుద్యోగులను ఓయూ ఆర్ట్స్ కాలేజ్ వద్ద అరెస్టు చేయడం జరిగింది. టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ కు మాస్ కాపీయింగ్ కు బాద్యులు అయిన పాత టీఎస్పీఎస్సీ బోర్డు ఛైర్మన్, సెక్రెటరీ సభ్యులను తొలగించిన తరువాత తిరిగి ఎగ్జామ్స్ ను నిర్వహించాలని చేస్తున్న ఆందోళనలు పట్టించుకోకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ పాత బోర్డు ఆధ్వర్యంలో నే మళ్ళీ పరీక్షలు నిర్వహించడం అంటే మళ్లీ నిరుద్యోగులను మోసం చేయడమే అవుతుందన్నారు. ఈ సందర్భంగా బహుజన స్టూడెంట్స్ జాక్ చైర్మన్, బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల సంజయ్ మాట్లాడుతూ 30 లక్షల మంది విద్యార్థినిరుద్యో గుల మనోభావాలను దెబ్బతీస్తూ వారికి ఎలాంటి నమ్మకం కల్పించకుండా నిరుద్యోగులకు భరోసా ఇవ్వకుండా మళ్లీ తిరిగి గ్రూప్ వన్ పరీక్షగను నిర్వహించడం అంటే నిరుద్యోగులను మోసం.చేయడమే అవుతుందన్నారు. విద్యార్థి నిరుద్యోగుల మనోభావాలను దెబ్బతీస్తున్న ఈ బిఆరెస్ ప్రభుత్వం ను మరో ఆరు నెలల తర్వాత జరిగే ఎన్నికలో ఓటు అనే ఆయుధంతో ఒడిస్తామని విద్యార్థి నిరుద్యోగులుగా హెచ్చరిస్తున్నమన్నారు. ఈ మొండి తొండి ప్రభుత్వాన్ని గద్దె దింపేదాకా విద్యార్థి నిరుద్యోగులు నిద్రపోరని ఈ బిఆరెస్ ప్రభుత్వానికి విద్యార్థి నిరుద్యోగ సత్తా ఏంటో చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిగంటి వేణుగోపాల్, బిఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు పోమాల అంబేద్కర్, తగర ప్రవీణ్, జీవన్ నాయక్, అంజి, యుగంధర్, రాజు, చందు ,ఆనంద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏం చేశారని పరిశ్రామిక ప్రగతి ఉత్సవాలు జరుపుకుంటున్నారు

**దాసరి ఉష బీఎస్పి పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్**



పెద్దపల్లి (ప్రశ్న న్యూస్) పెద్దపల్లి జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉష మాట్లాడుతూ బీఆర్ఎస్ (తెరాస) అధికారంలోకి వస్తే వంద రోజుల్లో తెలంగాణలో మూతపడ్డ పరిశ్రమలు తెరిపిస్తానని ఉద్యమ టైంలో ఎన్నికల మేనిఫెస్టివ హామీలు ఇచ్చిన కేసీఆర్ అధికారంలోకి వచ్చి 9 ఏళ్ళు అయిన తెలంగాణలో మూత పడ్డ పరిశ్రమలు ఎందుకు తెరవలేదు తెలంగాణకి తల మాణికమైన నిజం సుగర్స్ ఫ్యాక్టరీ, అజం జాహి మిల్, ప్రగా టూల్స్, ఆల్విన్, హెచ్ఎంటి, ఐడిపిఎల్ లను ప్రభుత్వం ఎందుకు తిరిగి తెరవడం లేదు, తెలంగాణలో మూతపడ్డ పరిశ్రమలను తిరిగి ప్రారంభించలేని ముఖ్యమంత్రి కేసీఆర్, ఆంధ్రాలో విశాఖ ఉక్కును కొంటానని ప్రగల్బాలు పలకడం హాస్యాస్పదం కాదా బయ్యారం ఒక్క కర్మ గారాన్ని ఏర్పాటు చేయాలని విభజన చట్టంలో పేర్కొన్న కేసీఆర్ మాత్రం కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదు తెలంగాణపై నిజంగా కేసీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే కేంద్రం మెడలు వంచి బయ్యారం స్టీల్ ప్లాంట్ ను ఎందుకు ఏర్పాటు చేయలేదు తెలంగాణలో కొత్తగా ఎన్ని పరిశ్రమలు ఏర్పాటు అయ్యాయి వాటిలో తెలంగాణకు చెందిన బీసీ , ఎస్సీ , ఎస్టీ , మైనార్టీ ఉద్యోగుల వాటా సంఖ్య ఎంత లెక్కలు తేల్చండి అదేవిధంగా ఎంతోమంది విద్యార్థులు టీఎస్పీఎస్సీ తో పాటు ఇంకా 15 పేపర్ లీకేజీలు అవడం వలన ప్రభుత్వం పట్ల విద్యార్థులకు నమ్మకం కోల్పోయారని,టీఎస్పీఎస్సీ అరాచకాలను ముగింపు పలకాలని నిన్న పెద్ద ఎత్తున టీఎస్పీఎస్సీ కార్యాలయం ముందు బహుజన్ సమాజ్ పార్టీ నాయకులందరూ కూడా దీక్ష చేయడం జరిగిందని ఎంతో శాంతియుతంగా చేస్తున్న దీక్షను పోలీసుల సైన్యంతో అడ్డుకోవడం జరిగిందన్నారు ఈ ప్రభుత్వ అసమర్థత పాలనను విద్యార్థులు నిరుద్యోగులు రైతులు ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో వారికి ప్రజలు మంచి గుణపాఠం చెబుతారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జోనల్ మహిళా కన్వీనర్ కుమ్మరి సవిత, అసెంబ్లీ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్ అసెంబ్లీ మహిళా కన్వీనర్ ఆముదాల అరుణ పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిళ్ళ శారద, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎం డి అజీమ్, పెద్దపల్లి మండల కోశాధికారి ప్రశాంత్, ఎండి సాదిక్, వరలక్ష్మి, కరట్లపల్లి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాన్ని చేరుకునేందుకు పట్టుదలతో ముందుకు సాగాలి

**గోపా రాష్ట్ర అధ్యక్షులు మద్దెల రమేష్ బాబు**

**గోపా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు**



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) లక్ష్యాన్ని చేరుకునేందుకు విద్యార్థులు పట్టుదలతో ముందుకు సాగాలని గోపా రాష్ట్ర అధ్యక్షులు మద్దెల రమేష్ బాబు గౌడ్ అన్నారు. గోపా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గౌడ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు. జిల్లా అధ్యక్షులు అమరేందర్ గౌడ్ అధ్యక్షుడు జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు మద్దెల రమేష్ బాబు గౌడ్ మాట్లాడుతూ గీతావృత్తిలో కష్టాలను ఎదుర్కొంటూ పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడుతున్న తల్లిదండ్రుల శ్రమను గమనంలో ఉంచుకొని పట్టుదలతో చదవాలని అన్నారు. సరైన లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. నాయకులు విద్యార్థులకు చదువుకోవడం కోసం అవసరమైన సలహాలను సూచనలు అందించడంతో పాటు చేయూతగా నిలబడతామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలతో పాటు జ్ఞాపకాలను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ రామ్మోహన్ గౌడ్ నరసయ్య గౌడ్ గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చిదుకు గోవర్ధన్ గౌడ్ పలువు గోపా నాయకులు ప్రతిభ కనబరిచిన విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వరంగల్ ప్రీతి ఘటన మరువక ముందే ఖమ్మంలో మరో ఘోరం

**నిప్పంటించుకొని వైద్య విద్యార్థిని మానస ఆత్మహత్య**





ఖమ్మం బ్యూరో (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలో ఏం జరుగుతుంది. విద్యార్థులు ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మళ్ళీ ఇదే విషయం ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో హాట్ టాపిక్ గా మారింది. కొందరు వైద్య విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడి వారి కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపుతున్నారు. మారుమూల ప్రాంతాల నుంచి వచ్చి మంచి భవిష్యత్తుకై ఎదగాల్సిన విద్యార్తులు ఇలా ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు అనే ప్రశ్నలకు మాత్రం జవాబు దొరకడం లేదు. తమ పిల్లల ఉజ్వల భవిష్యత్ గురించి కలలు కన్న వారి తల్లిదండ్రుల ఆశలను అడిఆశలు చేస్తూ వారికి పుట్టెడుదుఖాన్ని మిగిలిస్తున్నారు. ఇలాంటి విషాద ఘటనే ఖమ్మం మెడికల్ కళాశాలలో చోటుచేసుకుంది. ఇటీవల వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కాలేజీలో చదివిన మెడికో ప్రీతి ఆత్మహత్య చేసుకోవడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ ఘటన మరవకముందే ఇప్పుడు మళ్లీ ఖమ్మంలో మరోఘటన చోటుచేసుకుంది. ఖమ్మంలోని సముద్రాల మానస(22) అనే వైద్య విద్యార్థిని పెట్రోల్ పోసుకొని నిప్పంటిచుకుని ఆత్మహత్య చేసుకుంది. వరంగల్‌కు చెందిన మానస ఖమ్మంలోని మమత మెడికల్ కళాశాలలో నాలుగో సంవత్సరం చదువుతోంది. వైద్య కళాశాల ఎదురుగా ఉన్న హాస్టల్లో ఉంటోంది. హాస్టల్ భవనంలోనే గదిలో నిప్పంటించుకొని బలవన్మరణానికి పాల్పడింది. ఆమె మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆమె ఎందుకు ఇలా ఆత్మహత్య చేసుకుందో అనే విషయాలపై ఇంకా స్పష్టత లేదు. వేధింపులా? చదువు ఒత్తిడా? మానసికంగా ఆత్మస్థైర్యం కోల్పోయిందా అన్న కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.

## వాహన చోదకులకు హెల్మెట్ తప్పనిసరి

**– గూడూరు వన్ టౌన్ సిఐ జి హాజరత్ బాబు**



**(లక్ష్మణ్ –స్టేట్ బ్యూరో ప్రశ్న న్యూస్)** వాహన చోదకులకు రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలని . ఆపద సమయంలో హెల్మెట్ రక్షణగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ విధిగా వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని గూడూరు వన్ టౌన్ సిఐ జి హజరత్ బాబు తెలిపారు. మంగళవారం గూడూరు లోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద వాహనాలు తనిఖీ నిర్వహించారు. పలువాహనాలకు జరిమానాలు విధించారు. ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ,లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హెల్మెట్ రక్షణ కవచం లాంటిదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. సురక్షితంగా గమ్యాలను చేరుకోవాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనల గురించి తెలియజేయాలని సూచించారు. యువత అత్యుత్సాహంతో అతివేగంగా వాహనాలను నడిపి రోడ్డు ప్రమాదాల బారి పడకూడదన్నారు.హెల్మెట్ రక్షణ కవచం లాంటిదని, ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా ఈ నిబంధన పాటించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ఫోనలో మాట్లాడుతూ డ్రైవ్ చేయడం, పరిమితికి మించి ప్రయాణికులు వాహనాల్లో వెళ్లడం వంటివాటిని నియంత్రించగలిగితే రోడ్డు ప్రమాదాలు జరగవని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు సురక్షితంగా నడపాలని మిమ్మల్ని నమ్ముకుని మీ కుటుంబాలు ఉన్నాయని సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని ఆయన వాహన చోదకులకు సూచించారు.

## అధికారులతో ఆర్డీవో కిరణ్ కుమార్ సమీక్ష సమావేశం



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం గూడూరు రెవెన్యూ డివిజనల్ అధికారి యం. కిరణ్ కుమార్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గూడూరు డివిజను పరిధిలోని చిల్లకూరు, బాలయ్యపల్లి, వాకాడు, కోట, తహసీల్దార్లు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు, చిల్లకూరు, కోట మండలం అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్డిఓ కిరణ్ కుమార్ సమీక్ష సమావేశంలో సాగర్ మాల ప్రాజెక్టు లబ్ధిదారులకు నష్టపరిహారం చెల్లింపు విషయముపై చర్చించారు, భూ సేకరణకు సంబంధించి వేగవంతం చేయాలని తహసీల్దార్ లకు ఆదేశించారు. మండలాల తాసిల్దారులతో మండల భూ సమస్యలపై చర్చించారు. పేదలు కార్యాలయాలకు వచ్చి సమస్యలను వెల్లబుచ్చినప్పుడు తాసిల్దారులు స్పందించి పేదలకు తక్షణమే స్పందించి న్యాయం చేసే దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో తాసిల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు , గ్రామ రెవెన్యూ అధికారులుఅధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బెంగళూరులో గోదావరిఖని యువతీ హత్య



పెద్దపల్లి (ప్రశ్న న్యూస్) గోదావరిఖనిలోని మేదరు బస్తికి చెందిన రాజస్థాన్ వ్యాపారి కుమార్తె బెంగళూరులోని తన గదిలోమంగళవారం హత్యకు గురైంది. బెంగళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్న సదరు యువతిని తెలిసినవారే హత్య చేసి ఉంటారని అనుమానం సమాచారం అందడంతో కుటుంబ సభ్యులు బెంగళూరుకు బయలుదేరారు. హత్యగా అక్కడి పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించినట్టు తెలుస్తుంది ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేత



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) రామంతపూర్ డివిజన్ కి చెందిన మహేష్ కు కాళ్ళకి ఆపరేషన్ జరగడంతో ఖర్చులకు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు భారస రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు బోసాని పవన్ కుమార్, సూరం శంకర్, గణేశ్ యాదవ్, కృష్ణ యాదవ్, శ్రీశైలం యాదవ్, ఆకాశ్, ప్రవీణ్ యాదవ్, టిల్లు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## గాలిలో దీపంలా రైళ్ల భద్రత

భారత రైల్వే ప్రయాణీకుల భద్రతను గాలిలో దీపంగా మార్చేసిందనడానికి ఒడిశాలోని బాలాసూర్ వద్ద జరిగిన ఘోర ప్రమాద సంఘటన నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది. ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో చోటు చేసుకున్న మూడు రైళ్ల ఢీ ఘటన భారతీయ రైల్వేల భద్రతపై మరోసారి సందేహాల్ని రేకెత్తించింది. అంతే కాదు ఘటన జరిగిన ఒడిశా.. రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ స్వరాష్ట్రం కూడా కావడంతో ఆయన కూడా ఇరుకునపడ్డారు. ఇన్నాళ్లు కవచ్ పరిజ్ఞానం దేశమంతా వాడేస్తున్నామంటూ ఇక రైల్వే ప్రమాదాలే జరగవన్న రీతిలో ఊదరగొట్టిన కేంద్రానికి ఈ ఘటనను ఎలా సమర్ధించుకోవాలో తెలియడం లేదు. ఒడిశాలోని బహనాగ్ వద్ద జరిగిన కోరమాండల్, హౌరా-బెంగళూరు, గూడ్స్ రైళ్ల ఢీ ఘటన రైల్వేల్లో భద్రతా లోపాల్ని మరోసారి ఎత్తిచూపింది. ముఖ్యంగా కరోనా తర్వాత చోటు చేసుకున్న మార్పులతో వందే భారత్ రైళ్లను నడుపుతున్న రైల్వే ఈ ఘటనతో ఒక్కసారిగా ఆత్మరక్షణలో పడిపోయింది. ఇలాంటి ట్రాక్ లు, సిగ్నలింగ్ సిస్టమ్ లను ఉంచుకుని వందే భారత్ రైళ్లను నడిపితే ఊహకందని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తేలిపోయింది.వందల మంది మృత్యువాత పడిన ఆ సంఘటనకు సంబంధించి సహాయక చర్యలు ఒక వైపు సాగుతుండగానే అదే ఒడిశాలో ఒక గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. ఒడిశాలోని బర్గఢ్ జిల్లాలో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. సున్నపు రాయి లోడుతో వెళు తున్న ఈ రైలు సంబర్ధార వద్ద ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం సంభవించకపోయినపటికీ రైల్వే శాఖ నిర్లక్ష్యం పెను ప్రమాదం తరువాత కూడా ఇసుమంతైనా తగ్గకుండా కొనసాగుతోందనడానికి నిదర్శనంగా ఈ ఘటన నిలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో కూడా నిన్న రాత్రి మచిలీపట్నం, తిరుపతి ఎక్స్ ప్రెస్ రైళ్లో మంటలు చెలరేగాయి. ప్రయాణీకుల అప్రమత్తతతో పెను ముప్పు తప్పింది. ఈ ఘటన గుంటూరు స్టేషన్ కు సమీపంలో జరిగింది. చక్రాల రాపిడి కారణంగా మంటలు చెలరేగాయని రైల్వే శాఖ అధికారులు చెబుతున్నారు. ఇందుకు లూబ్రికెంట్లు అయిపోవడమే కారణమంటున్నారు. ప్రయాణీకులు అప్రమత్తమై వెంటనే చైను లాగి రైలును ఆపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. దాదాపు రెండు గంటల తరువాత రైలు అక్కడ నుంచి తిరుపతికి బయలుదేరింది. వరుస ప్రమాదాలతో రైలు ప్రయాణమంటేనే జనం భయపడే పరిస్థితి తలెత్తింది. ఒక బాలాసూర్ వద్ద మూడు రైళ్లు ఢీకొన్న ప్రమాదానికి సిగ్నల్ సెట్టింగ్ లను ఎవరో మార్చివేయడమే కారణమని స్వయంగా రైల్వే మంత్రి చెప్పడంతో అసలు రైళ్లలో ప్రయాణం ఏ మాత్రం సేఫ్ కాదని పలువురు విమర్శస్తున్నారు. కవచ్ రక్షణ ఉన్నా ఆ ప్రమాదాన్ని నిలువరించే పరిస్థితి లేదన్న రైల్వే మంత్రి ప్రకటన ప్రజలలో ఆందోళనను మరింతగా పెంచుతోంది. ఎవరిష్టం వచ్చినట్లు వారు సెట్టింగ్ లను మార్చేస్తే ఇక రైల్వే శాఖ భద్రతకు ఏం పూచిపడగలుగుతుందని ప్రశ్నిస్తున్నారు. సమగ్ర దర్యాప్తు, దర్యాప్తునకు ఉన్నత స్థాయి కమిటీ వంటి ఊకదంపుడు ప్రకటనలతో సరిపుచ్చడం కాకుండా.. కోరమాండల్ ఎక్స్ ప్రెస్ ప్రమాద ఘటనకు కారణమైన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అన్నిటికీ మించి రైల్వే శాఖలో నిర్లక్ష్యం ఏ మేరకు పేరుకు పోయిందనడానికి రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థలో లోపాల గురించి ఆ శాఖకు చెందిన ఉన్నతాధికారి ఒకరు మూడు నెలల కిందటే హెచ్చరించినా.. ఆ లోపాల సవరణ దిశగా ఏ చర్యా తీసుకోకపోవడమే నిదర్శనం. ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్‌లో మార్పు కారణంగానే కోరమాండల్ ఎక్స్ ప్రెస్ ప్రమాదం జరిగిందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రాథమికంగా వెల్లడించిన నేపథ్యంలో- ఇంటర్‌లాకింగ్ వ్యవస్థ వైఫల్యాన్ని ఆ ఉన్నతాధికారి గతంలోనే ఎత్తిచూపిన విషయం చర్చనీయాంశంగా మారింది. నైరుతి రైల్వే జోన్ ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేటింగ్ మేనేజర్ తన ఉన్నతాధికారులకు ఈ ఏడాది ఫిబ్రవరి 9న ఓ లేఖ రాశారు. ఫిబ్రవరి 8న సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌కు త్రుటిలో ఘోర ప్రమాదం తప్పింది. నాడు వాస్తవానికి అప్ మెయిన్ లైన్‌లో వెళ్లేందుకు ఆ రైలుకు తొలుత అనుమతి లభించింది. కానీ కొద్దిదూరం వెళ్లాక డౌన్ మెయిన్ లైన్‌లో వెళ్లేలా ఇంటర్‌లాకింగ్ ఉండటం కనిపించింది. దాన్ని గుర్తించిన లోకో పైలట్ అప్రమత్తమయ్యారు.రైలును వెంటనే నిలిపివేశారు. ఇంటర్‌లాకింగ్ ఉన్న ప్రకారం వెళ్లి ఉంటే ఘోర ప్రమాదం జరిగి ఉండేదే. సిగ్నలింగ్ వ్యవస్థలో తీవ్ర లోపాలు ఉన్నాయని ఈ ఉదంతం స్పష్టం చేస్తోందన్నది ఆ లేఖ సారాంశం.

కొన్నిసార్లు సిగ్నల్ ప్రకారం రైలు ప్రారంభమయ్యాక.. అది వెళ్లాల్సిన ట్రాక్ మారిపోతోందని పేర్కొన్నారు. ఈ వైఫల్యాలను నివారించేలా తక్షణం దిద్దుబాటు చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకతను ఆయనా లేఖలో స్పష్టంగా పేర్కొన్నారు.న అలా చేయని పక్షంలో ఘోర ప్రమాదాలు జరిగే ముప్పుందని లేఖలో హెచ్చరించారు. అయినా రైల్వే శాఖ ఆ హెచ్చరికను పట్టించుకోలేదు. ఫలితమే కోరమాండల్ ఎక్స్ ప్రెస్ ఘోర ప్రమాదం.

# అటు భద్రాద్రి.. ఇటు పాపికొండలు

- పర్యాటక సందడి షురూ - శైవక్షేత్రాల సందర్శనకు చలో
- సిటీ టూర్.. అనంతగిరి పర్యటన
- తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రత్యేక ప్యాకేజీలు





పర్యాటక సందడి తిరిగి మొదలైంది. కోవిడ్ కారణంగా చాలా కాలంగా ఇళ్లకే పరిమితమైన నగరవాసులు కాలక్షేపం కోసం పర్యటనలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ పర్యాటకుల అభిరుచికి అనుగుణమైన ప్యాకేజీలను రూపొందించింది. నగరంలోని చారిత్రక, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఏసీ, నాన్ ఏసీ బస్సుల్లో హైదరాబాద్‌ను సందర్శించే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది.



**ప్రకృతి ఒడిలో..** పాపికొండల యాత్ర: ఇది ప్రతి శుక్రవారం ఉంటుంది. రాత్రి 8.30 గంటలకు బయలుదేరుతారు. శనివారం ఉదయం భద్రాద్రికి చేరుకుంటారు. శ్రీరాముడి దర్శనం అనంతరం పర్ణశాలకు వెళ్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం పాపికొండలకు వెళ్తారు. రాత్రికి కొల్లూరులోని బ్యాంబూ హట్స్‌లో బస ఉంటుంది. మరుసటి రోజు బయలుదేరి తిరిగి నగరానికి చేరుకుంటారు. పెద్దవారికి చార్జీ రూ.4,594 ఉంటుంది. పిల్లలకు ఇందులో 80 శాతం వరకు చార్జీ ఉంటుంది.

**ఆధ్యాత్మికం.. రమణీయం..** అనంతగిరిహిల్స్: వికారాబాద్ సమీపంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతం అనంతగిరి విహారం కోసం నగరం నుంచి ఉదయం 9 గంటలకు బయల్దేరి రాత్రి 8 గంటలకు తిరిగి చేరుకుంటారు. అనంతగిరి కొండల్లో రమణీయమైన ప్రకృతిని ఆస్వాదించడంతో పాటు, పద్మనాభస్వామి ఆలయాన్ని సందర్శించవచ్చు. ఈ టూర్ కోసం పెద్దవారికి రూ.900, పిల్లలకు రూ.720 చొప్పున చార్జీ ఉంటుంది.

**సిటీ టూరు.. బోటు షికారు..** సిటీ టూర్‌లో భాగంగా బిర్లా టెంపుల్, నిజామ్ మ్యూజియం, చౌమొహల్లా ప్యాలెస్, చార్మినార్ (బయట నుంచి మాత్రమే), జూపార్కు, తారామతి బారాదరి, గోల్కొండ తదితర పర్యాటక ప్రాంతాలను సందర్శించవచ్చు.ఈ పర్యటన కోసం ఏసీ వాహనాల్లో రూ.350, నాన్ ఏసీ వాహనాల్లో రూ.250 వరకు చార్జీ ఉంటుంది. పర్యటనలో భాగంగా టిఫిన్, భోజనం, వివిధ ప్రాంతాల్లో సందర్శన టికెట్ల రుసుము పర్యాటకులే చెల్లించాల్సి ఉంటుంది. రవాణా సదుపాయాన్ని మాత్రమే పర్యాటక అభివృద్ధి సంస్థ కల్పిస్తుంది. హుస్సేన్‌సాగర్‌లో బోటు షికారు కూడా అందుబాటులోకి తెచ్చారు.కాకతీయ రీజియన్ యాత్ర: ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ నుంచి బస్సు బయలుదేరుతుంది. 2వ రోజు రాత్రి 9 గంటలకు తిరిగి చేరుకుంటారు. కాళేశ్వరం, రామప్ప, వేయిస్తంభాల గుడి, యాదాద్రి, కీసర తదితర పుణ్యక్షేత్రాల సందర్శన ఉంటుంది. పెద్దవారికి రూ.1,550, పిల్లలకు రూ.1,320 చొప్పున చార్జీ ఉంటుంది.

**శైవ క్షేత్రాల సందర్శన..**

శాతవాహన యాత్ర: ఈ పర్యటన కోసం నగరం నుంచి ప్రతి సోమవారం ఉదయం 7 గంటలకు బయలుదేరి తిరిగి రాత్రి 10 గంటలకు చేరుకుంటారు. వేములవాడ, కొండగట్టు, ధర్మపురి తదితర ఆలయాల సందర్శన ఉంటుంది. బస్సు చార్జీ పెద్దవారికి రూ.1300, పిల్లలకు రూ.1040 చొప్పున ఉంటుంది. ఆలయ ప్రవేశ రుసుము, భోజనం వంటివి పర్యాటకులే ఏర్పాటు చేసుకోవాలి. పంచారామాలకు: ఆంధ్రప్రదేశ్‌లోని పంచారామాలకు కూడా హైదరాబాద్ నుంచి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. ఇది 3 రోజుల పాటు ఉంటుంది. ఉదయం 9 గంటలకు బయల్దేరి 3వ రోజు ఉదయం 7 గంటలకు తిరిగి నగరానికి చేరుకుంటారు. అమరావతి, పాలకొల్లు, భీమవరం, ద్రాక్షారామం, సామర్లకోట క్షేత్రాలను సందర్శించవచ్చు. పెద్దవారికి రూ.3,500, పిల్లలకు రూ.2,800 చొప్పున చార్జీలు ఉంటాయి.

**బుకింగ్ ఇలా..** ఈ పర్యటనల కోసం తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.ఆన్‌లైన్‌లోనే టికెట్లు బుక్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం 040%--29801040, 98485 40371





### 60 నుంచి 70 శాతం కోకోతో తయారైన

# చాక్లెట్లు, బచ్చలి కూర తిన్నారంటే!

ఇటీవల కాలంలో వయసుతో సంబంధం లేకుండా గుండె జబ్బుల బారిన పడటం, కొందరు ఆకస్మాత్తుగా మృత్యువాత పడటాన్నీ చూస్తున్నాం, వింటున్నాం. గుండె ఆరోగ్యాన్ని పదికాలాలు పదిలంగా ఉంచుకోవాలంటే నిత్యం వ్యాయామం చేయడంతోపాటు సరైన పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి. కొన్నిరకాల ఆహారాలు గుండె జబ్బులు వచ్చే అవకాశాలను పెంచుతాయి. కానీ కొన్ని మాత్రం గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. ఈ క్రమంలోనే గుండె ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన ఆహారం ఏమిటో, దానిని ఎందుకు, ఎలా తీసుకోవాలో తెలుసుకుందాం.

**ఫైబర్ ఎక్కువగా ఉండాలి..** నిత్యం మనం తీసుకునే ఆహారంలో ఫైబర్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. దీంతో గుండె సంబంధ వ్యాధులు వచ్చే అవకాశాలు బాగా తగ్గుతాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో వెల్లడైంది.ఫైబర్ హైబీపీని తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తుంది. దీంతో హార్ట్ స్ట్రోక్స్ రాకుండా ఉంటాయి.ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి.ఇవి ఉన్న ఆహారాన్ని నిత్యం తీసుకోవాలి.దీంతో శరీరంలో వాపులు తగ్గుతాయి. తద్వారా గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది.చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి కనుక వాటిని తరచూ తినడం వల్ల గుండె వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.

**వెజిటేరియన్లు ఎలా?** ఇక వెజిటేరియన్లు నట్స్, సీడ్స్ తినడం ద్వారా ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు లభిస్తాయి.బాదంపప్పు, వాల్‌నట్స్ వంటి వాటిని నిత్యం గుప్పెడు మోతాదులో తింటే గుండె జబ్బులు రాకుండా ఉంటాయి.వీటిల్లో ఉండే పోషకాలు గుండె ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుతాయి.నట్స్‌ను తినడం వల్ల అధిక బరువు తగ్గుతారు.

**అధిక బరువు తగ్గించుకుంటేనే..** అధికంగా బరువు ఉండడం వల్ల కూడా గుండె వ్యాధులు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కనుక బరువును ఎప్పుడూ నియంత్రణలో ఉంచుకోవాలి. అధికంగా బరువు ఉన్నవారు బరువు తగ్గే ప్రయత్నం చేయాలి. దీనివల్ల గుండె వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.

**ప్రొటీన్ ఫుడ్ :** ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవటం మంచిది. చికెన్, ఫిష్ పప్పులు, ఫ్యాట్ తక్కువ ఉన్న పాలూ, పాల పదార్థాలూ, ఎగ్స్‌లో ప్రొటీన్ పుష్కలంగా లభిస్తుంది.అదే విధంగా కూరగాయలూ, పండ్లలో విటమిన్స్, న్యూట్రియెంట్స్ లభిస్తాయి. వీటిలో కాలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. కూరగాయలూ, పండ్లూ వంటివి శాకాహారం లో ఉండే కొన్ని గుణాలు కార్డియో వాస్క్యులర్ డిసీజెస్ రాకుండా చేస్తాయి.

**కొలెస్ట్రాల్‌ను తగ్గించుకునేందుకు..** సాల్మన్ ఫిష్, ట్యూనా, హెర్రింగ్ లాంటి చేపలు గుండెకు ఆరోగ్యకరం. వీటిలో గుండె కొట్టుకోవడంలో తేడానీ, రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడాన్నీ, ట్రై గ్లిజరైడ్స్‌నూ తగ్గించే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ వీటిలో ఎక్కువుంటాయి. వారానికి కనీసం రెండు సార్లయినా ఈ చేపలు తింటే బెటరని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ సిఫార్సు చేసింది. ఓట్ మీల్ తింటే మంచిది. పీచు పదార్థం ఉండే ఈ ఓట్ మీల్ ఒంట్లో కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. జీర్ణకోశ మార్గంలో ఇది ఒక స్పాంజ్‌లా పనిచేసి, కొలెస్ట్రాల్‌ను నానిపోయేలా చేసి, రక్తంలో ఇంకిపోకుండా ఒంట్లో నుంచి తొలగిస్తుంది. హోల్ వీట్ బ్రెడ్ లాంటి తృణధాన్యాలతో చేసినవి తిన్నా మంచిదే.స్ట్రాబెర్రీలు, బ్లూ బెర్రీల లాంటివి తింటే, ఆ పండ్లలో ఉండే ఫైటోన్యూట్రియెంట్స్, పీచుపదార్థాలు రక్తనాళాల్ని వెడల్పు చేసి, గుండె పోటు వచ్చే అవకాశాలు తగ్గిస్తాయని ఒక పరిశోధనలో వెల్లడైంది.

**చాక్లెట్లు కూడా..** డార్క్ చాక్లెట్లు, అంటే కనీసం 60 నుంచి 70 శాతం కోకోతో తయారైన చాక్లెట్లు తింటే, అధిక రక్తపోటు, రక్తం ఊరిగే గట్టకట్టుకుపోవడం లాంటివి తగ్గుతాయి.అయితే, మామూలు మిల్క్ చాక్లెట్లు, క్యాండీ బార్‌ల వల్ల ఉపయోగం లేదు. అయితే వీటిని కూడా చాలా పరిమితంగా తీసుకోవాలి.

**వీటిని తీసుకుంటే..** విటమిన్ 'సి' ఎక్కువగా ఉండే బత్తాయిలు, కమలా పండ్ల లాంటి నిమ్మజాతి పండ్లు తినాలి. అయితే, ఈ పండ్ల రసాల్లో మళ్ళీ అతిగా పంచదార కలుపుకోకూడదు.సోయా పాలు, సోయా జున్ను (తోఫూ) తింటే ఒంటికి కావాల్సిన ప్రొటీన్లు వస్తాయి.అనారోగ్యకరమైన కొవ్వు, కొలెస్ట్రాల్ ఒంట్లో చేరవు. సోయా ప్రొటీన్లు ఒంట్లో చెడ్డ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి.

**ఈ కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో..** బంగాళదుంపలు



అనగానే అతిగా పిండిపదార్థమని చాలామంది పక్కనపెడుతుంటారు. కానీ, అతిగా వేయించనంత వరకు బంగాళదుంపలు గుండెకు ప్రమాదకరం కావు. పొటాషియం ఎక్కువగా ఉండే వీటిలో ఫైబర్ ఉంటుంది.టొమాటోలలో కూడా గుండెకు ఆరోగ్యమిచ్చే పొటాషియం ఉంటుంది. ఇందులోని విటమిన్లు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. గుప్పెడన్ని నట్స్ అంటే బాదంపప్పు, అక్రోటు కాయలు (వాల్‌నట్స్), వేరుసెనగ లాంటివి తగు మోతాదులో తినాలి. వాటిలో చెడ్డ కొలెస్ట్రాల్‌ను తగ్గించే విటమిన్ 'ఇ' ఉంటుంది.బచ్చలి కూర లాంటి ఆకుకూరలు గుండెకు అదనపు బలం ఇస్తాయి.దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. రోజూ నిర్ణీత మోతాదులో కనీసం మూడు నెలల పైగా దానిమ్మ రసం తాగితే, గుండెకు రక్తప్రసారం బాగా మెరుగవుతుంది.దానిమ్మ పండు గుండె రక్తనాళాల్లో పేరుకుపోయే అడ్డంకులు (ప్లాక్స్)నూ శుభ్రం చేస్తాయి. యాపిల్ పండ్లు కూడా.అవిశె గింజలలో (ఫ్లాక్ సీడ్స్) పీచు, ఒమెగా ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. వాటిని రోజుకు 20 గ్రాములు తింటే మేలు.

విశ్లేషణలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే వాటితో పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు: ఎడిటర్

# ఉరేసుకున్న రోజుల నుంచి ఉజ్వల భవిష్యత్ వైపు సిరిసిల్ల అడుగులు

## : జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి

సిరిసిల్ల ( ప్రశ్న న్యూస్) ఉరిశాల గా పేరుబడ్డ రోజుల నుంచి నేడు సిరిసిల్ల ఉజ్వల భవిష్యత్ వైపు అడుగులు వేయడం వెనుక సిఎం కేసిఆర్ , మంత్రి కే టి ఆర్ ప్రత్యేక చొరవే కారణమనీ జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ద ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, కే టి ఆర్ నాయకత్వంలో రాష్ట్రం, రాజన్న సిరిసిల్ల జిల్లా పరిశ్రమ లతో పాటు అన్ని రంగాల్లో అత్యద్భుతంగా పురోగతి సాధించిందని తెలిపారు. జిల్లాలో సమగ్ర, సమతుల్యత, సమ్మిళిత అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. మంత్రి కే తారకరామారావు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని ఆమె అన్నారు. అపెరల్ పార్క్, వర్కర్ టు హోనర్ వంటి కార్యక్రమాలు కార్మికులు, యజమానులు ఎదిగేందుకు దోహదం చేస్తాయన్నారు. వేలాది మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అన్ని విధాలుగా అండగా ఉండాలని కోరారు. కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి మంత్రి శ్రీ తారక రామారావు అనునిత్యం కృషి చేస్తున్నారని తెలిపారు. బతుకమ్మ చీరల తయారీ నుంచి నేతన్న భీమా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను కార్మికుల సంక్షేమాన్ని ఉద్దేశించి చేపడుతున్నారని గుర్తు చేశారు. దళిత బంధు పథకం యూనిట్ లు క్షేత్రస్థాయిలో పారదర్శకంగా గ్రౌండింగ్ అయ్యేలా చూశామని చెప్పారు. శాసన సభ్యులు చెన్నమనేని రమేష్ బాబు మాట్లాడుతూ వ్యవసాయమే ప్రధానమైన రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆహార శుద్ధి పరిశ్రమలు మరిన్ని వస్తేనే ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. ముంపు ప్రాంతాల త్యాగఫలం వల్లే మధ్య మానేరు జలాశయం కల సాకారమైందని పేర్కొన్న ఆయన పెద్ద సంఖ్యలో నిర్వాసితులు ఉన్న వేములవాడ అర్బన్ మండలంలో ఆహార శుద్ధి పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందన్నారు. సంకేపల్లి లో 150 ఎకరాలలో ఆగ్రో ఇండస్ట్రీ పార్కును స్థాపిస్తే రైతాంగానికి నిరుద్యోగ యువతకు అన్ని విధాలుగా అనుకూలంగా ఉంటుందన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడ్డాక పరిశ్రమల స్థాపన లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. మంత్రి కే తారక రామారావు సారథ్యంలో పరిశ్రమలు, ఐటి రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించామన్నారు. మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవ, బతుకమ్మ చీరల ఆర్డర్ల వల్లే సిరిసిల్లలోని టెక్స్టైల్ సెక్టార్ ఇంకా ఉందన్నారు. భవిష్యత్తులో పవర్ లూమ్ పరిశ్రమను తన కాళ్ళ మీద తానే నిలబడేటట్టు చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర పవర్ లూం, టెక్స్ టైల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణలో పారిశ్రామిక అభివృద్ధికి నిరంతర విద్యుత్, టి ఎస్ ఐ పాస్ సహా అనేక అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలకు అత్యంత పారదర్శకంగా అనుమతులు ఇస్తున్నారని స్పష్టం చేశారు. టీఎస్ ఐపాస్ లాంటి విధానం దేశంలో మరెక్కడా కూడా లేదని పేర్కొన్నారు. స్వరాష్ట్రంలో సిరిసిల్లలో అపెరల్ పార్కుతో సహా అద్భుత పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందన్నారు. బతుకమ్మ చీరలతో వస్త్ర ఉత్పత్తికి సిరిసిల్ల కేంద్ర బిందువుగా మారిందన్నారు. మరోవైపు రాజన్న సిరిసిల్ల ఎడ్యుకేషన్ హబ్ గానూ ఎదిగిందన్నారు. సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో పొట్టపోసుకొనే పరిస్థితి నుంచి రెండు పూటలా భోజనం చేసే పరిస్థితికి తెలంగాణ ఏదిగింది అన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఎప్పటికీ మరిచిపోవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మాట్లాడుతూ దుర్భర, గడ్డుకాలంలో జీవిస్తున్న పేద దళితులు ఆత్మగౌరవంతో జీవించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దేశంలో ఎక్కడా లేని విధంగా దళిత బంధు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. సీఎం కేసీఆర్ గారే తమ ప్రత్యక్ష దైవమని పేర్కొన్నారు. ఇంకో 25 సంవత్సరాలు సిఎం కేసిఆర్ పాలన సాగిస్తే దళిత జాతి సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న ఆకాంక్షను ఆయన వ్యక్తం చేశారు. జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య మాట్లాడుతూ మంత్రి కే తారక రామారావు సమైక్య రాష్ట్రంలో ఉరిసిల్ల గా పేరు బడ్డ సిరిసిల్లను తన దార్శనికతతో సిరిశాల మార్చారని కొనియాడారు.



### ప్రత్యేక ఆకర్షణ దళిత బంధు సక్సెస్ "లఘు చిత్రం"

కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం పర్యవేక్షణలో నిర్మించి, ప్రదర్శించిన రాజన్న సిరిసిల్ల దళిత బంధు సక్సెస్ స్టోరీ లఘు చిత్రం పారిశ్రామిక ప్రగతి ఉత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమం ప్రారంభంలో 9 నిమిషాల నిడివి గల ఈ లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. జిల్లాలో దళిత బంధు పథకం అమలు తీరు, యూనిట్ల గ్రౌండింగ్ అనంతరం దళితుల జీవితంలో వచ్చిన విప్లవాత్మక మార్పులను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ... లబ్ధిదారుల అభిప్రాయాలను వీడియో డాక్యుమెంటరీ లో పొందు పరిచారు. వీక్షకులు వీడియోను ఆధ్యాంతం ఆసక్తిగా తిలకించారు. కాగా ఈ వీడియో డాక్యుమెంటరీ కి కెమెరామెన్ గా జాన దయానంద్ వ్యవహరించగా ఎడిటింగ్ బాధ్యతలను ఆనంద్ నిర్వర్తించారు.

### ఆకట్టుకున్న ఫోటో గ్యాలరీ, స్టాల్స్

తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవంలో ఫుడ్ ప్రాసెసింగ్ మెషీన్లు, టెస్కో, ఆదా ట్రిప్, హోమ్ మేడ్ పికెల్, మిల్లెట్, హస్త కళలు, సెర్ప్ మల్లేశం ఇన్నోవేటివ్ స్టాల్, వివిధ బ్యాంకులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేశారు. అలాగే చేనేత, జౌళి శాఖ, ఎస్సీ కార్పొరేషన్, పరిశ్రమల శాఖ వారు ఫోటో గ్యాలరీ ఏర్పాటు చేశారు. ఫోటో గ్యాలరీ, స్టాల్స్ వీక్షకులను ఆకట్టుకున్నాయి.

# తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమాల్లో ఎంతో పురోగతి సాధించింది.

- తొమ్మిదేళ్ళ లోనే ఎంత ప్రగతి సాధించిందో రాష్ట్ర ప్రజలకు తెలుసు
- దేశంలో పలు రాష్ట్రాలు తెలంగాణ వైపే చూస్తున్నాయి
- ఫ్లై ఓవర్ విశయం లో ఎమ్మెల్యే ఎంపి రంజిత్ రెడ్డి అన్ని చర్యలు చేపడుతున్నారు
- మొదట ఇతరుల మీద అభాండాలు మోపే బదులు మీది సక్కగా చూసుకోండి
- కాంగ్రెస్ నాయకులు జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పై మండిపెద్ద.కౌన్సిలర్ మేకల వెంకటేష్.





**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)** శంషాబాద్ సిద్ధాంతి వద్ద మరో ఫ్లై ఓవర్ అవసరాన్ని గుర్తించి ఇక్కడ ఫ్లై ఓవర్ కోసం వరం రోజులు ధర్నా నిరసన కార్యక్రమాలు చేపట్టిన విషయం పట్టణ ప్రజలలందరికి తెలియంది కాదు.సిద్ధాంతి వద్దా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఫ్లై ఓవర్ ఏర్పాటు చేసిన ప్రమాదలు తప్పు అని గుర్తించే ముందు జాగ్రత్తగా ఫ్లైఓవర్ ని విస్తరించాలని లేదా మరో ఫ్లైఓవర్ నిర్మించాలని శంషాబాద్ పట్టణ ప్రజలందరితో ధర్నాలు రాస్తారోకో కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది దీనికి స్పందించిన ఎంపీ రంజిత్ రెడ్డి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఈ విషయంలో ఉన్నతాధికారులతో కేంద్ర మంత్రులతో కూడా చర్చలు జరపడం జరిగిందని మేకల వెంకటేష్ అన్నారు. శంషాబాద్ పురపాలక పరిధిలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కౌన్సిలర్ మేకల వెంకటేష్ మాట్లాడుతూ శంషాబాద్ లోని కూరగాయల మార్కెట్ నుంచి కామన్ చెరువు వరకు ఇటీవల ఫ్లైఓవర్ పూర్తి చేసుకున్న విషయం విధితమే ఇటీవల రెండు మూడు ప్రమాదాలు జరిగి మృత్యువాత పడ్డారని ఇది చాలా ఆందోళన కలిగించే విషయమని సిద్ధాంతి బస్తి నుంచి నిత్యం కూరగాయల మార్కెట్ కు శంషాబాద్ పాత పట్టణం వైపు వెళ్లే ప్రజలకి ప్రాణ సంకటంగా మారుతుందని గుర్తించే మరో ఫ్లైఓవర్ నిర్మాణం ఏర్పాటు చేయాలని లేదంటే ఇప్పుడు నిర్మాణం జరుపుకుంటున్న ఫ్లైఓవర్ సింప్లెక్స్ వరకు పొడిగించాలని పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఈ విషయంపై స్పందించిన ఎంపీ రంజిత్ రెడ్డి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లతో కేంద్ర మంత్రులతో కూడా చర్చలు జరుపుతున్నారని గత రెండు నెలల క్రితం కేంద్ర లో అధికారులతో దానికి సంబంధించినటువంటి అంశాలను కూడా ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడిన విషయం ప్రజలకు తెలుసు అన్నారు. ఇది కేంద్ర పరిధిలో విషయం కాబట్టి కొంచెం ఆలస్యం అవుతుందని దానికి సంబంధించిన అన్ని అంశాలను పరిశీలిస్తున్నారని వెంకటేష్ అన్నారు. కొందరు పనిగట్టుకొని ప్రభుత్వ మీద మంత్రుల మీద ప్రజాప్రతినిధుల మీద అబండాలు మోపుతున్నారని ఇది కరెక్ట్ కాదన్నారు. గతంలో మీరేం చేశారో ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. 50 ఏళ్లు అధికారంలో ఉండి ఏం సాధించారో చెప్పాలన్నారు. ఊరికే నోటికి వచ్చిందని అవాకులు చావాకులు పేలితే ఎవరూ ఊరుకోరని ఆయన అన్నారు. ముందు మీ సంగతి చూసుకోండి అని మీ పక్కనున్న స్నేహితునీ కి డబ్బులు ఇవ్వకుండా ముప్పు తిప్పలు పెడుతున్న నువ్వా మా నాయకుల గురించి మాట్లాడేది అంటూ మండి పడ్డారు. ఈరోజు రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో ఎంత ముందంజలో ఉందో ఒకసారి ఆత్మవలోకనం చేసుకోవాలన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట కట్టుబడి ప్రజా సంక్షేమం కోసం ఈ తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 50 ఏళ్లలో లేని అభివృద్ధి రాష్ట్రంలో కనీవిని గాని రీతిలో అన్ని రంగాల్లో అన్ని కులాల్లో అన్ని వర్గాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ రాష్ట్రాన్ని ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుందన్నారు. ఎంపీ రంజిత్ రెడ్డి ఫ్లై ఓవర్ విషయంలో అన్ని చర్యలు తీసుకుంటున్నారని అధికారులతో మాట్లాడుతున్నారని త్వరలోనే సిద్ధాంతి నుంచి మరో ఫ్లైఓవర్ నిర్మాణం కోసం ఆయన నిత్యం అధికారులతో మంతనాలు జరుపుతూనే ఉన్నారని వెంకటేష్ అన్నారు. కాంగ్రెస్ నాయకులు పని లేక ఇతరుల ఇతరులపై అవాకులు చెవాకులు పేలితే దీటుగా సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ రాజు మణి బాబు సిద్ధులు సుధాకర్ ప్రవీణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సేవలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

### స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలు అందజేత రైతుకు ఇన్సూరెన్స్ చెక్కు కంపెనీ పిఏసిఎస్ చైర్మన్ భూర్కుంట సతీష్.

శంషాబాద్ (ప్రశ్నన్యూస్) గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు అందించే ప్రాంతంలో వ్యవసాయ సహకార సంఘం సేవలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని మల్కారం పిఏసిఎస్ చైర్మన్ భూర్కుంటా సతీష్ తెలిపారు. శంషాబాద్ మండల పరిధిలోని మల్కారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మంగళవారం నర్కుడ గ్రామానికి చెందిన రైతు రవికి దీర్ఘకాలిక .రుణాల కిందమూడు పాడి గేదెల ను అప్పుగా రెండు లక్షల యాభై నాలుగు వేల రూపాయలు అందజేశారు. ఈ పాడి గేదెలను అన్లిమిటెడ్ ఇన్సూరెన్స్ కంపెనీలో ఇన్సూరెన్స్ చేయించడం జరిగింది అన్నారు. రైతు యొక్క పాడి గేదెలు రెండు మరణించినందున వాటిపై ఇన్సూరెన్స్ కంపెనీ నుండి 1,91,150 రూపాయలు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ మల్కారం పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్ మామి ళ్ళ రవి కి చెక్కు అంద జేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కృష్ణారెడ్డి గారు



మరియు సి ఓ సురేందర్ గారు పాల్గొనడం జరిగింది కావున రైతులందరూ ప్రతి పశువులకు కూడా ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేసుకోవలనిఅన్నారు. ఇన్సూరెన్స్ చేసుకోవడం వలన రైతు దిగులు చెందకుండా ఇన్సూరెన్స్ కంపెనీ వారిని ఆదుకుంటుంది అని సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరపతి సంఘ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నార




# ఐటీ ఎక్స్ పోర్ట్స్‌లో హైదరబాదే టాప్

- ప్రపంచంలో ఎక్కడా లేనిఅద్భుతాలు హైదరాబాద్ లోనే జరుగుతున్నాయి.
- హైదరాబాద్ మోస్ట్ లవబుల్, లివబుల్ సిటీ.
- మా ప్రభుత్వం పారిశ్రామికంగా ఇన్నొవెట్, ఇంక్యూబెట్,
- ఇన్ కార్పొరేట్.నినాదంతో ముందుకు వెళ్తోంది.
- రాష్ట్ర ఏర్పాటును అడ్డుకున్నోళ్లే నేడు హర్షిస్తున్నారు.
- తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవంలో చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి





**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)**ఐటీ రంగంలో హైదరబాదే టాప్ అని, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రత్యేక శ్రద్ధ వల్లే ఐటీ రంగం అభివృద్ధి చెందిందన్నారు చేవెళ్ల ఎంపీ డాక్టర్ జి రంజిత్ రెడ్డి. మంగళవారం మాదాపూర్ లోని టెక్ మహీంద్రా లెర్నింగ్ సెంటర్ లో రంగారెడ్డి జిల్లా పరిశ్రమల కేంద్రం, టి ఎస్ ఐ ఐ సి సైబరాబాద్ ల సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ వీడియో ప్రసెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చెందించడానికి నిబద్ధులై పని చేస్తున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇన్నోవెట్, ఇంక్యూబెట్, ఇన్ కార్పొరేట్ అనే నినాదం తో పారిశ్రామికంగా ముందుకు పోతుందన్నారు. ఐటీ రంగం అభివృద్ధి వెనుక సీఎం కేసీఆర్, ఐటీ మంత్రి కేటీఆర్ ల ప్రత్యేక శ్రద్ధ వల్లే హైదరాబాద్ ఐటీ లో టాప్ గా నిలిచిందన్నారు. ఐటీ పరిశ్రమల సంఖ్య పెరగడం, ఐటీ ఎగుమతులు పెరగడం తమ ప్రభుత్వ పని తీరుకు నిదర్శనమన్నరు. 14 ఏళ్ల పాటు సాగిన తెలంగాణ ఉద్యమంలో పని చేసే క్రమంలో కేసీఆర్, కేటీఆర్ లు ప్రజల కష్టాలను తెలుసుకున్నారని, దాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేశారన్నారు. హైదరాబాద్ నగరం ప్రపంచం లోని అన్ని దేశాల ప్రజలు జీవించడానికి అనుకూలంగా ఉందనీ, హైదరాబాద్ మోస్ట్ లవబుల్, లివబుల్ సిటీ అని పేర్కొన్నారు. దేశ తలసరి ఆదాయం లో తెలంగాణదే అగ్ర భాగం అని, దేశానికే తెలంగాణ తల మాణికం గా మారిందన్నారు. అందుకు తెలంగాణ ప్రజలు గర్వ పడాలన్నారు. ఈ ఏడాదిఐటీ ఎగుమతులు 2.67 లక్షలు గా ఉన్నాయనీ, అందులో కేవలం ఈ ఒక్క ఏడాది లోనే 57 వేలకు పైగా పెరిగిందని గుర్తు చేశారు.



దీని వెనుక రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటిఆర్ప్రత్యేక కృషి ఉందన్నారు. శాంతి, సుస్థిరత, భరోసా కు నిదర్శనం గా రాష్ట్రం ఉందనీ, అందుకే రాష్ట్రంలో ఐటీ పెట్టుబడులు పెరుగుతున్నాయని తెలిపారు.లా అండ్ ఆర్డర్ ను భంగ పరిచేలా హైదరాబాద్ నగరంలో ఇప్పటివరకు ఒక్క ఘటన జరుగులేదన్నారు. నాడు కరువు కాటకాల గూర్చి మాట్లాడే స్థితి నుంచి, ఇప్పుడు కేవలం ఐటీ గురించి మాట్లాడే పరిస్థితి ఉందన్నారు. మైండ్ స్పేస్ నుంచి శంషాబాద్ వరకు మెట్రో మార్గాన్ని పొడిగించనున్నట్లు వెల్లడించారు. ప్రపంచం లో ఎక్కడా లేని అద్భుతాలు హైదరాబాద్ లోనే జరుగుతున్నాయని తెలిపారు.ప్రస్తుతం కేవలం హప్పెనింగ్ హైదరాబాద్ గురించే మాట్లాడుకునే పరిస్థితి నెలకొందన్నారు. కేసిఆర్ ను ఉన్న విజన్ కారణంగానే రాష్ట్ర అభివృద్ధి సుసాధ్యమైందన్నారు. అన్ని రంగాలకు చెందిన పరిశ్రమలు కేవలం తన చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గంలోనే ఉన్నాయనీ వివరించారు. విభజన చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వకపోయినా, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతోతన నియోజక వర్గంలోనే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసుకున్నామనీ తెలిపారు. 90 వేల ఎకరాలలో ఫార్మా సిటీ ని తన నియోజక వర్గంలో ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఐటీ ఐ అర్ కోసం తాను పార్లమెంట్ లో కొట్లాడానని గుర్తు చేశారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సీసీ కెమెరాలతో నగరం లో శాంతి భద్రతల పర్యవేక్షణ పటిష్టంగా జరుగుతుందన్నారు. తమకు సీఎం కేసీఆర్ స్వయంగా గత 8 ఏళ్లలో సాధించిన అభివృద్ధి పై వీడియో ప్రెజెంటేషన్ ద్వారా వివరించారని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధి పై కేసిఆర్ కు ప్రత్యేకమైన శ్రద్ధ ఉందన్నారు. తాను ఫాక్స్ కాన్ కంపెనీ సీఈఓ గా చెయ్యలేని పనిని8 ఏళ్లుగా కేసిఆర్ చేశారని, స్వయంగా ఫాక్స్ కాన్ సీఈఓ ప్రశంసలు కురిపించారనీ తెలిపారు. నాడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ను వ్యతిరేకించిన వాళ్ళే నేడు రాష్ట్ర అభివృద్ధినీ చూసి హర్షం వ్యక్తం చేస్తున్నారని వివరించారు. కొకపెట్ నాలెడ్జ్ సెంటర్ లో 300 రూం లతో బెస్ట్ లైబ్రరీ నిర్మిస్తున్నామని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మేధావుల చేత ప్రత్యేక క్లాస్ లను సైతం నిర్వహించ నున్నట్టు వివరించారు. కేంద్ర సహకరించకున్నా, రాష్ట్ర ప్రభుత్వ చొరవ తో వందల ఎకరాలలో ఫార్మా సిటీ నిర్మించి, అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు. ఉద్యమ సమయంలో కేసిఆర్ చెప్పినట్టు నేడు ప్రతి ఇంట్లో ఒక ఉద్యోగి ఉన్నారని, అందుకో ప్రత్యేకించి చాలా మంది ఐటీ రంగంలో ఉపాధి పొందుతున్నారని వివరించారు. సమర్థవంతమైననాయకత్వం, పటిష్ఠమైన ప్రభుత్వం తోనే రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందిందని అయన వివరించారు.

# శంషాబాద్ లో వీధి వ్యాపారులకు ఉచితంగా గొడుగులు పంపిణీ

- ఎంపిరంజిత్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో



**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)** పురపాలక పరిధిలోని పలు వార్డులో ఉన్న వీధి వ్యాపారులకు రంజిత్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత గొడుగుల పంపిణీ కార్యక్రమంలో పురపాలక చైర్పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి పాల్గొని వీధి వ్యాపారులకు గొడుగులను అందజేశారు. శంషాబాద్ పురపాలక పరిధిలోని చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని వీధి వ్యాపారులకు పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. శంషాబాద్ పురపాలక పరిధిలో మంగళవారం వీధి వ్యాపారులకు పురపాలక చైర్పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి వీధి వ్యాపారులకు గొడుగులను అందజేశారు. ఈ సందర్భంగా సుష్మ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రంజిత్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవికాలం ఎండకు తట్టుకొని తమ కుటుంబ పోషణ కోసం రోడ్లపై నిలబడి అమ్మకాలు చేసుకుంటున్న చిరు వ్యాపారులకు రంజిత్ రెడ్డి ఫౌండేషన్ ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎంతోమంది పేదలకి చిరు వ్యాపారులకి గొడుగులు అందజేయడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంగా ఎంతో మంది వ్యాపారులు ఎండలో అమ్ముకోవడం చూసి చలించి పోయిన రంజిత్ రెడ్డి వ్యాపారులకు గొడుగులు అందజేయడం గొప్ప విషయం అన్నారు.

వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ , కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, బి.ఆర్.ఎస్ నాయకులు, యువనాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పైనుండి పడి మిగతా కార్మికునికి తీవ్ర గాయాలుఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



**మంథని( ప్రశ్న న్యూస్)**మంథని మండలం సూరయ్యపల్లి గ్రామానికి చెందిన తాదూరి శంకర్ గౌడ్ తాటిచెట్టు పైనుండి కింద పడగా తీవ్ర గాయాలయ్యాయి. తాటి చెట్లు ఎక్కడమే జీవనాధారమైన తను ఇప్పుడు చెట్లు ఎక్కలేని పరిస్థితి నెలకొనడంతో ప్రభుత్వ పరంగ ఆదుకోవాలని గ్రామానికి చెందిన గౌడ సంఘం ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. గాయాల తీవ్రత ఎక్కువ ఉన్న దృష్ట్యా అబ్కారి శాఖ ద్వారా సత్వరమే ఎక్స్ గ్రేషియా అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## గుండా నాగరాజుకు ఘనంగా నివాళులు

**- తెలంగాణ ఉద్యమకారున్ని స్మరించుకున్న వివిధ వర్గాలు**



**మంథని( ప్రశ్న న్యూస్)**తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, మంథని ప్రాంతంలో ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన గుండా నాగరాజు పదవ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మంథని పట్టణంలోని బస్టాండ్ ఎదురుగానెలకొల్పిన గూండా నాగరాజు విగ్రహానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో పూలమాలలులేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి వేల్పుల గట్టయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, రాష్ట్ర కార్యదర్శి గుడిసె గట్టయ్య, అదేవిధంగా మంథని మండలాధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి, జాడి జంపన్న, పోయిల బాపు, జిముడ కొండన్న, మంథని విజయ్ కుమార్, సాదుల శ్రీనివాస్, కాసిపేట మల్లేష్ , నలుమాస్ ప్రభాకర్,బేజ్జంకి దిగంబర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సముద్రాల శ్రీనివాస్ వ్యాపారవేత్త కొమురవెల్లి విజయకుమార్, ఒల్లాల సత్యనారాయణ, బీ ఆర్ ఎస్ నాయకులు ఎగొలపు శంకర్ గౌడ్,మెడగొని రాజమౌళి గౌడ్, అప్పాల పోషమల్లు, గుండా పాపారావు, నక్క శంకర్, కొండ రవీందర్, మంథని మున్సిపల్ కౌన్సిలర్లు వీకే రవి, కాగిత సమ్మయ్య, గుండా నాగరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భారత జాతి అస్తిత్వాన్ని కాపాడిన ధీరుడుఛత్రపతి శివాజీ

**- బీజేపీ రాష్ట నాయకులుచంద్రుపట్ల సునీల్ రెడ్డి**



**మంథని( ప్రశ్న న్యూస్ )**పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం జరిగిన రోజు,హిందూ సామ్రాజ్య దినోత్సవ సందర్బంగా విగ్రహ దాత చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో మంథని పట్టణంలో శివాజీ విగ్రహనికి పూల మాలలు వేశారు.అనంతరం నాయకులు మాట్లాడుతూభారత దేశాన్ని ఆక్రమించాలని శతవిధాలుగా ప్రయత్నించిన మొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన వీరుడు చత్రపతి శివాజీ అని భారతజాతి అస్తిత్వాన్ని, ఆత్మగౌరవానికి , హిందూ సామ్రాజ్యాన్ని కాపాడిన దీశాలి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. గొరిల్లా యుద్ధాన్ని అనుసరిస్తూ అనేక సంస్థానాలను జయించిన వీరుడని గుర్తు చేశారు. కులమత వర్ణ లింగ బేధాలు లేకుండా సమ సమాజ స్థాపనకు ఎంతగానో కృషి చేసిన దీశాలని అన్నారు. ఆనాడు చత్రపతి శివాజీ అనుసరించిన మండళీకరణ పాలనే నేటి మండల వ్యవస్థ అని అన్నారు. ఈరోజు హిందూ సమాజం, దేవాలయాలు నిలిచి ఉన్నాయంటే అది చత్రపతి శివాజీ పోరాట స్పూర్తితో అన్నారు. ఈకార్యక్రమంలో శివాజీ విగ్రహ ప్రతిష్టాపణ కమిటీ కన్వీనర్ సదశివ్, చిలువేరి సతీష్, నాంపల్లి రమేష్, సబ్బాని సంతోష్,కొండపాక సత్య ప్రకాష్, బోగోజు శ్రీనివాస్, బోయిని నారాయణ, పోతారవేని క్రాంతికుమార్, కోరబోయిన మల్లిక్,చీదురాల మధుకర్ రెడ్డి, ఎడ్ల సాగర్, కాసర్ల సూర్య, బుర్ర రాజు, బొల్లం పల్లి లక్ష్మణ్,పార్వతి విష్ణు, కాటం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## గుండా నాగరాజు వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఎంపీపీ కొండా శంకర్



**మంథని( ప్రశ్న న్యూస్)**తెలంగాణ అమరవీరుడు గుండా నాగరాజు వర్ధంతి సందర్భంగా మంథనిలో బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ శంకర్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ అనంత రెడ్డి , రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఆకుల కిరణ్, పట్టణ అధ్యక్షులు బత్తుల సత్యనారాయణ ఆసిఫ్ ఖాన్, ఇర్ఫాన్ ,దిగంబర్ తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**- మంథని ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేత.**



**మంథని (ప్రశ్న న్యూస్ )**జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఈ రోజు మంథని ఆర్డీఓ కార్యాలయంలో డిఏఓ తూము రవీందర్ కీ జర్నలిస్ట్ లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ లు మాట్లాడుతూ. ఇంత వరకు ఇండ్ల స్థలాలు ఇవ్వని జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి.అర్హులైన నీరు పేద జర్నలిస్ట్ లకు ఇళ్ళు,స్థలాలు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది. కావున తమరు వెంటనే స్పందించి అర్హులైన జర్నలిస్ట్ లకు ఇళ్ళు ఇండ్ల స్థలాలు ఇచ్చి తమ కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డిఏఓ తూము రవీందర్ మాట్లాడుతూ. ఉన్నత అధికారులతో మాట్లాడి ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ప్రజా ప్రశ్న రిపోర్టర్ దాసరి రాజేశం, వార్త రూరల్ రిపోర్టర్ గువ్వల రమేష్, ప్రభుత్వ పీఠం రిపోర్టర్ మాదరబోయిన కిషన్ లు ఉన్నారు.

## ఆర్.బి నగర్ లో 26 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణం

**- పరిశీలించిన చైర్పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి.**



**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)** పురపాలక పరిధిలోని ఆర్బి నగర్ లో 26 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని పురపాలక చైర్పర్సన్ మహేందర్ రెడ్డి తెలిపారు. శంషాబాద్ పురపాలక పరిధిలో మంగళవారం ఆర్ బి నగర్ లో ఎస్ డి ఎఫ్ నుంచి 26 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని శంషాబాద్ కి చైర్పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో , వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ , ఏ.ఎం.సి చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ మున్సిపల్ కమిషనర్ బోగేశ్వర్లు స్థానిక కౌన్సిలర్ కొనమొళ్ళ భారతమ్మ , తెరాస నాయకులు కొనమొళ్ళ శ్రీనివాస్ మరియు బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువనాయకులు, కార్యకర్తలు, తదితరులు.

## ఎయిర్ పోర్ట్ లో అక్రమ బంగారం పట్టివేత

**- పురుష నాళం ద్వారా తరలిస్తుండగా పట్టుబడిన వైనం**

**- బహిరంగ మార్కెట్ లో కోటి విలువ**



**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)** రాజీవ్ గాంధీ అంతర్జాతీయ వి వా నా ్ర శ ్ య ౦ ం లో మంగళవారం ఓ ప్రయాణికుల వద్ద నుంచి అక్రమంగా కలిగి ఉన్న బంగారాన్ని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. కష్టంస్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాజీవ్ గాంధీ అ ం త ్ ం ా ్ జ తీ య ్ ౦ విమానాశ్రయంలో అందిన సమాచారం మేరకు ఇండిగో ఫ్లైట్ 6. 1484 ఫ్లైట్లో లో దుబాయ్ నుండి వచ్చిన ఇద్దరు మగ ప్రయాణికుల వద్ద అధికారులు తనిఖీలు నిర్వహించగా పురుషనాల ద్వారా తరలిస్తున్న 1705 గ్రాముల ఆరు గుళికలుగా చుట్టబడిన గోల్డ్ పేస్ట్ కలిగి ఉండి బ్లాక్ స్టెప్ తో చుట్టి తరలిస్తున్న బంగారాన్ని కస్టమ్స్ అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ బహిరంగ మార్కెటీ లో రూ. 1,05,21,701 విలువ ఉంటుందని తెలిపారు.తదుపరిఇద్దరు ఇద్దరు ప్రయాణికులనుఇండియన్ కస్టమ్స్ కింద అరెస్టు చేశామని.తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా బీఆర్ ఎస్ నేత చిందం మహేందర్ పుట్టినరోజు

**దమ్మాయిగూడ (ప్రశ్న న్యూస్)**బీఆర్ఎస్ పార్టీ దమ్మాయిగూడ మున్సిపాలిటీ 11వ వార్డు అధ్యక్షులు శ్రీ రామలింగేశ్వర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చిందం మహేందర్ పటేల్ జన్మదిన



వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. 11వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ గురువెల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో కౌన్సిలర్ కార్యాలయంలో వైభవంగా నిర్వహించారు. కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దూళ్ళ సురేందర్ నాథ్ రెడ్డి, కిషన్, మధుసూదన్, నాగరాజు, మల్యాల రమేష్ పటేల్, తోట నరేష్ పటేల్, శ్రీశైలం, మురళి, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ ఎస్ నేత చిందం మహేందర్ పుట్టినరోజు



**దమ్మాయిగూడ (ప్రశ్న న్యూస్)**బీఆర్ఎస్ పార్టీ దమ్మాయిగూడ మున్సిపాలిటీ 11వ వార్డు అధ్యక్షులు శ్రీ రామలింగేశ్వర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చిందం మహేందర్ పటేల్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. 11వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ గురువెల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో కౌన్సిలర్ కార్యాలయంలో వైభవంగా నిర్వహించారు. కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దూళ్ళ సురేందర్ నాథ్ రెడ్డి, కిషన్, మధుసూదన్, నాగరాజు, మల్యాల రమేష్ పటేల్, తోట నరేష్ పటేల్, శ్రీశైలం, మురళి, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రేణుకా మాతా అభిషేకం



**మెదక్ ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)** కొల్చారం రేణుకా మాతా ఆశీస్సులతో ప్రజలందరిని చల్లగా చూడాలని గౌడ సంఘం సభ్యులు మాతను వేడుకున్నట్లు తెలిపారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ద్వితీయ వార్షికోత్సవం అనంతరం 27 వ మంగళవారం నాడు సంఘం సభ్యులు ఎల్లమ్మ అభిషేక అలంకరణ కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరిక ల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, లష్మినారాయణ గౌడ్,సంజీవ్ రావు,సత్యనారాయణ గౌడ్, సువర్ణ, పుష్ప , సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పేదల గుడిసెలను తగలబెట్టిన దుండగులను అరెస్టు చేయాలి

**- సిపిఎం పార్టీ జిల్లా ఏ మల్లేశం**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )**మెదక్ పట్టణ పరిధిలోని 248 /1 పట్టా భూమిలో పేదలు గుడిసెలు వేసుకొని గత నాలుగు నెలలుగా నివాసం ఉంటున్న పేదల గుడిసెలను తగలబెట్టడం దుర్మార్గమైన చర్య అని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం అన్నారు .పేదల గుడిదిసెలను ఆయన సదర్శించి గుడిసెల దగ్గరి నుండి తహాశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహాశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల క్రితం పేదలకు ప్రభుత్వము నిలబట్టాలను ఇచ్చి పొజిషన్ చూపించకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు కాళీ ఉన్న ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకుంటే కొంతమంది ప్రైవేటు కాంట్రాక్టు రియల్ ఎస్టేట్ నాయకులు మాజీ రాజకీయ నాయకులు పేదలపై కక్ష గడ్డి పట్టపగలు గుడిసెలలో మనుషులు ఉండగా వారిపై భౌతిక దాడి చేసి గుడిసెలను తగలబెట్టారు ఇది ఎంతవరకు కరెక్ట్ అని ఆయన ప్రశ్నించారు ఘటన జరిగి ఐదారు గంటలు గడుస్తున్న పోలీసులు గుడిసెలను తగలబెట్టడానికి పాల్పడిన వారిపై ఎటువంటి చర్య తీసుకోకుండా అరెస్టు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వము దృష్టికి గతంలో ఇళ్ల పట్టాల విషయాన్ని అనేకమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కరించకుండా రోజురోజుకు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు ఇప్పటికైనా పేద ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని ఇప్పటికే పట్టాలు ఉన్నటువంటి పేదలకు పొజిషను చూయించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వం తోని మొరపెట్టుకుంటుండగా మధ్యవర్తులైన మధ్య ప్రైవేటు వ్యక్తులు కావాలని కుట్రగుని వారికి ఆ స్థలము కబ్జా చేసుకోవాలనే దురాశతో పేదలను భౌతిక దాడి దిగి వారి యొక్క గుడిసెలను తగలబెట్టడం సమంజసం కాదని వారు హెచ్చరించారు ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు . కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు మల్లేశం, కే నర్సమ్మ పార్టీ జిల్లా సభ్యులు గీత సంతోష్, పార్టీ సభ్యులు జగన్ అజయ్ మొయినుద్దీన్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న

**- పిసిసి ప్రతినిధులు మ్యాడం బాలకృష్ణ చౌదరి సుప్రభాత రావు**



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )**హవేలి ఘనపూర్ మండలం ముత్తాయిపల్లి గ్రామంలో జరుగుతున్న రేణుక ఎల్లమ్మ ఉత్సవాలలో భాగంగా నేడు జరుగుతున్న కళ్యాణం లో పాల్గొని పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రతినిధులు మ్యాడమ్ బాలకృష్ణ చౌదరి సుప్రభాత రావు బ్లాక్,కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజ్ మోల్సాబ్, రమేష్ రెడ్డి, చిన్న శంకరంపేట వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, ఎంపీపీలు శివకుమార్,ప్రసాద్, ఏడుపాయల దేవస్థాన మాజీ చైర్మన్ నర్సింలు గౌడ్, బూర్గుపల్లి వెంకట రాములు,అక్బర్, రామయంపేట నాయకులు అల్లాడి వెంకటేష్, డాకీ స్వామి, మరియు మెదక్ మండల మెదక్ పట్టణ ముఖ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఎల్లమ్మ దయవల్ల రాష్ట్రంలో,మెదక్ లో కాంగ్రెస్ పార్టీ గెలవాలని ప్రజా ప్రభుత్వం రావాలని వారందరూ కోరుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి రవాణాను వెంటనే ఆపేయాలి

**- టీపిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** నర్సాపూర్ మండంలో జరుగుతున అక్రమా మట్టి రవాణ మరియు ప్రభుత్వ భూమిని అక్రమార్కుల నుండి కపాడలని ఎమ్మార్వో ఆంజనేయులు ని కలిసి వినతిపత్రం ఇచ్చిన టీపిసిసి రాష్ట్ర ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ వారు మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో అనేక భూ అక్రమాలు,మట్టి మపియా జరుగుతున్న అధికారులు, స్టానిక ఎమ్మెల్యే నిమ్మకునిరెతినటుగా వ్యవరిస్తునారు అన్ని అన్నారు. ప్రభుత్వ భూమిలో జరుగుతున అక్రమార్కులపై కట్టిన చర్యలు తీసుకోవాలని అన్నారు. లేని యడలా ప్రభుత్వ భూమిలో పెద్ద ప్రజలకు గుడ్డిసెలు ఏర్పాటు చెస్తాము అన్ని హెచరించరు. మట్టి రవాణ చెస్తున వారిపై కటిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రోజు వందల టిపర్లు తిరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వన్ నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్ నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ చింతల్ చెరువు ఎంపీటీసీ భాస్కర్ నర్సాపూర్ మండల్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్ యువజన కాంగ్రెస్ నర్సాపూర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు చార్ల సందీప్ కుమార్ యువజన కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ప్రసాద్ శివంపేట్ యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ శివంపేట్ యుత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింహచారి బ్రాహ్మణపల్లి సర్పంచ్ నర్సింలు సీనియర్ నాయకులు శ్రీశైలం యదవ్ మల్లేష్ యదవ్ యుత్ కాంగ్రెస్ నాయకులు అంజనేయులు ఎన్ ఎస్ యు ఐ శివంపేట మండల్ ప్రెసిడెంట్ ప్రశాంత్ తుజల్ పూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనిల్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంతు చిక్కని భేటీ రహస్యం...

**విజయవాడ :** టీడీపీ అధినేత చంద్రబాబు ఢిల్లీలో పర్యటించడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. శనివారం రాత్రి బీజేపీ పెద్దలు అమిత్ షా, జేపీ నడ్డాలతో చంద్రబాబు సమావేశం అయ్యారు.: ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. టీడీపీ అధినేత చంద్రబాబు ఢిల్లీలో బీజేపీ నేతలతో భేటీ అయ్యారు. శనివారం రాత్రి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాతో చంద్రబాబు భేటీ అయ్యారు. సుమారు 50 నిమిషాల పాటు పలు అంశాలపై చర్చించారు. 2018లో ఎన్డీయే కూటమి నుంచి బయటికొచ్చిన తర్వాత అమిత్‌షాతో చంద్రబాబు భేటీ అవ్వడం ఇదే తొలిసారి. త్వరలో తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగనున్న సందర్భంలో చంద్రబాబు... బీజేపీ నేతలతో భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. టీడీపీ ఎంపీలు కనకమేడల రవీంద్రకుమార్, కేశినేని నాని, రామ్మోహన్ నాయుడు, మాజీ ఎంపీ కంభంపాటి రామమోహనరావులతో కలిసి శనివారం సాయంత్రం ఢిల్లీకి వచ్చిన చంద్రబాబుకు ఎయిర్ పోర్టులో వైసీపీ ఎంపీ రఘురామకృష్ణరాజు స్వాగతం పలికారు. అనంతరం వీరంతా ఎంపీ గల్లా జయదేవ్ నివాసానికి చేరుకున్నారు. రాత్రి 8.55 గంటలకు చంద్రబాబు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నివాసానికి వచ్చారు. కొద్దిసేపటికే బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అక్కడికి వచ్చారు. వీరు ముగ్గురు రాత్రి 9.49 గంటల వరకు వివిధ అంశాలపై చర్చించారు. ఏపీలో పొత్తులపై ఈ సమావేశంలో చర్చించారా? భవిష్యత్తులో కలిసి పనిచేయడంపై సమాలోచనలు చేశారా? అనే విషయం తెలియాల్సి ఉంది.తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో చంద్రబాబు ఢిల్లీ వెళ్లి బీజేపీ పెద్దలతో భేటీ అవ్వడంతో చర్చ మొదలైంది. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండడంతో మళ్లీ పాత మిత్రులను ఎన్డీయే కూటమిలోకి బీజేపీ ఆహ్వానిస్తుందని సమాచారం. అధికారంలో లేని చంద్రబాబు బీజేపీ పెద్దలను కలవడంపై రాజకీయ భేటీగా విశ్లేషకులు భావిస్తున్నారు. సీఎం జగన్ ఇటీవల ఢిల్లీ పర్యటనకు వచ్చారు. ఈ పర్యటనలో కేంద్రంలోని పెద్దలను కలిశారు. ఏపీకి సంబంధించిన నిధులు, విభజన సమస్యలు, అమరావతి, పోలవరం లాంటి అంశాలపై కేంద్ర మంత్రులతో సీఎం జగన్ చర్చించారు. అయితే ఇటీవల అమిత్ షా భేటీ అయిన సీఎం జగన్... టీడీపీని ఎన్డీయేలోకి ఆహ్వానించవద్దని, అవసరమైతే వైసీపీ ఎన్డీయే కూటమిలోకి చేరుతోందని హామీ ఇచ్చారని ప్రచారం జరిగింది. కానీ సీఎం జగన్ వెళ్లిన వారం వ్యవధిలోనే చంద్రబాబు ఢిల్లీ వెళ్లి బీజేపీ కీలక నేతలతో భేటీ అవ్వడంతో రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.ఏపీలో బీజేపీ, జనసేన పొత్తు కొనసాగుతోంది. ఇటీవల ఢిల్లీ వెళ్లిన జనసేన అధినేత పవన్.... ఏపీలో పొత్తులపై బీజేపీ అధిష్ఠానంతో మాట్లాడారు. జనసేన, బీజేపీ కూటమిలోకి టీడీపీని ఆహ్వానిస్తే మరింత బలం చేకూరుతోందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా వైసీపీ విముక్త ఏపీ అంటూ ప్రకటన చేసిన పవన్....బీజేపీతో కలిసి ఉంటామని స్పష్టం చేస్తున్నారు. అయితే సీఎం జగన్ ఎన్డీయేలో చేరకపోయినా... ముందునుంచి బీజేపీకి బయటనుంచి సపోర్టు చేస్తున్నారు. పార్లమెంట్ లో కీలక బిల్లులకు వైసీపీ ఎంపీలు మద్దతు ఇచ్చిన సంగతి తెలిసిందే. ప్రత్యక్ష పొత్తు లేకపోయినా.. వైసీపీ ఎన్డీయేలో భాగస్వామిగా మెలుగుతోంది.

ఈ తరుణంలో చంద్రబాబు మరోసారి బీజేపీకి దగ్గరయ్యేందుకు ప్రయత్నించడంతో వైసీపీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాలి. టీడీపీతో పొత్తు పెట్టుకుంటే ఏపీలో బీజేపీకి కలిసొచ్చే అంశమేనని కొందరు అభిప్రాయపడుతున్నారు. కానీ బీజేపీ అధిష్ఠానం వైసీపీ వైపే మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. ఈ సమయంలో చంద్రబాబు ఢిల్లీలో పర్యటించడంతో... పొత్తులపై చర్చ జరిగి ఉంటుందన్న ప్రచారం లేకపోలేదు. త్వరలో ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకోబోతుందని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఏపీలో చంద్రబాబు ఢిల్లీ టూర్ సక్సెస్ 2014 కాంబో మళ్లీ రిపీట్ కానుంది

# ప్రకాశంలో పొలిటికల్ హీట్

**ఒంగోలు :** చిరిగిన చొక్కాతో నడిచిన ఉన్న ఈయన కొండపి టీడీపీ ఎమ్మెల్యే డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి. ఇక ప్లాస్టిక్ చెంబులు చేతబట్టి.. నోట్లో వేప పుల్లలు పెట్టుకుని ర్యాలీ చేస్తూ.. చెట్ల మధ్య కనిపిస్తున్న వీళ్లంతా వైసీపీ నేతలు.. కార్యకర్తలు. వీరిలో కొండపి వైసీపీ ఇంఛార్జ్ వరికూటి అశోక్‌బాబు కూడా ఉన్నారు. ఈ పోటాపోటీ నిరసనలతో కొండపి నియోజకవర్గ రాజకీయం వేడెక్కింది.

నాలుగేళ్లుగా రాజకీయ స్తబ్ధత ఉన్న కొండపిలో ఎన్నికల వేడో ఏమో.. పాత అంశాలు కొత్తగా సెగ పుట్టిస్తున్నాయి. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే స్వామి.. మరుగుదొడ్ల నిర్మాణంలో అవినీతికి పాల్పడ్డారన్నది వైసీపీ ఇంఛార్జ్ అశోక్‌బాబు ఆరోపణ. నాయుడుపాలెంలోని ఎమ్మెల్యే స్వామి ఇంటి ముట్టడికి ఆయన టంగుటూరు నుంచి బయలుదేరడంతో పోలీసులు అశోక్‌బాబును హౌస్ అరెస్ట్ చేశారు. కానీ.. ఆయన పోలీసుల కళ్లుగప్పి.. అనుచరులను పోగేసి ఇలా చెంబులతో ర్యాలీ తీశారు. ఆద్యంతం డ్రామా పండించారు.వైసీపీ నిరసన గురించి తెలుసుకున్న టీడీపీ ఎమ్మెల్యే స్వామి కయ్యమన్నారు. టీడీపీ కేడర్‌తో కలిసి టంగుటూరులోని వైసీపీ ఆఫీసు ముట్టడికి బయలుదేరారు. మధ్యలోనే ఆపేందుకు పోలీసులు ప్రయత్నించడంతో.. పార్టీతో కేడర్ ప్రతిఘటించింది. తోపులాట జరిగింది.

ఈ పెనుగులాటలో ఎమ్మెల్యే చొక్కా చిరిగిపోయింది. గొడవ జరుగుతుండగానే మరో రూట్‌లో టంగుటూరువైపు పరుగులు పెట్టారు స్వామి. వెంబడించిన పోలీసులు మధ్యలోనే అడ్డుకోవడంతో ఎమ్మెల్యే రోడ్డుపైనే బైఠాయించారు.టీడీపీ ఎమ్మెల్యే స్వామితోపాటు వైసీపీ ఇంఛార్జ్ అశోక్‌బాబును కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఖాకీలను అడ్డుకునేందుకు వైసీపీ కేడర్ ప్రయత్నించడంతో కాసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. మొత్తానికి వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రెండు పార్టీలు వేస్తున్న ఎత్తుగడలు ఆసక్తిగా మారుతున్నాయి.కొండపి ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయ స్వామి అరెస్ట్‌పై చంద్రబాబు నాయుడు స్పందించారు. వైసీపీ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నానంటూ ట్వీట్ చేశారు.

# మరిన్ని పథకాలతో జగన్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు ఇంకా ఏడాది ఉన్నాయి. అయినా సరే రాజకీయ పార్టీలు ఇప్పటికే వేడి పుట్టిస్తున్నాయి. బహిరంగ సభలు, రోడ్ షోలతో పాటు మ్యానిఫెస్టోలను కూడా విడుదల చేస్తున్నాయి. టీడీపీ ఇప్పటికే తొలి విడత మ్యానిఫెస్టోను విడుదల చేసింది. మూడు ప్రధాన వర్గాలను టార్గెట్ చేస్తూ మ్యానిఫెస్టోను చంద్రబాబు విడుదల చేశారు. మలి విడత మరో మ్యానిఫెస్టోను అక్టోబర్‌లో విడుదల చేస్తామని చెప్పారు. అందులోనూ ఉచిత హామీలను ఎక్కువగానే కన్పిస్తాయన్నది వాస్తవం. అయితే అధికార వైసీపీ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పేరుతో ప్రజల్లోకి వెళుతుంది. జగన్ కూడా త్వరలోనే నియోజకవర్గాల పర్యటనను ప్రారంభించనున్నారు.

అన్ని హంగులతో.... అయితే వైసీపీ కూడా తన మ్యానిఫెస్టోను ఈసారి అన్ని హంగులతో విడుదల చేయడానికి సిద్ధమవుతుంది. ఉచితాలతో పాటు అభివృద్ధిపైన కూడా ఈసారి పక్కదృంగా మ్యానిఫెస్టోను విడుదల చేయడానికి సిద్ధం చేయాలని వైసీపీ అధినేత జగన్ ఆదేశాలు జారీ చేశారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక బృందం ఇదే పనిలో ఉందని చెబుతున్నారు. ఓటు బ్యాంకు ఎక్కువగా ఉన్న సామాజిక వర్గాలపై ఈసారి కూడా వరాల జల్లును కురిపించనున్నారు. ప్రస్తుతం తాము అమలు చేస్తున్న పథకాలు మొత్తాన్ని కొంత పెంచడంతో పాటు కొత్త పథకాలను కూడా సిద్ధం చేస్తున్నారు. ఇందులో రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలతో పాటు యువత లబ్ది పొందేలా కొన్ని న్యూ స్కీమ్‌లను ఆ బృందం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. జగన్ జిల్లాల పర్యటనలో మ్యానిఫెస్టో అని కాకుండా వరుసగా ఒక్కొక్క పథకాన్ని బయటకు చెప్పే అవకాశముందని తెలిసింది. మూడు రాజధానులలోనూ తాను చేయబోయే అభివృద్ధిని కూడా మ్యానిఫెస్టోలో వివరించనున్నారు. మరిన్ని సంక్షేమ పథకాలను..... జగన్ ఇప్పటికే తను గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ వెళుతున్నారు. గత ఎన్నికల్లో తాము ఇచ్చిన మ్యానిఫెస్టోలో 98 శాతం పూర్తి చేశామని ఇప్పటికే వైసీపీ నేతలు చెబుతున్నారు. ఇక సంక్షేమ పథకాలయితే చెప్పిన తేదీకి లబ్దిదారుల ఖాతాల్లో జమ అయ్యేలా జగన్ బటన్ నొక్కుతున్నారు. ఫలితంగా జగన్ పట్ల లబ్దిదారుల్లో ఒక నమ్మకం ఏర్పడింది. ఈసారి మ్యానిఫెస్టోలో మరింత జనరంజకంగా పెట్టి ఆ నమ్మకాన్ని పెట్టుబడిగా మార్చుకునే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. అందుకోసమే జగన్ ఈ నాలుగేళ్ల పాటు పథకాల విషయంలో ఎలాంటి జాప్యం చేయలేదు.

చెప్పింది చెప్పినట్లుగానే చేశారు. అదే ఇప్పుడు ఆయనకు ప్లస్ అయ్యే అవకాశాలున్నాయి చంద్రబాబును నమ్మవద్దంటూ ఇప్పటికే స్లోగన్‌తో వైసీపీ ప్రజల వద్దకు వెళుతుంది. గత ఎన్నికల మ్యానిఫెస్టోను అమలు పర్చకుండా చంద్రబాబు ఏ ఏ వర్గాలకు దూరం అయ్యారో... వారిని ఫ్యాన్ గుర్తు నుంచి మరలకుండా జగన్ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందుకోసమే మ్యానిఫెస్టోను టీడీపీకి మించి రూపొందించుకున్న లక్ష్యంతో జగన్ ఉన్నారు. ఈసారి అదనంగా మరికొన్ని సంక్షేమ పథకాలను మ్యానిఫెస్టోలో కన్పించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. జగన్ ఇప్పటికే తన మనసులో ఉన్న కొన్ని ఆలోచనలను మ్యానిఫెస్టో రూపొందిస్తున్న బృందానికి చెప్పినట్లు తెలిసింది. ఆయన ఆలోచనలను అనుసరించే కొత్త మ్యానిఫెస్టో రూపుదిద్దుకుంటోంది. ప్రజలకు కనెక్ట్ అయ్యేలా పలు పథకాలను జగన్ అండ్ టీం రెడీ చేస్తున్నారు. త్వరలోనే కొత్త స్కీమ్‌లతో జగన్ జనం ముందుకు వచ్చేందుకు సిద్ధమయిపోయారు

# యూపీలో ఒక కుటుంబం-ఒక గుర్తింపు కార్డు

**లక్నో :** ఉత్తర్ ప్రదేశ్ లో యోగీ ఆదిత్యనాథ్ ఆధ్వర్యంలోని బీజేపీ సర్కార్ ఒక కుటుంబం-ఒక గుర్తింపు కార్డు పేరుతో ఓ కొత్త పథకం అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రతీ కుటుంబానికి గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నారు. వీటి కోసం దరఖాస్తు చేసుకోవాలని ఇప్పటికే ప్రకటించారు. దీంతో ఇప్పటివరకూ 78 వేల మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. వీటిలో 33 వేలకు పైగా దరఖాస్తులకు ఇప్పటికే ఆమోదం తెలిపినట్లు యోగీ ప్రకటించారు. యూపీలోని ప్రతి కుటుంబంలో కనీసం ఓ సభ్యునికి ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో కుటుంబ గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నారు. ఒక కుటుంబం-ఒక గుర్తింపు పథకం కింద ప్రతి కుటుంబానికి ఈ ప్రత్యేక గుర్తింపును జారీ చేస్తున్నారు. రాష్ట్రంలో కుటుంబ యూనిట్ల ప్రత్యక్ష, సమగ్ర డేటాబేస్ ఏర్పాటు కోసం ఈ పథకం అమలు చేస్తున్నారు. ఈ డేటాబేస్ లబ్ధిదారులకు అందిస్తున్న పథకాల మెరుగైన నిర్వహణ, సకాలంలో అందజేయడం, పారదర్శక నిర్వహణ, అర్హులైన వ్యక్తులకు పథకం పూర్తి ప్రయోజనాన్ని అందించేందుకు జారీ చేస్తున్నారు.. అలాగే సాధారణ ప్రజలకు ప్రభుత్వ సౌకర్యాలను సరళీకృతం చేయడంలోనూ కుటుంబ కార్డు ఉపయోగపడుతుందని యోగీ సర్కార్ చెబుతోంది. కుటుంబ ఐడీల ద్వారా తీసుకున్న సమగ్ర డేటాబేస్ ఆధారంగా ఉపాధి కోల్పోయిన కుటుంబాలను గుర్తించి, వారికి ప్రాధాన్యతపై సరైన ఉపాధి అవకాశాలను అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వం చెబుతోంది. దీంతో ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా కుటుంబ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని కోరుతోంది మునుపెన్నడూ లేని విధంగా ఆదిపురుష్ ఈవెంట్ వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవుతున్న యోగీ ఆదిత్యనాథ్.. రాష్ట్రంలో ఇప్పటికే అభివృద్ధిని పరుగులు తీయించేందుకు ప్రయత్నిస్తున్నారు. అదే సమయంలో సంక్షేమంపైనా ఫోకస్ పెట్టడం ద్వారా ఓటర్లను ఆకట్టుకునేందుకు యోగీ ప్రయత్నాలు చేస్తున్నారు.

# మరింత ఆలస్యం కానున్న రుతుపవనాలు

**చెన్నై :** నైరుతి రుతుపవనాలు కేరళను ఇంకా తాకలేదు. జూన్? 7లోపు అవి కేరళలోకి ప్రవేశిస్తాయని వాతావరణశాఖ చెబుతోంది: నైరుతి రుతుపవనాల కోసం ఎదురుచూపులు కొనసాగుతున్నాయి. వాస్తవానికి ఆదివారం నాటికి రుతుపవనాలు కేరళను తాకుతాయని వాతావరణశాఖ అంచనా వేసింది. కానీ అలా జరగలేదు. ఇక ఇప్పుడు.. జూన్? 8లోపు నైరుతి రుతుపవనాలు కేరళలోకి ప్రవేశిస్తాయని భారత వాతావరణశాఖ (ఐఎండీ) వెల్లడించింది. అంటే ఇంకో 2 రోజుల సమయం ఉంది.”రుతుపవనాలు ఆదివారం కేరళను తాకలేదు. మరో మూడు-నాలుగు రోజుల్లో అవి కేరళలోకి ప్రవేశించే అవకాశం ఉంది. లక్షద్వీప్?తో పాటు దక్షిణ అరేబియా సముద్రం నుంచి రుతుపవనాలు కేరళవైపు కదిలేందుకు సానుకూల వాతావరణం ఏర్పడింది. అందుకే జూన్? 5,7 మధ్యలో రుతుపవనాలు రాష్ట్రాన్ని తాకొచ్చు. ఈ నేపథ్యంలో కేరళవ్యాప్తంగా మంగళవారం ఉరుములతో కూడిన భారీ వర్షం పడొచ్చు,” అని ఐఎండీ పేర్కొంది.సాధారణంగా.. నైరుతి రుతుపవనాలు ప్రతియేటా జూన్? 1కి అటు ఇటుగా కేరళను తాకుతాయి. గతేడాది మే 29నే కేరళలోకి రుతుపవనాలు వచ్చేశాయి. 2021లో జూన్? 3న, 2020లో జూన్? 1న, 2019లో జూన్? 8న, 2018లో మే 29.. రాష్ట్రాన్ని తాకాయి. ఈసారి జూన్? 4న రాష్ట్రంలోకి ప్రవేశిస్తాయని ఐఎండీ భావించింది. మళ్లీ ఇప్పుడు ఆ డేట్?ను మార్చింది. రుతుపవనాల కారణంగా అరేబియా సముద్రంలో వర్షాలు పడుతున్నాయి. కానీ వాటి ప్రభావం కేరళలో పెద్దగా కనిపించడం లేదు. అయితే ఆదివారం తర్వాత పరిస్థితులు మెరుగుపడ్డాయని వాతావరణశాఖ అభిప్రాయపడింది. కాగా.. ఈసారి సాధారణ వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ అంచనా వేసింది. 2023 నైరుతి రుతుపవనాలు.. జూన్? 3 నాటికి లక్షద్వీప్?కు పశ్చిమ భాగాన్ని తాకాయి. అక్కడి నుంచి కేరళవైపు కదిలేందుకు అనుకూలమైన వాతావరణం ఏర్పడలేదు. అందుకే అవి ఆదివారం నాటికి కేరళలోకి ప్రవేశించలేదని వాతావరణశాఖ తెలిపినట్టు స్థానిక మీడియా సంస్థ పేర్కొంది.మరోవైపు రాజస్థాన్?, ఛత్తీస్?గఢ్?, ఒడిశా, అండమాన్? నికోబార్? దీవులు, కేరళ-మాహే ప్రాంతాల్లో ఉరుములతో కూడిన అతి భారీ వర్షాలు పడతాయని ఐఎండీ ఆదివారం హెచ్చరించింది. కోంకణ్?- గోవా, మధ్యప్రదేశ్?, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్? తీర ప్రాంతం, యానాం, తెలంగాణ, రాయలసీమ, కర్ణాటకలోనూ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

# చేప ప్రసాదం పంపిణీ

**హైదరాబాద్ :** చేప ప్రసాదం ఏ 171 ఏళ్లు.. మృగశిర కార్తె సందర్భంగా ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆస్తమా రోగులకు చేప ప్రసాదాన్ని పంపిణీ చేసేందుకు బత్తిని కుటుంబ సభ్యులు అంతా సిద్ధం చేశారు. ఈ నెల 8న సాయంత్రం 6 గంటల నుంచి 9వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు చేప ప్రసాదం పంపిణీ కొనసాగుతుందని బత్తిని హరినాథ్ గౌడ్ తెలిపారు. చేప ప్రసాదం తయారీలో భాగంగా ఈ నెల 7న ఉదయం 11 గంటలకు దూద్‌బౌలిలోని ఆయన స్వగృహంలో సత్యనారాయణ స్వామి వ్రతం, బావి పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం 8వ తేదీ సాయంత్రం దూద్‌బౌలిలోని స్వగృహంలో కుటుంబ సభ్యులంతా చేప ప్రసాదాన్ని తీసుకున్న అనంతరం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో పంపిణీ ప్రారంభమవుతుంది. కాగా.. చేప ప్రసాదానికి 171 ఏళ్ల చరిత్ర ఉందని బత్తిని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ప్రతి ఏడాది పాతబస్తీ దూద్‌బౌలిలోని తమ స్వగహంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చేప ప్రసాదాన్ని తయారు చేస్తారు.ఇంటి బావిలోని నీటితోనే ఈ చేప ప్రసాదాన్ని తయారు చేయడం ఆనవాయితీగా వస్తోంది. పూర్వీకుల నుంచి ఈ బావిలోని నీటినే వాడుతున్నారు. ఇప్పటికీ ఈ బావిలో నీరు సమృద్ధిగా ఉంది.మొదట్లో 50 కిలోల వరకు తయారు చేసిన చేప ప్రసాదం ప్రస్తుతం 3.5 క్వింటాళ్లకు చేరిందని బత్తిని కుటుంబ సభ్యులు తెలిపారు. మొన్నటి వరకు చేప మందుగా ప్రాచుర్యం పొందగా.. ప్రస్తుతం చేప ప్రసాదంగా మారింది. భారత తొలి రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ సైతం చేప ప్రసాదం కోసం ఇక్కడికి వచ్చారని బత్తిని కుటుంబ సభ్యులు చెబుతున్నారు?మూడు రకాలు?చేప మందును మూడు రకాలుగా తయారు చేస్తారు. చేపతో ఇచ్చే మందు, బెల్లంతో ఇచ్చే మందు, కార్తె మందు. 2 నుంచి 3 అంగుళాల కొరమీను చేపతో ఇచ్చే ప్రసాదాలు 10 గ్రాములుంటుంది. 30 గ్రాములు కలిగిన కార్తె మందును మూడు డోసులుగా 45 రోజుల పాటు వాడాలి. 15, 30,45 రోజుల్లో కార్తె మందును వాడాలి. చేపతో మింగడం ఇష్టం లేని వారికి బెల్లం ప్రసాదాన్ని అందజేస్తారు. నిజానికి చేపతో తీసుకునే ప్రసాదమే సత్ఫలితాలిస్తుందని చెబుతున్నారు.రెండు గంటలకు ముందుగా.. చేప ప్రసాదం స్వీకరించే ముందు రెండు గంటల వరకు ఎలాంటి ఆహార పదార్థాలతో పాటు నీటిని కూడా స్వీకరించరాదని బత్తిని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. చేప ప్రసాదం స్వీకరించిన అనంతరం గంటన్నర వరకు కూడా ఆహారం, నీరు తీసుకోవద్దు.బత్తిని వీరన్న గౌడ్‌తో ప్రారంభం.. బత్తిని వంశ పూర్వీకులైన వీరన్న గౌడ్, శివరాంగౌడ్‌ల నుంచి చేప ప్రసాదం పంపిణీ కొనసాగుతోంది. వీరి మూడో తరమైన శంకరయ్య గౌడ్ హయాంలో చేప ప్రసాదం పంపిణీ ఎక్కువ ప్రాచుర్యం పొందింది. అనంతరం మూడు తరాలుగా చేప ప్రసాదం కొనసాగుతూనే ఉంది?ఔషధ గుణాలు కలిగిన ప్రసాదాన్ని చేప నోటిలో పెట్టి మింగడంతో అది కదులుతూ గొంతు ద్వారా జీర్ణాశయంలోకి వెల్లి జీర్ణకోశాన్ని శుభ్రం చేస్తుందంటున్నారు.

అంతేకాకుండా నేరుగా జీర్ణాశయంలో జీర్ణం అవుతుండడంతో చేప ప్రసాదం త్వరగా రక్త ప్రసరణలో కలిసి శ్వాసకోశ సంబంధ వ్యాధులను తగ్గిస్తుందంటున్నారు బత్తిని సోదరులు.అప్పట్లో అక్కడ.. ఇప్పుడు ఇక్కడ.. పూర్వీకుల నుంచి 1996 వరకు పాతబస్తీ దూద్‌బౌలిలో పంపిణీ అయిన చేప ప్రసాదం.. 1997లో పాతబస్తీలో జరిగిన మతకలహాల కారణంగా నిజాం కాలేజీ గ్రౌండ్‌కు మారింది. 1998లో అప్పటి ప్రభుత్వం పంపిణీ కోసం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌ను కేటాయించింది. అనంతరం చేప ప్రసాదం పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వం 2012లో బత్తిని మృగశిర ట్రస్ట్‌కు కేటాయించిన కాటేదాన్‌లోని ఖాళీ స్థలంలో కాకుండా పక్కనే ఉన్న మరో ఖాళీ స్థలంలో పంపిణీ జరిగింది. పంపిణీ సందర్భంగా జరిగిన తొక్కిసలా టలో ఒకరు మృతి చెందడంతో పాటు పలువురు తీవ్ర గాయాలకు గురయ్యారు. దీంతో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 2013లో తిరిగి పంపిణీ కోసం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాదం పంపిణీకి అనుమతించింది. దీంతో అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా చేప ప్రసాదం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోనే కొనసాగుతూ వస్తోంది. ఈసారి కూడా ఇక్కడే చేప ప్రసాదం పంపిణీ జరగనుంది. ఇందుకోసం ఏర్పాట్లు చేస్తున్నారు.

# 12 లక్షల మంది విద్యార్థులకు ఫ్రీ నోట్ బుక్స్

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కేసీఆర్ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. ఈ విద్యా సంవత్సరం (2023-24) నుంచి 6 నుంచి 12వ తరగతి విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ చేయనుంది. మొత్తం ఆరు నుంచి 14 వరకు ఉచిత నోట్ బుక్స్ అందించనున్నట్లు ప్రకటించింది

. ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు, మోడల్ స్కూల్స్, గురుకుల విద్యాసంస్థలు, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్, ఐఉఃఎ లలో చదివే విద్యార్థులందరికీ ఈ మేరకు ఉచిత నోట్ బుక్స్ పంపించనున్నట్లు వెల్లడించింది.దాదాపు రూ.56.24 కోట్ల అంచనా వ్యయంతో 1,17,88,699 నోట్ పుస్తకాలను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయనుంది. 6, 7వ తరగతి చదువుతున్న ఒక్కో విద్యార్థికి 200 పేజీలతో కూడిన 6 నోట్ బుక్స్, 8వ తరగతి చదువుతున్న ఒక్కో విద్యార్థికి 7 నోట్‌బుక్స్ అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇక రెసిడెన్షియల్ పాఠశాలల్లోని 9వ, పదో తరగతి విద్యార్థులకు 14 నోట్‌బుక్స్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు 12 నోట్‌బుక్స్ అందిస్తారు. ఇప్పటికే అన్ని పాఠశాల్లో విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందజేస్తున్న సర్కార్ నోట్‌బుక్స్ కూడా అందించేందుకు చొరవచూపింది. ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా 12,39,415 మంది విద్యార్థులు లబ్ధి పొందనున్నారు.వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఒకటి నుంచి 5 తరగతుల విద్యార్థులకు నోట్‌బుక్స్, వర్క్ బుక్స్ పంపిణీ చేయనున్నట్లు విద్యాశాఖ తెల్పింది. రూ.34.70 కోట్ల అంచనా వ్యయంతో 33,82,371 ఉచిత వర్క్‌బుక్‌లను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 11,27,457 మంది విద్యార్థులు లబ్ధి పొందనున్నారు.

# హైదరాబాద్ ఐటీవీ

## - 7 లక్షల మందికి ఉపాధి

**హైదరాబాద్ :** హైదరాబాద్ కేంద్రంగా 2013-14లో ఐటీ ఉత్పత్తులు రూ.56 వేలు కోట్లుగా ఉంటే, అది నేడు రూ.1.83 లక్షల కోట్లకు చేరిందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ నగరం ఐటీ రంగంలో దూసుకుపోతోందని చెప్పారు. హైటెక్ సిటీలోని టీ హబ్‌లో మంత్రి కేటీఆర్ 9వ వార్షిక ఐటీ నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడారు. ఐటీ రంగంలో బెంగళూరుతో పోటీ పడేలా హైదరాబాద్‌ను నిలబెట్టామని చెప్పారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో ఐటీ సెక్టార్‌లో 3.20 లక్షల ఉద్యోగాలు ఉంటే.. ఇప్పుడు 7 లక్షలకు పైచిలుకు ఉద్యోగాలు కల్పించే స్థాయికి వచ్చామని చెప్పారు. ఐటీ రంగం దూసుకెళ్లేందుకు తమ టీమ్ బాగా పని చేస్తోందని కేటీఆర్ ప్రశంసించారు. ఐటీ రంగంలో కేంద్రం నుంచి సహకారం ఏమీ లేదని విమర్శించారు. మాట సాయం తప్ప కేంద్రం ఎలాంటి అండదండలు అందించలేదని అన్నారు. యూపీఏ ప్రభుత్వం తెలంగాణకు కేటాయిచిన ఐటీఐఆర్‌ను కూడా ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తు చేశారు. అయినా నిలదొక్కుకుని ఐటీ రంగాన్ని అగ్రభాగాన నిలబెట్టామని కేటీఆర్ తెలిపారునల్లగొండ, సిద్దిపేట, సిరిసిల్ల, వరంగల్, మహబూబ్‌నగర్ లాంటి పట్టణాలకు కొత్త ఐటీ సంస్థలు వస్తున్నాయని కేటీఆర్ చెప్పారు. “వరంగల్‌కు టెక్ మహీంద్రా, జెన్ ప్యాక్ లాంటి సంస్థలు వస్తున్నాయి. మహబూబ్‌నగర్‌లోనూ కొన్ని సంస్థలు తమ కార్యాలయాలను ఏర్పాటు చేసుకుంటున్నాయి. నల్లగొండ వంటి టైర్ 2 పట్టణాలకు పరిశ్రమలు వస్తున్నాయి. ఫాక్స్‌కాన్ సంస్థ లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. త్వరలోనే ఈ మొబిలిటీ వీక్ నిర్వహించబోతున్నాం. టీ వర్క్స్ సంస్థకు ఇటీవలే కేంద్రం అవార్డు ఇచ్చింది. టీ వర్క్స్ స్ఫూర్తితో మహారాష్ట్ర ఎం వర్క్స్ ఏర్పాటు చేయబోతుంది అని కేటీఆర్ తెలిపారు.హైదరాబాద్‌లో పెట్టుబడి పెట్టేందుకు జర్మనీ కంపెనీ బాష్ ముందుకొచ్చిందని కేటీఆర్ చెప్పారు. “మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్ హైదరాబాద్‌కు వస్తోంది. లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ గ్రూప్ సెంటర్ ఈ ఏడాది వస్తుంది. మరో రెండేళ్లలో డజోన్ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ సెంటర్ వస్తోంది. అమెరికాకు చెందిన వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ హైదరాబాద్‌లో డెవలప్ సెంటర్ నిర్మిస్తోంది. అమెరికాకు చెందిన జాప్‌కామ్ సెంటర్ కూడా హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతోంది. టెక్నిప్ ఎఫ్ఎంసీ కంపెనీ సెంటర్ కూడా వస్తోంది” అని కేటీఆర్ అన్నారు. “ఈ మధ్య అమెరికా పర్యటనలో భాగంగా వాషింగ్టన్‌లో అనేక మంది పారిశ్రామికవేత్తలతో సమావేశం అయ్యాను. బెల్లంపల్లిలో పెట్టుబడులు పెట్టేందుకు రెండు వాషింగ్టన్ కు చెందిన కంపెనీలు ఆసక్తి చూపాయి. అనేక అమెరికా కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతున్నాయి. అమెరికాకు చెందిన క్వాల్‌కామ్ హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతోంది. గూగుల్ కూడా హైదరాబాద్‌లో అతిపెద్ద కేంద్రం నిర్మిస్తోంది. భారత్ కంపెనీ ఎల్‌టీఐ మైండ్ ట్రీ కంపెనీ వరంగల్‌లో పెట్టుబడులు పెడుతోంది. గ్రిడ్ డైనమిక్స్ హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతోంది. సైబర్ నేరాలు అరికట్టేందుకు సైబర్ క్రైమ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ తెస్తున్నాం” అని కేటీఆర్ ప్రసంగించారు.

# అక్రమ కట్టడాలకు అధికారులకు అండ

## - ఫ్లోర్‌కు లక్ష రూపాయిలు ఫిక్స్

**హైదరాబాద్ :** జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్‌లో అవినీతికి అడ్డూ అదుపు లేకుండా పోయింది. అక్రమ నిర్మాణాలను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి అడ్డుకోవల్సిన అధికారులే వాటిని ఆసరాగా చేసుకుని దందాలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రెసిడెన్షియల్ భవనాలకు సంబంధించి ఒక్కో అంతస్తుకు లక్ష, అదే కమర్షియల్ భవనాలైతే ఒక్కో అంతస్తుకు రెండు నుంచి మూడు లక్షల వరకు లంచాలు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఇక భవన నిర్మాణ అనుమతి ఉండి, నిబంధనలను ఉల్లంఘించి ఇష్టారాజ్యంగా దాదాపు 50 శాతం డీవీయేన్స్‌తో నిర్మితమైన భవనాలకు ఒక్కో అంతస్తుకు సుమారు రెండు నుంచి మూడు లక్షల వరకు డిమాండ్ చేస్తూ అడ్డదారిలో అక్యుపెన్సీ సర్టిఫికెట్లను జారీ చేస్తున్నట్లు కూడా ఆరోపణలున్నాయి. ఇదే రకంగా ఎల్బీనగర్, కూకట్ పల్లి, శేరిలింగంపల్లి జోన్లలోని కొందరు టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలున్నాయి.ఇదివరకు అవినీతి ఆరోపణలెదుర్కొంటున్న పలువురు అధికారులను ఒక సర్కిల్ నుంచి మరో జోన్‌లోని సర్కిల్‌కు బదిలీ చేసినా, వారి పని తీరు మారటం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పైగా లంచాలకు ఆశపడి అడ్డదారిలో నిర్మాణ అనుమతులు, నిర్మాణం పూర్తయిన భవనాలకు పది శాతానికి మించి డీవియేషన్స్ ఉన్నా, లక్షల రూపాయలను లంచాలుగా స్వీకరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా అక్యుపెన్సీ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నట్లు గుర్తించిన ఉన్నతాధికారులు ఇటీవలే కొందరు అధికారులకు స్థాన చలనం కల్గించగా, మరి కొందర్నీ తమ మాతృ శాఖకు సరెండర్ కూడా చేశారు. వీరి పని తీరులో ఏ మాత్రం మార్పు రాకపోవటం, ఒకవైపు అవినీతి విచారణలు ఎదుర్కొంటూనే మరో వైపు యధేచ్ఛగా అవినీతికి పాల్పడుతుండటంతో చేసేదేమీ లేక ఉన్నతాధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఇటీవలే ఖైరతాబాద్ జోన్‌లో విధులు నిర్వర్తించిన ఓ అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసీపీ) అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఏకంగా గవర్నర్‌కు ఫిర్యాదులు అందటంతో ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని శేరిలింగంపల్లి జోన్‌కు బదిలీ చేశారు.

అయినా సదరు అధికారి తన పని తీరు, పద్ధతిని మార్చుకోకుండా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించటం స్థానికంగా హాట్ టాపిక్‌గా మారింది. చిన్న చిన్న ప్లాట్లలో ఇళ్లు కట్టుకుంటున్న వారిని టార్గెట్ చేస్తున్నట్లు కూడా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.నిర్మితమవుతున్న భవనాలకు సంబంధించి ఎల్బీనగర్, కూకట్ పల్లి, శేరిలింగంపల్లిల్లోని కొందరు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు అండగా ఉంటున్నట్లు ఆరోపణలున్నాయి. తొలుత ఎలాంటి అనుమతి లేకుండా నిర్మించుకునేందుకు మౌఖిక ఆదేశాలిస్తూ, ఆ తర్వాత ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందటంతో, వారు ప్రశ్నిస్తే, లీగల్‌గా ఎలా ముందుకెళ్లాలోనన్న విషయంపై భవన నిర్మాణదారుడికి సలహాలిస్తూ, ఈ వ్యవహారం కోర్టుకెక్కేందుకు కారకులవుతున్నట్లు ఆరోపణలున్నాయి. అధికారుల అవినీతి కారణంగా ఇలాంటి వ్యవహారాల్లో జీహెచ్ఎంసీ లీగల్ సెల్‌కు, స్టాండింగ్ కౌన్సిల్‌కు అనవసరమైన పని కల్పిస్తున్నట్లు విమర్శలున్నాయి.ఎల్బీనగర్, కూకట్ పల్లి, శేరిలింగంపల్లి, సికిందరాబాద్, ఖైరతాబాద్ జోన్లలో కొందరు టౌన్ ప్లానింగ్ ఏసీపీలు, సెక్షన్ ఆఫీసర్లు, చైన్ మెన్లు 40, 50, 60 గజాల్లో నిర్మిస్తున్న ఇళ్లను కూడా టార్గెట్ చేస్తూ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఇళ్లు నిర్మించుకునే వారిని మామూలు అడిగితే ఎలక్షన్ సమయంలో వారి నుంచి వ్యతిరేకత వస్తుందని భావించిన కొందరు కార్పొరేటర్లు అధికారులతో కుమ్మక్కై చిన్న ప్లాట్ల యజమానుల నుంచి పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నట్లు సమాచారం.మరి కొన్ని సంఘటనల్లో కార్పొరేటర్లే మధ్యవర్తిత్వం వహిస్తూ ప్లాటు యజమానుల నుంచి అధికారులకు మామూళ్లు ఇప్పిస్తూ, అందులో వాటాలుగా పంచుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి. 2020కి ముందు కార్వాన్ నియోజకవర్గంలోని ఓ డివిజన్ కార్పొరేటర్ ఇదే తరహాలో ప్రజలను దోచుకున్నట్లు సమాచారం. నల్లా కనెక్షన్ తీసుకున్న ఓ బస్తీలోని ఓ ఇంటి యజమాని నుంచి కేవలం రూ. 3 వేలు లంచంగా తీసుకుని, 2020 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఈ ఘటన బయటపడటంతో చివరకు ఆ కార్పొరేటర్ కాస్త మాజీ కార్పొరేటర్ అయిన సందర్భాలు సైతం ఉన్నాయి.

# కమలంలో కనిపించని చేరికలు

**హైదరాబాద్ :** భారతీయ జనతా పార్టీకి క్రమశిక్షణ పార్టీ అని పేరు గడించింది. వాక్ స్వాతంత్రానికి ఆ పార్టీలో నూకలు చెల్లు అనే టాక్ కూడా ఉంది. కాంగ్రెస్ పార్టీలో కొద్దిగా ప్రజాస్వామ్యం ఎక్కువ. ఎవరు ఎవరినైనా ఎప్పుడైనా ఎక్కడైనా విమర్శించవచ్చు. వాళ్ల మీద డిసిప్లినరీ యాక్షన్ తీసుకోవడం అత్యంత అరుదు. కర్ణాటక ఫలితాల తర్వాత తెలంగాణ రాజకీయాలు హీటెక్కిస్తున్నాయి.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు పెరుగుతుండగా బిజెపిలో కొత్తగా చేరికలు ఉండడం లేదు. ఉన్నవారినే కాపాడుకోవడం గగనమైంది కెసీఆర్ కూతురు కల్వ కుంట్ల కవితను అరెస్ట్ చేస్తే తమ పార్టీ అధికారంలో రావడం నేత కల్ల అని చేవెళ్ల మాజీ ఎంపీ, బిజెపి నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్టేట్మెంట్ ఇచ్చేశారు. కర్ణాటక ఎన్నికల ప్రచార సమయంలో బిఆర్ ఎస్ మూడోసారి అధికారంలో రాదని తమ పార్టీ మాత్రమే అధికారంలో రాగలుగుతుందని బిజెపి నేతలు గొప్పగా చెప్పేవారు. కానీ కర్ణాటక ఫలితాల తర్వాత బిజెపి పరాజయంతో తెలంగాణ బిజెపి నేతలు జోరు తగ్గించారు. కవితను అరెస్ట్ చేస్తేనే తెలంగాణలో బిజెపి అధికారంలో రాగలుగుతుందని ప్రచారం చేస్తున్నారు. బిజెపి జాతీయ నేత ఒక ప్రముఖ తెలుగు దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలంగాణలో 40 మంది బిజెపి అభ్యర్థులు దొరకడమే గగనమన్నారు. మా పార్టీకి అభ్యర్థులు కరవయ్యారు అని సంచలన కామెంట్ చేశారు. అతనిపై ఇప్పటి వరకు పార్టీ క్రమశిక్షణా చర్యలు తీసుకోలేదు. గతంలో ఇంద్ర సేనారెడ్డి చేరికల కమిటీలో ఉండి చేరికలను ప్రోత్సహించారు. ప్రస్తుతం హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ చేరికల కమిటీకి సారథ్యం వహిస్తున్నారు. గమ్మత్తు అయిన విషయం ఏమిటంటే చేరికల కమిటీ చైర్మన్ హోదాలో ఆయన పొంగులేటి, జూపల్లిలకు ఆహ్వానం పలికారు. కవితను అరెస్ట్ చేయలేని మీ పార్టీ ప్రభుత్వం మేము చేరితే ప్రజలు మమ్మల్ని ఓడగట్టడం ఖాయమన్నారు. మేమే కొత్త పార్టీ పెడుతున్నాం మీరే మా పార్టీలో చేరండి అని పొంగులేటి, జూపల్లిలు ఈటెలను ఆహ్వానించారు. చేసేదేమి లేక ఈటెల వెనుదిరిగిపోయారు. బిజెపిలో చేరికల కమిటీకి బదులు ఎగ్జిట్ కమిటీ పెట్టి బిజెపినుంచి బయటకు వెళ్లే వారిని కాపాడుకోవాలని రాజకీయ విశ్లేషకుడు ఒకరు వాఖ్యానించారు.

## చేప ప్రసాదం పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి



**హైదరాబాద్ :** నగరంలో చేప ప్రసాదం పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మృగశిర 9వ తేదీన వస్తుందని.. ఆరోజు ఉదయం నుంచే చేప ప్రసాదం ప్రారంభం అవుతుందని తెలిపారు. బత్తిన కుటుంబం 60 సంవత్సరాలుగా చేప ప్రసాదం పంపిణీ చేస్తోందని... చేప ప్రసాదానికి తెలంగాణ నుంచే కాకుండా దేశ వ్యాప్తంగా లక్షలాధిగా వస్తున్నారన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. హరినాథ్ గౌడ్ కుటుంబం ఈ చేప ప్రసాదాన్ని వేస్తున్నారని అన్నారు. జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, పోలీస్ డిపార్ట్‌మెంట్ సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు వారి సేవ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 స్టాల్ లు ఏర్పాటు చేశామని.. సీసీ కెమెరాలు, ఫైర్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 250 మంది బత్తిని కుటుంబ సభ్యులు, వాలంటీర్‌లు పని చేస్తున్నారన్నారు. 3 సంవత్సరాలుగా కరోనాతో ఈ కార్యక్రమం జరగలేదన్నారు. చేప ప్రసాదంతో పాటు ఇంటికి తీసుకెళ్లాడానికి కార్తీ కౌంటర్లు కూడా పెంచినట్లు చెప్పారు. గోషామహల్ ప్రజలు సహకరించాలని కోరారు. ఆర్టీసీ బస్సులు, మెట్రో సర్వీసులు, నాంపల్లి నుంచి రైల్వే సర్వీసులు అందుబాటులో ఉంటాయని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.

## రూ. లక్ష ఆర్థిక సాయం అందించే ప్రక్రియ మొదలు

**– జూన్ 9న మంచిర్యాల జిల్లాలో లాంఛనంగా ప్రారంభించనున్నసీఎం కేసీఆర్**

**హైదరాబాద్ :** తాజాగా రాష్ట్ర ప్రభుత్వం మరో విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. విశ్వబ్రాహ్మణ, నాయీ బ్రాహ్మణ, రజక, కుమ్మరి, మేదరి వంటి కులవృత్తులు, చేతివృత్తులనే నమ్ముకొని జీవిస్తున్న వారికి రూ.లక్ష వరకు ఆర్థిక సాయం అందించాలని గత నెలలో జరిగిన కేబినెట్‌లో నిర్ణయించింది. ఇందుకు విధివిధానాలను వేగంగా రూపొందించి, లబ్ధిదారులను ఎంపిక చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో వెనుకబడిన వర్గాల కులవృత్తులు, చేతివృత్తులకు రూ. లక్ష ఆర్థిక సాయం అందించే ప్రక్రియ మొదలైంది. ఇందుకోసం రూపొందించిన వెబ్‌సైట్‌ను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. వెబ్‌సైట్ ద్వారా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఫోటో, ఆధార్, కుల ధృవీకరణ పత్రం సహా 38 కాలమ్‌లతో సరళమైన అప్లికేషన్‌ను రూపొందించారు. ఈ వెబ్‌సైట్ ద్వారా తక్షణమే దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. కులవృత్తి, చేతివృత్తులకు సంబందించిన పనిముట్లు, ముడిసరకు కొనుగోలుకు ఈ ఆర్థిక సాయం అందించనున్నారు. ఈ కార్యక్రమాన్ని జూన్ 9వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ మంచిర్యాల జిల్లాలో లాంఛనంగా ప్రారంభించనున్నారు. అదే రోజు అన్ని నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలచే లబ్దిదారులకు రూ. లక్ష పంపిణీ చేయనున్నారు.

## మద్యం మత్తులో ఆత్మహత్య

**బాలానగర్** మద్యం మత్తులో ఫ్లై ఓవర్ పై నుండి దూకి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల భూక్యా అశోక్ అనే వ్యక్తి వెల్డింగ్ షాపులో కార్మికుడిగా పని చేస్తున్నాడు. రేష్మా బేగంను అనే మహిళను ప్రేమ వివాహం చేసుకొని, కోమటి బస్తీలో నివసిస్తున్నాడు.

ప్రతి రోజు మద్యం సేవించి భార్యను కొడుతూ, మద్య మత్తులో తాను ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించటమే కాకుండా, గతంలో రెండు సార్లు బ్లేడుతో కోసుకొని ఆత్మహత్యకు యత్నించాడు. ఈ రోజు ఉదయం మద్యం సేవించి భార్యను కొట్టి, ఆత్మహత్య చేసుకుంటానని ఇంటిలో నుండి వెళ్ళిపోయాడు. అశోక్ మధ్యాహ్నం సమయంలో బాలానగర్ ఫ్లై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..కారు దగ్ధం



**యాదాద్రి** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి (మం) వెంకటాపురం వద్ద రోడ్డుప్రమాదం జరిగింది.టీవీఎస్ ఎక్సల్ వాహనాన్ని ఓ కారు బలంగా ఢీకొట్టింది.ప్రమాదంలో టూ వీలర్ పై ఉన్న వ్యక్తి స్పాట్ లోనే చనిపోగా,ప్రమాద తీవ్రతకు కారు పూర్తిగా దగ్ధమైంది.కారులో నుంచి ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## మహిళ నగ్న శరీరంపై బొమ్మలు వేయడాన్ని అశ్లీలంగా భావించరాదు

**– రెహానా ఫాతిమాపై పోక్సో కేసును కొట్టివేసిన కేరళ హై కోర్టు**

**కొచ్చి జూన్ 6 :** మహిళా హక్కుల కార్యకర్త రెహానా ఫాతిమాపై నమోదు అయిన పోక్సో కేసును కేరళ హై కోర్టు కొట్టిపారేసింది. మహిళ నగ్న శరీరంపై బొమ్మలు వేయడాన్ని అన్ని సందర్భాల్లో అశ్లీలంగా, లైంగికమైందిగా భావించరాదు అని కోర్టు తెలిపింది. తమ శరీరంపై మహిళలకు ఉన్న స్వేచ్ఛా హక్కును విభేదించలేమని కోర్టు తెలిపింది. పోక్సోతో పాటు జువెనైల్ జస్టిస్, ఐటీ చట్టాల కింద ఫాతిమాపై గతంలో ఓ కేసు నమోదు అయ్యింది. అర్ధనగ్నంగా ఉన్న ఆమె తన పిల్లలతో శరీరంపై పేయింటింగ్ వేయించుకున్నది. అయితే ఆ ఘటనకు చెందిన వీడియో వైరల్ అయ్యింది. దానిపై నమోదు అయిన కేసులో కేరళ కోర్టు తీర్పునిచ్చింది. ఈ కేసులో జస్టిస్ కౌసర్ ఎడప్పగత్ తీర్పుని ఇస్తూ .. 33 ఏళ్ల సామాజిక కార్యకర్త ఫాతిమా తన లైంగిక తృప్తిని తీర్చుకునేందుకు తన పిల్లలను వాడుకున్నట్లు నిర్ధారించలేమని అన్నారు. తన శరీరాన్ని కేవలం కాన్వాస్ తరహాలో వాడుకునేందుకు తన పిల్లలకు అవకాశం ఇచ్చినట్లు కోర్టు తెలిపింది. తన శరీరాన్ని తనకు నచ్చినట్టు వాడుకునే స్వేచ్ఛ మహిళకు ఉందని, అది ప్రాథమిక సమానత్వ హక్కు అవుతుందని, తన ప్రైవసీకి సంబంధించిన అంశమని కోర్టు చెప్పింది. శరీర స్వేచ్ఛ అనేక రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కిందకు వస్తుందని కోర్టు తెలిపింది. పేయింటింగ్ కోసం తన శరీర పైభాగాన్ని ఫాతిమా తన వీడియోలో చూపించిందని, ఇది అశ్లీలం అవుతుందని ఈ కేసులో ప్రాసిక్యూషన్ వాదించింది. ఆ వాదనను జడ్జి కొట్టేశారు. నగ్నత్వం, అశ్లీలం ఎప్పుడూ ఒక్కటి కాదు అని, నగ్నత్వాన్ని అశ్లీలంగా భావించడం సరికాదు అని అన్నారు. దాన్ని అసభ్యంగా, అనైతికంగా చూడరాదు అని కోర్టు తెలిపింది. ఒకప్పుడు కేరళకు చెందిన దిగువ జాతి స్త్రీలు తమ యదలపై వస్త్రాన్ని కప్పుకునేందుకు పోరాటం చేయాల్సి వచ్చిందని, ఎన్నో ఆలయాల్లో సెమీ న్యూడ్ విగ్రహాలను మనం చూడవచ్చు అని, అలాంటి ప్రదేశాలను మనం పవిత్రమైనవిగా భావిస్తున్నామని కోర్టు తెలిపింది.

## కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం..

# ఐదుగురు మృతి

**– మృతులు నంద్యాల జిల్లా వాసులు**

**బెంగళూరు** కర్ణాటక రాష్ట్రం యదగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తుఫాన్ వాహనం ప్రమాదానికి గురయింది. మంగళవారం తెల్లవారుజామున ఘటన జరిగింది. ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా పదమూడు మందికి గాయాలయ్యాయి. గుల్బర్గాలోని దర్గాకు దైవదర్శనం కోసం వెళుతుండగా ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను గుల్బర్గా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులు నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు, వెలుగోడు ప్రాంతాలకు చెందిన మునీర్ (40), నయామత్ (40), రమీజా బేగం (50),ముద్దత్ షీర్ (12), సుమ్మి (13)లు గా గుర్తించారు.

## గూడూరు పట్టణంలో ముమ్మరంగా వాహనాలు తనిఖీలు

**గూడూరు** గూడూరు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ లో భాగంగా ఒన్ టౌన్ సీఐ అజరత్ బాబు మంగళవారం ఉదయం వాహనాలు ను తనిఖీ చేసారు. వాహనా దారుల వద్ద వాహనాలు కు సంబంధించిన పత్రాలు ను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహన దారుల వద్దా తప్పనసరిగా వాహన ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూసన్ సర్టివ్ కెట్ , లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని తెలపరు ,ముఖ్యంగా వాహనాలు నడిపేవాళ్ళు హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు. కారు అయితే బెల్టు పెట్టుకొని డ్రైవ్ చేయాలన్నారు, పట్టణం లో బైక్ మీద త్రిబుల్ డ్రైవింగ్ వాహనాలు కు జరిమానా విధిస్తామని హెచ్చరించారు.,

## శ్రీవారి సుప్రభాత సేవలో ప్రభాస్

**తిరుమల** తిరుమల శ్రీవారిని ప్రముఖ సినీహీరో ప్రభాస్ దర్శించుకున్నారు.. ఈరోజు వేకువజామున సాంప్రదాయ దుస్తులు ధరించిన ప్రభాస్ వైకుంఠం-1 గుండా ఆలయ ప్రవేశం చేసారు.. .. సుప్రభాత సేవలో పాల్గొని శ్రీ వేంకటేశ్వర వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు పొందారు ప్రభాస్.. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.. మధ్యాహ్నం మూడు గంటల వరకూ ప్రభాస్ తిరుమలలోనే బస చేసి, ఆ తర్వాత తిరుపతిలోని తారకరామ స్టేడియంలో జరిగే ఆదిపురుష్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు హాజరు కానున్నారు.. తిరుమలలో ప్రభాస్ ఉన్నారని సమాచారం తెలుసుకున్న అభిమానులు పెద్ద ఎత్తున తిరుమలకు చేరుకున్నారు.. ప్రభాస్ తో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు..

## సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా లబ్ధిదారుని ఖాతాలకే ప్రభుత్వ పథకాలు

**అముదాలవలస** పొందూరు మండలంలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల ముందుకు పాలన తీసుకొచ్చి సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుని ఖాతాలో జమ చేస్తూ ప్రజా రంజక పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ఎల్లవేళలా అండగా నిలబడాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు.పొందూరు మండలం లైదాం సచివాలయం పరిధిలోని కొల్లి పేట, లైదాం కాలనీ గ్రామాలలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రతి గడపకు వెళ్లి ఈ నాలుగు సంవత్సరాలలో లబ్ధిదారులకందిన లబ్ధిని వివరిస్తూ సమస్యలు తెలుసుకుంటూ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు, పి ఎ సి ఎస్ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి,మండల టౌన్ పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, గాడు నాగరాజు, వైస్ ఎంపీపీ వండన వెంకటరావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కిల్లాన సూర్యారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బడాన సునిల్, మండల సచివాలయాల కోఆర్డినేటర్ బాడన కృష్ణ స్థానిక నాయకులు గొర్ల జమ్మి నాయుడు,మీసాల రామి నాయుడు,కొల్లి శ్రీను మరియు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు

# సర్కారు బడికే సై

**– కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు.....**

**– ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య....ఊరురా బడిబాట**

**తాండూర్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం కాసిపేట పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్తూ ప్రతి ఒక్క విద్యార్థికి ప్రభుత్వ పాఠశాలకు రావాలని ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన ,రుచికరమైన మధ్యాహ్న భోజనం, రెండు చేతుల స్కూల్ యూనిఫాం ,ఉచిత పాఠ్య పుస్తకాలు, పద్ధతిలో నాణ్యమైన విద్య బోధన ఆదరించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలు ఇప్పుడు మరింత అభివృద్ధి చెందుతున్నాయని, తల్లిదండ్రులపై ఫీజుల భారం లేకుండా ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తున్నామని పిల్లలకు తల్లిదండ్రులకు అవగహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ద్వారకాపూర్ సర్పంచ్ మాసాడి శారదా,పాఠశాల ఉపాధ్యాయులు పున్నం చంద్, పద్మ,రాజలక్ష్మి, నళిని, తదితురులు పాల్గొన్నారు.

## సీ. ఎం. ఆర్. ఎఫ్ చెక్కు అందజేత..!

**కమాన్ పూర్ :** కమాన్ పూర్‌మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన ఆబ్బెంగుల కొమురయ్య కు మంగళవారం రూ, 60 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును బీ. ఆర్. ఎస్ నాయకులు అందజేశారు. ఆబ్బెంగుల కొమురయ్య అనారోగ్యంతో ప్రయివేట్ ఆసుపత్రి లో చికిత్స చేయించుకున్నాడు. తమది పేద కుటుంబమని ముఖ్యమంత్రి సహాయనిది నుండి ఆర్థిక సహాయం ఇప్పించాలని జడ్పి చైర్మన్ పుట్ట మధు కు విన్నవించాడు. జడ్పి చైర్మన్ పుట్ట మధు సిఫారస్ మేరకు సీ. ఎం. సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం మంజూరు చేయడం జరిగిందని బీ. ఆర్. ఎస్ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీ. ఆర్. ఎస్ మండల అధ్యక్షులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ బొల్లపెల్లి శంకర్ గౌడ్, వార్డు సభ్యులు బండ రాజలింగు, బీ. ఆర్. ఎస్ యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పోలుదాసరి వినోద్, నాయకులు రాచకొండ రవి, ఎలాబోయిన రామ్మూర్తి, దండే కిషన్, గోడిసేల స్వామి, సాన సురేష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం




ప్రతి ఏడాది జూన్ 07న ప్రపంచ ఆహార భద్రత దినోత్సవాన్ని జరుపుకుంటారు. మొట్టమొదటి సారిగా 2019లో ఈ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. "ది ఫుచర్ ఆఫ్ ఫుడ్ సేఫ్టీ" అనే నినాదంతో జెనీవాలోని అడిస్ అబాబా కాన్ఫరెన్స్‌లో ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలంటూ పిలుపునిచ్చారు. ప్రజల్లో ఆహారభద్రత పై మరింత అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ ఏడాది కూడా ఈ దినోత్సవాన్ని సరకొత్త థీమ్‌తో ఘనంగా నిర్వహించనున్నారు.వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ సహకారంతో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తుంది.."ఆహార భద్రత ప్రతి ఒక్కరి వ్యాపారం" అనే థీమ్‌గా తీసుకుని ప్రచార కార్యక్రమాలు చేపట్టడమే కాక ఆహార భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడం దాని కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి తెలియజేయడమే ఈ దినోత్సవం ముఖ్యోద్దేశం. ప్రైవేట్ రంగం, పౌర సమాజం, యూఎన్ సంస్థలు, ప్రజలు దీని కోసం పలు చర్యలు తీసుకునేలా ప్రోత్సహిస్తోంది.ఆహార భద్రత అనేది ప్రభుత్వాలు, ఉత్పత్తిదారులు, వినియోగదారులు మధ్య భాగస్వామ్య బాధ్యత. అంతేకాదు మనం తీసుకునే ఆహారం సురక్షితమైనదేనా అని నిర్ధారించడంలో రైతు నుంచి కూలి వరకు ప్రతి ఒక్కరి పాత్ర ఉంది. ఆహార భద్రత కోసం తగు చర్యలు తీసుకునేలా ప్రపంచ దేశాలను ప్రోత్సహించడం, ఆహార కొరత సమస్య ఉత్పన్నం కాకుండా చూడడం, ప్రజలు రకరకాల వ్యాధులను ఎదుర్కోనేలా వారికి పౌష్టికరమైన ఆహారం అందుబాటులో ఉండేలా చేయడం వంటివి తమ ప్రధాన ఎజెండాగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పేర్కొంది.

# రాయలసీమపై సైకిల్ గురి

**తిరుపతి :** ఏపీలో ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం దూకుడుగా వ్యవహరిస్తోంది. ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా ఇటీవల మహానాడు రెండో రోజు టీడీపీ మినీ మేనిఫెస్టో ప్రకటించింది. అందులో 6 కీలక హామీలు ఉండగా, దసరా సమయానికి వచ్చే ఎన్నికలకు పూర్తి స్థాయి మేనిఫెస్టోను పార్టీ అధినేత చంద్రబాబు ప్రజల ముందుకు తీసుకురానున్నారు. మరోవైపు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. రాయలసీమలో పాదయాత్ర పూర్తి కావస్తున్న సందర్భంగా నారా లోకేశ్ సీమ మొత్తానికి 3 కీలక హామీలను ప్రకటించనున్నారని తెలుస్తోంది. సీమకు చెందిన టీడీపీ నేతలతో చర్చించి చంద్రబాబు ఈ విషయాలను ఖరారు చేశారని సమాచారం.టీడీపీ మిషన్ రాయలసీమ పేరుతో నారా లోకేష్ త్వరలోనే సీమ ప్రజలకుగానూ మూడు హామీలు ఇవ్వనున్నారని తెలుస్తోంది. మిషన్ రాయలసీమ ప్రణాళికలో భాగంగా అన్నదాత ఆదాయం రెండింతలు చేయడం, నీటి వినియోగం ప్రతీ ఒక్కరి హక్కు, రాయలసీమను యువతకు ఉపాధి కేంద్రంగా మార్చుతామని యువగళం పాదయాత్రలో లోకేష్ ప్రకటించనున్నారని సమాచారం. కడప మునిసిపల్ కార్పొరేషన్ లో రాజ రాజేశ్వరి కళ్యాణ మండపం వేదికగా జరగనున్న కార్యక్రమంలో లోకేష్ ఈ 3 హామీలపై ప్రకటన చేసే అవకాశం ఉంది. ఈ ప్రకటన వచ్చే వరకు ఇందులో ఏమైనా మార్పులు చేసే దిశగా పార్టీ కీలక నేతలు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో కమలాపురం నేతలు తెలుగుదేశం పార్టీలో చేరారు. చెన్నముక్కపల్లి విడిది కేంద్రంలో కమలాపురం నియోజకవర్గం తప్పెట్ల గ్రామానికి చెందిన సర్పంచ్ గడికోట శాంతి, భర్త సుధాకర్ రెడ్డి, గండిరెడ్డిపల్లికి చెందిన మాజీ సర్పంచులు.. గాలి ప్రసాద్ రెడ్డి, దర్శన్ రెడ్డి, మిట్టపల్లికి చెందిన మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, గోనుమాకపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ శేఖర్ రెడ్డి, అంబవరం మాజీ ఎంపీటీసీ ముంతా జానయ్య, సీనియర్ నేతలు రామసుబ్బారెడ్డి, నాగేంద్ర రెడ్డి, దళిత నేతలు కొప్పుల జగన్, అనిల్, చంటితో పాటు పలువురు దళిత యువకులు సోమవారం లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు యువ నేత లోకేష్.ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో కమలాపురంలో గెలుపేలక్ష్యంగా టీడీపీ కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. రాక్షసపాలనను అంతమొందిస్తేనే కడప జిల్లా వాసులకు స్వేచ్ఛ కలుగుతుందన్నారు. సీఎం సొంత జిల్లాలోనే ప్రజల్లో తీవ్రస్థాయిలో అసంతృప్తి ఉందని, కడప జిల్లాలోనూ జగన్ పనైపోయిందని లోకేష్ వ్యాఖ్యానించారు. సీఎం జగన్ ను నమ్ముకున్నవారే వైసీపీ నుండి బయటకు వస్తున్నారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ జగన్ కు కడప జిల్లాలో ఎదురుగాలి వీచిందని గుర్తుచేశారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన వారు లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. మిట్టపల్లికి చెందిన 20 కుటుంబాలు, గంగిరెడ్డిపల్లికి చెందిన 30 కుటుంబాలు, గోనుమాకులపల్లికి చెందిన 30 కుటుంబాలు, అలిదిన, పాయసంపల్లి, పడదుర్తి, చడిపిరాళ్లకు చెందిన ఎస్సీలు, ఎస్ఆర్ నగర్, జెబి నగర్ కాలనీ, ఉప్పర్పల్లికి చెందిన 40 కుటుంబాలు, తోలగంగనపల్లికి చెందిన 8 కుటుంబాల వారితో పాటు పలువురు టీడీపీలో చేరారు.

## ఏపీకి బీజేపీ జాతీయ నేతలు

**విశాఖపట్టణం :** కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆంధ్రప్రదేశ్ పర్యటన వాయిదా పడింది. ఈ విషయాన్ని బీజేపీ ఏపీ అధ్యక్షుడు సోము వీర్రాజు వెల్లడించారు. తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అమిత్ షా జూన్ 8న విశాఖకు రావాల్సి ఉంది. అయితే అమిత్ షా పర్యటన జూన్ 11వ తేదీకి వాయిదా పడిందని సోము వీర్రాజు తెలిపారు. దాంతో 11వ తేదీన విశాఖలో జరగనున్న అమిత్ షా బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల టీడీపీ అధినేత చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో అమిత్ షా, జేపీ నడ్డాలతో భేటీ కావడంతో ఈ బీజేపీ నేతల ఏపీ పర్యటనపై ఉత్కంఠ నెలకొంది.ప్రధాని నరేంద్రమోదీ 9 ఏళ్ల పాలనపై నెల రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాల్లో భాగంగా బీజేపీ అగ్రనేతలు ఏపీలో పర్యటించనున్నారు. మొదట హోంమంత్రి అమిత్ షా, తరువాత బీజేపీ అధ్యక్షుడు నడ్డా చెరో బహిరంగసభలో ప్రసంగించేలా ప్లాన్ చేసింది బీజేపీ. అయితే ఈ నెల 8వ తేదీన విశాఖపట్నం రావాల్సిన అమిత్ షా పర్యటన 11కు వాయిదా పడింది. మోదీ ప్రభుత్వం సాధించిన తొమ్మిదేళ్ల విజయాలపై బహిరంగసభ ఏర్పాటు చేస్తోంది ఏపీ బీజేపీ. ఈ సభలో అమిత్ షా ప్రసంగించనున్నారు. అంతకు ఒకరోజు ముందే, జూన్ 10వ తేదీన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తిరుపతికి రానున్నారు. తిరుపతిలో పార్టీ నేతలు ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగించనున్నారు. ఆంధ్రప్రదేశ్ బీజేపీ పై దృష్టి పెట్టాలని బీజేపీ అగ్రనేతలు నిర్ణయించుకున్నారని అందుకే ఇద్దరు అగ్రనేతలు మూడు రోజులలో ఏపీలో పర్యటించాలని భావిస్తున్నారు. బీజేపీ అగ్రనాయకత్వం తెలంగాణ విషయంలో చాలా సమావేశాలు నిర్వహిస్తోంది కానీ.. ఇంకా ఏపీ విషయంలో మాత్రం పూర్తి స్థాయిలో వ్యూహాలు ఖరారు చేయడం లేదు. ఎన్నికలు ముంచుకు వస్తున్న సమయంలో బీజేపీతో పొత్తుల కోసం రెండు ప్రధాన ప్రాంతీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయన్న ప్రచారం జరుగుతోంది. అంతా ఢిల్లీ స్థాయిలో ఏదో జరుగుతోందని చెబుతున్నారు కానీ రాష్ట్ర నేతలకు పెద్దగా సమాచారం ఉండటం లేదు. పొత్తుల విషయంలో హైకమాండ్ దే తుది నిర్ణయమని.. వారు ఏం చెబితే దాన్ని పాటిస్తామని రాష్ట్ర నేతలు అంటున్నారు. ఇప్పటికే తాము జనసేనతో మాత్రమే ఉన్నామంటున్నారు. ఏపీ బీజేపీ నేతలు పార్టీని బలోపేతం చేసుకునేందుకు శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నారు. హైకమాండ్ నిర్దేశించిన కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తున్నారు. గతంలో ఆరేడు వేల స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు నిర్వహించిన బీజేపీ.. ఇటీవల ప్రజా చార్జిషీట్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పెద్ద ఎత్తున బీజేపీ ప్రభుత్వ విజయాలను కూడా ప్రచారం చేశారు. తాజాగా .. కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టి 9 ఏళ్లయిన సందర్భంగా నవ వసంతాలు - నవ కుసుమాల పేరిట తొమ్మిది విజయాలను భారీ స్థాయిలో ప్రచారం చేయాలని నిర్ణయించుకున్నారు. ఏపీ బీజేపీ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి నేతృత్వంలో గత నెల 30 వతేదీ నుంచి ఈ ప్రచారం ప్రారంభమయింది.

# ఏపీలో విద్యుత్ చార్జీల బాదుడు

**విజయవాడ :** ఏపీలో వినియోగదారులపై మళ్లీ విద్యుత్ ఛార్జీల భారం పడింది. కొత్త నిబంధనలతో యూనిట్‌పై 40పైసల చొప్పున వసూలు చేసేందుకు రంగం సిద్ధమైంది. దీంతో సామాన్యులకు కరెంటు వినియోగం షాక్ కొడుతోంది. విద్యుత్ రంగ సంస్కరణలతో విద్యుత్ వినియోగం భారం నానాటికి పెరిగిపోతోంది. ఇప్పటికే ట్రూ అప్ ఛార్జీల పేరుతో నష్టాలను జనం నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్న విద్యుత్ పంపిణీ సంస్థలు తాజాగా మరో గుట్టు చప్పుడు కాకుండా జనంపై మరో భారాన్ని మోపాయి.దాదాపు 15 నెలల కాలంలోనే రకరకాల పేర్లతో మూడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన ప్రభుత్వం నాల్గవ సారి కూడా కొత్త భారం మోపింది. కేంద్ర ప్రభుత్వం తాజా ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం నెలనెలా ట్రూఅప్ విధానాన్ని మే నుంచి అమల్లోకి తీసుకొచ్చింది.విద్యుత్ నియంత్రణ మండలి అనుమతి లేకుండానే డిస్కమ్‌లు నేరుగా వినియోగదారులపై భారాలు మోపొచ్చని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలకు ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపడంతో ఛార్జీల వసూళ్లు మొదలయ్యాయి. ఇందులో భాగంగానే ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో యూనిట్‌కు 40 పైసలు చొప్పున కొత్త భారాన్ని వినియోగదారులపై డిస్కమ్‌లు వసూలు చేస్తున్నాయి.కొత్తగా కలిసిన ఛార్జీలతో మే నెలలో వినియోగదారులకు అధిక బిల్లులు వచ్చాయి. ఇప్పటికే విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రజలపై రెండుసార్లు రూ.5,983 కోట్ల భారం మోపాయి. ట్రూ అప్ పేరుతో రూ.2,900 కోట్లను 2022 ఆగస్టు నుంచి వసూలు చేస్తున్నారు. ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి రూ.3,083 కోట్లను వసూలు చేస్తున్నారు.ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చిన ఇంధన సర్దుబాటు ఛార్జీలతో నెలకు రూ.280 కోట్లు, ఏడాదికి సుమారు రూ.3 వేలకోట్ల భారం ప్రజలపై పడనుంది. దీంతో వినియోగదారుడు నెలనెల వాడిన విద్యుత్‌తో పాటు ట్రూఅప్, ఇంధన సర్దుబాటు ఛార్జీలకు 15 శాతం అదనంగా చెల్లించాల్సి వస్తోంది.ఓ వినియోగదారుడు నెలకు 489 యూనిట్ల విద్యుత్ వాడితే ఎలక్ట్రిసిటీ స్లాబుల ప్రకారం వినియోగదారునికి బిల్లు రూ.3416 అవుతుంది. దీనికి ఫిక్స్‌డ్, కస్టమర్ ఛార్జీలు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ, సర్‌ఛార్జీలు కలిపితే రూ.3575 అవుతుంది. ఈ బిల్లుకు ట్రూఅప్ రూ.55.70, పాత ఇంధన సర్దుబాటు ఛార్జీలు రూ.79.20, కొత్త ఇంధన సర్దుబాటు ఛార్జీలు రూ.213.60 కలుపుకుని రూ.3924 బిల్లు వచ్చింది.రాష్ట్రంలో 1.90 కోట్ల మంది విద్యుత్ వినియోగదారులు ఉన్నారు. మే నెలలో రాష్ట్రంలో సుమారు 7 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరిగింది. మే నెలలో వాడిన విద్యుత్‌కుఅదనంగా యూనిట్‌కు40 పైసలు చొప్పున డిస్కమ్‌లు వసూలు చేయడంతో సుమారు రూ.280 కోట్ల భారం పడనుంది. ఇప్పటికే 100 యూనిట్లకు ఎపిఎస్‌పిడిసిఎల్ వినియోగదారులు రూ.43, ఇపిడిసిఎల్ వినియోగదారులు రూ.26, సిపిడిసిఎల్ వినియోగదారులు రూ.42 చొప్పున చెల్లిస్తున్నారు.ఇప్పుడు కొత్త ఛార్జీలతో ఎస్‌పిడిసిఎల్ వినియోగదారులు 100 యూనిట్లకురూ.83, ఇపిడిసిఎల్ పరిధిలో వినియోగదారులు రూ.66, సిపిడిసిఎల్ వినియోగదారులు రూ.82 చొప్పున చెల్లించాలి. ఈ ఛార్జీలు మొదటి త్రైమాసికం వరకు మాత్రమే. ఆ తర్వాత మళ్లీ మారిపోతాయి. మూడు, నాల్గవ త్రైమాసికాల్లో ఇవి మారతాయి. రెండో త్రైమాసికంలో ఎస్‌పిడిసిఎల్ వినియోగదారులు రూ.126, ఇపిడిసిఎల్ రూ.110, సిపిడిసిఎల్ రూ.125 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. నెలనెలా ట్రూఅప్ విధానంతో ఏడాది చివరిలో కూడా మరోసారి డిస్కమ్‌లు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి మరోసారి ప్రతిపాదనలు పంపే అవకాశం ఉంది.

# మీరే నా బలం.. బలగం

ఉండే కేసరి సముద్రం ఈరోజు పర్యాటక ప్రాంతంగా మారిందంటే తెలంగాణ ప్రభుత్వం సాధించిన ఘనతేనని చెప్పుకొచ్చారు. “వలసలతో వలవల విలపించు కరువు జిల్లా పెండింగ్ ప్రాజెక్టులన్నీ వడివడిగా పూర్తి చేసి చెరువులన్నీ నింపి పన్నీటి జలకమాడి పాలమూరు తల్లి పచ్చపైట కప్పుకున్నది” అంటూ తాను రాసిన పాటను ఆలపించారు కేసీఆర్. వలస వెళ్లిన వాళ్లంతా తిరిగి వచ్చారని.. ఇప్పుడు పని కోసం ఇతర రాష్ట్రాలవాళ్లు వలస వస్తున్నారంటే అదే తెలంగాణ అభివృద్ధి అని చెప్పుకొచ్చారు. ఇతర రాష్ట్రాలకు వెళ్తే.. తమకు కూడా తెలంగాణ మోడల్ కావాలని కోరుతున్నట్టు పేర్కొన్నారు కేసీఆర్. తెలంగాణ ప్రజలే నా బలం నా బలగం అంటూ చెప్పుకొచ్చారు. దేశ రాజకీయాల్లోకి వెళ్లాలా అన్నప్పుడు పొమ్మని ధైర్యం ఇచ్చారని గుర్తు చేసుకున్నారు.తెలంగాణ మోడల్ మాకు కావాలని దేశమంతా కోరుతున్నారని సీఎం కేసీఆర్ అన్నారు. అనేక సభల్లో దేశ రమ్మంటుంది.. పోవాల్నా అంటే పో బిడ్డా మేం ఆశీర్వదిస్తాం అని మీరంతా చెప్పారు. తెలంగాణ ప్రజలే నా బలగం, నా బంధువులు మీ ధైర్యంతోనే నిర్ణయాలు తీసుకొని ముందుకు పోతున్నాను అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ చిమ్మ చీకటి అయితదని నాడు ఆంధ్రా నాయకులు శాపం పెట్టారని కేసీఆర్ గుర్తు చేశారు. ఇవాళ తెలంగాణ వెలుగుజిలుగులతో మెరిసిపోతోందన్నారు. దేశంలో ఎక్కడా కూడా ఇంత మంచిగా కరెంట్ లేదు. గిరిజనులకు పోడు భూములు పంచుకుంటున్నాం. పాలమూరు ఎత్తిపోతల పథకం కింద నార్లాపూర్, ఏదుల, వట్టెం, కరివెన, ఉద్దండపూర్ రిజర్వాయర్లు నిండాయంటే పాలమూరు బంగారు తునక అవుతుంది. బ్రహ్మాండమైన పంటలు పండిస్తారు. వీటిని పూర్తి చేసి పాలమూరుకు వంద శాతం నీళ్లు ఇస్తాం. మళ్లీ ఒక్కసారి మిమ్మల్ని అడుగుతున్నాను. ధరణి పోర్టల్ ఉండాల్నా.? తీసేద్దామా.? ధరణిని తప్పకుండా ఉంచుదాం. ఎవడైతే బంగాళాఖాతంలో వేద్దాం అన్నాడో వాన్నే బంగాళాఖాతంలో వేద్దాం. ముందుకు పోదాం. ధరణిలో సమస్యలు ఉంటే అధికారులకు, ఎమ్మెల్యేలకు చెప్పండి. మంత్రులకు చెప్పండి నిమిషాల మీద పరిష్కారం చేస్తారన్నారు సీఎం కేసీఆర్.ఇక, గృహలక్ష్మి కింద నియోజకవర్గానికి 3 వేల ఇళ్లు మంజూరు చేస్తున్నామని కేసీఆర్ తెలిపారు. మహబూబ్‌నగర్ ఎంపీగా ఉండి తెలంగాణ సాధించాను కాబట్టి అన్ని నియోజకవర్గాలకు 4 వేల ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు. వృత్తిపని వారు ఉన్నారు.. బీసీ కులాల్లో ఉన్నవారిని ఆదుకోవడానికి కుటుంబానికి లక్ష సాయం చేస్తున్నామని సీఎం తెలిపారు. జూన్ 9 నుంచి ప్రారంభించబోతున్నామన్నారు. ఈ విధంగా మానవీయ పాలన కొనసాగిస్తున్నామని సీఎం కేసీఆర్ వివరించారు. కులం లేదు జాతి లేదు. అందరూ మనవాళ్లే. అందరూ చల్లగా బతకాలి. ఈ పథకాల గురించి ఒక్కడైనా ఆలోచించారా? అని ప్రశ్నించాచరు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా లక్షలాది మందికి ఉచితంగా అద్దాలు ఇస్తున్నాం. ఒంటరి మహిళలు ఉన్నారు వారి గురించి ఎవరైనా ఆలోచించారా.? బీడీ కార్మికులకు ఒక్కడైనా రూపాయి ఇచ్చారా.? ఇవన్నీ కూడా చాలా మేదోమథనం నుంచి వచ్చాయి. అద్భుతమైన మానవీయ కోణంలో పని చేస్తున్నాం. ఇది రైతులు, గిరిజనులు, దళితుల ప్రభుత్వం అని కేసీఆర్ చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ రాజ్యంలో దళారులదే భోజ్యం. పైరవీకారులదే రాజ్యం. మళ్లీ మనల్ని మింగేయడానికి చెబుతున్నారు. వారి మాటలు నమ్మొద్దు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇవాళ ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని అన్నారు. దరణి వద్దంటూ మళ్లీ రైతులను పోలీస్ స్టేషన్ల చుట్టూ కోర్టుల చుట్టూ తిప్పేలా కాంగ్రెస్ కుట్ర చేస్తోందన్నారు. నమ్మి అధికారమిస్తే పంటికి అంటకుండా మింగేయడానికి సిద్ధంగా ఉన్నారనీ కేసీఆర్ వ్యాఖ్యానించారు.

# రాజస్తాన్‌లో కాంగ్రెస్‌కు భారీ షాక్

ప్రకటించబోతున్నట్లు తెలుస్తోంది. ఇందుకు ముహూర్తం జూన్ 11గా నిర్ణయించినట్టు సమాచారం. గత ఎన్నికల సమయంలో రాజస్థాన్ కాంగ్రెస్ పీసీసీ చీఫ్‌గా ఉన్న సచిన్ పైలట్.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించారు. తనకు సీఎం పదవి దక్కుతుందని భారీగా ఆశలు పెట్టుకున్న సచిన్‌కు హైకమాండ్ మొండిచేయి చూపింది. అశోక్ గెహ్లాట్‌కు కట్టబెట్టడంతో అప్పటి నుంచి అంసతృప్తితో రగిలిపోతున్నారు. 2020లో తిరుగుబావుటా ఎగురువేసి తన వర్గం ఎమ్మెల్యేలు 17 మందితో క్యాంపు రాజకీయాలకు తెరతీశారు. కానీ, అధిష్ఠానం నచ్చజెప్పడంతో అలక వీడారు. అప్పటి నుంచి అశోక్ గెహ్లాట్, సచిన్ పైలట్ మధ్య ప్రచ్ఛన్న యుద్ధం సాగుతోంది. వీలుచిక్కినప్పుడల్లా సీఎంను టార్గెట్‌గా చేసుకుని విమర్శలు గుప్పిస్తున్నారు.ఇద్దరి మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఇటీవల సొంత ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాదయాత్ర సైతం చేసి వార్తల్లో నిలిచారు. ఈ నేపథ్యంలో అధిష్ఠానం ఇద్దర్నీ ఢిల్లీకి పిలిపించి సయోధ్య చేసి పంపింది. అంతా సర్దుకుంటుందని కాంగ్రెస్ ఊపిరి పీల్చుకునే లోపు సచిన్ పైలట్ బాంబు పేల్చేందుకు సిద్ధమయ్యారు. ఈ ఏడాది డిసెంబర్‌లో రాజస్థాన్ శాసనసభకు ఎన్నికలు జరుగనుండగా సచిన్ పైలట్ వ్యవహారం చర్చనీయాంశమవుతోంది. సీఎం పదవి కోసం ఇప్పటిదాకా ఆయన ప్రయత్నాలు ఫలించకపోవడంతో చివరకు కొత్త పార్టీ పెట్టుకోవాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఆయన పెట్టబోయే పార్టీ పేర్లు కూడా ఇవేనంటూ ప్రచారం ఊపందుకుంది. ‘ప్రోగ్రెసివ్ కాంగ్రెస్’ లేదా ‘రాజ్ జన సంఘర్ష పార్టీ’ అనే పేర్లను పరిశీలిస్తున్నారని, ఇప్పటికే ఈ పేర్లను ఈసీ వద్ద రిజిస్టర్ చేయించారని సమాచారం. ఇక, జూన్ 11న తన తండ్రి రాజేశ్ పైలట్ వర్ధంతి కావడంతో ఆ రోజునే పార్టీ పేరు ప్రకటించడం ఏ కారణం అని అంటున్నారు. ఏటా ఆ రోజు తన అభిమానులతో భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు సచిన్ పైలట్ నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగానే కొత్త పార్టీ ప్రకటించబోతున్నట్లు సచిన్ పైలట్ మద్దతుదారుల సమాచారం వస్తోంది.

# కాంగ్రెస్‌లోకి పొంగులేటి, జూపల్లి.?

ఛైర్మన్ ఈటల రాజేందర్ పలుమార్లు వారితో భేటీ అయ్యారు. కానీ ఆయన చర్చలు ఫలించలేదు.పొంగులేటి, జూపల్లిని కాంగ్రెస్ పార్టీలోకి తీసుకురావడంలో రాహుల్ గాంధీ టీమ్ సక్సెస్ అయినట్లు తెలుస్తోంది. అలాగే టీ కాంగ్రెస్ నేతల ప్రయత్నాలు కూడా విజయవంతమయ్యాయి. రాహుల్ గాంధీ అమెరికా నుంచి వచ్చిన తర్వాత ఖమ్మం బహిరంగ సభపై క్లారిటీ వచ్చే అవకాశముంది. ఈ సమావేశానికి రాహుల్ లేదా ప్రియాంక గాంధీ హాజరుకానున్నారు. ఈ సమావేశంలో భారీగా అనుచరులతో కలిసి పొంగులేటి, జూపల్లి కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. వీరిద్దరితో పాటు పలువురు ముఖ్య నేతలు కూడా కాంగ్రెస్‌లో చేరతారని తెలుస్తోంది.పొంగులేటి, జూపల్లికి కాంగ్రెస్ పలు కీలక హామీలు ఇచ్చినట్లు తెలుస్తోంది. వారిద్దరికి టికెట్లు ఫిక్స్ చేయడంతో పాటు అనుచరులకు కూడా టికెట్లలో ప్రాధాన్యత ఇస్తామని హామీ లభించినట్లు సమాచారం. అలాగే తమతో పాటు ఇతర పార్టీల నుంచి పలువురు కీలక నేతలను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకొచ్చే బాధ్యతలను వారిద్దరు తీసుకున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నారు. దీంతో ఇతర పార్టీల్లో అసంతృప్తిగా ఉన్న పలువురు కీలక నేతలను తమతో తీసుకొచ్చేందుకు వారిద్దరు సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ నేతల చేరికతో రాష్ట్రంలో కాంగ్రెస్ పుంజుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇతర పార్టీల్లోని అసంతృప్తి నేతలతో కూడా రాహుల్ టీమ్ మంతనాలు జరుపుతుంది. ఉత్తర తెలంగాణ, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నేతలపై కాంగ్రెస్ ఫోకస్ పెట్టినట్లు సమాచారం. అలాగే ప్రజాసంఘాలు, చిన్న పార్టీలతో చర్చలు జరుపుతోంది. అందరినీ ఒకేసారి పార్టీలో చేర్చుకోవడం ద్వారా పార్టీ పుంజుకోవడంతో పాటు పార్టీ అధికారంలోకి వస్తుందనే భరోసా క్యాడర్‌కు కూడా కలుగుతుందని టీ కాంగ్రెస్ భావిస్తోంది. కాగా కర్ణాటక ఫలితాల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ బలపడుతోంది. దీంతో చాలామంది నేతలు ఆ పార్టీ వైపు చూస్తున్నారు.

# కేసీఆర్ ఫ్యూజులు పీకడం ఖాయం

వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ అనుకూల, వ్యతిరేక గ్రూప్‌లు రెండే ఉంటాయని బీజేపీ – బీఆర్ఎస్ రెండు పార్టీల మధ్య మాత్రమే యుద్ధం జరుగుతుందని చెప్పారు. పోడుభూములకు పట్టాలిస్తానంటూ ఓట్ల కోసం కేసీఆర్ మళ్లీ నయవంచిత మాటలు చెబుతున్నారని ఫైరయ్యారు. “ఓట్లు వస్తేనే కేసీఆర్‌కి ప్రజలు, పథకాలు గుర్తుకువస్తాయి. దళితబంధు హుజురాబాద్‌లో 18 వేల కుటుంబాలకు ఇచ్చామని పేపర్‌లో రాయించుకున్నారు. రెండో ఇన్‌స్టాల్‌మెంట్ రాని కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. కేసీఆర్ ఇంకా నువ్వు ఉండేది 4 నెలలు మాత్రమే.. దళిత బిడ్డలను, గిరిజన బిడ్డలను వంచించకు. ఎవరికీ తెలివి లేదన్నట్లు కేసీఆర్ మాట్లాడుతారు. మోదీ గారు 3.5 కోట్ల ఇల్లు కట్టి పేద ప్రజలకు అంకితం చేశారు. మీరు ఎన్ని ఇచ్చారు

కట్టినవి కూడా బ్రోకర్లకు, బీఆర్ఎస్ నాయకులకు ఇచ్చుకుంటున్నారు.కేసీఆర్ నీకు దమ్ముంటే పోలీసులు లేకుండా ఊర్లకు రా నువ్వో, మెమో తేల్చుకుందాం. ఓటు వెయ్యకపోతే పెన్షన్ ఇవ్వకపోవటానికి ఇది నీ అబ్బ జాగీరు కాదు, నువ్వు ఓనర్ కాదు ప్రజల డబ్బుకు కాపలాదారుడివి మాత్రమే. వడ్లు కొనుగోళ్లు చెయ్యలేని నువ్వు. హర్యానా పంజాబ్ వెళ్ళి వారికి డబ్బులు ఇస్తున్నారు. ఎవడి సొమ్ము ఇది ఎవరికి ఇస్తున్నారు. కూట్లోరాయితియ్యలేని వాడు ఎట్లో రాయి తీయడానికి పోయినట్టు ఉంది. తెలంగాణ రైతుల్లారా మోసపోదామా ? గోస పడదామా ? దేశ చరిత్రలో ఏ పార్టీ కూడా 10 ఎకరాలు భూమి పార్టీ ఆఫీస్ కోసం తీసుకోలేదు.

కానీ కేసీఆర్ 11 ఎకరాల భూమిని, ఎకరా 70 కోట్ల ఉన్న భూమిని, రూ.3 కోట్లకు తీసుకున్నారు. దానిమీద కూడా ఎవరో ఒకరు కోర్టుకు పోతారు. తాత జాగీరు లాగా భూములు గుంజుకొనే అధికారం నీకు లేదు. అటుకులు బుక్కిన కేసీఆర్ పార్టీకి రూ.840 కోట్ల బ్యాంక్ బ్యాలన్స్ ఎలా వచ్చింది. మన డబ్బు కర్ణాటకకు, మహారాష్ట్రకు పోతుంది. ముచ్చర్ల ఫార్మా సిటీ కోసం కేసీఆర్ ప్రభుత్వం 19 వేల ఎకరాలు నిర్ధాక్షిణ్యంగా గుంజుకుంటుంది. దరఖాస్తులు, దండం పెట్టడాలు ఈ ప్రభుత్వానికి సరిపోవు. దిమ్మ తిరిగేలా ప్రజాసంగ్రామం సృష్టించాలి. దానికి నేను నాయకత్వం వహిస్తానని హామీ ఇస్తున్నా.” అని ఈటల రాజేందర్ అన్నారు.

# చిన్న సమస్యను పెద్ద విపత్తులా చూపే ప్రయత్నం

వివరించారు. అనంతరం పోలవరం పనులపై అధికారులతో సీఎం జగన్ సమీక్ష జరిపారు. ప్రాజెక్టు పనుల్లో సహజంగానే చిన్న, చిన్న సమస్యలు వస్తాయన్నారు. పోలవరం ప్రాజెక్టులో ఇలాంటి ఒక చిన్న సమస్యను విపత్తుగా చూపించే దౌర్భాగ్యమైన మీడియా రాష్ట్రంలో ఉందన్నారు.గత ప్రభుత్వం హయాంలో ఎగువ కాఫర్ డ్యాంలో ఖాళీలు వదిలేశారన్నారు సీఎం. ఈ ఖాళీల నుంచి వరదనీరు అతి వేగంతో ప్రవహించడం వల్ల ప్రాజెక్టు నిర్మాణాలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఈఎస్ఆర్ఎఫ్ డ్యాం నిర్మాణానికి కీలకమైన డయాఫ్రంవాల్ దారుణంగా దెబ్బతిందన్నారు. దీని వల్ల ప్రాజెక్టు ఆలస్యంకావడమే కాదు రూ.2వేల కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సి వచ్చిందన్నారు. ఈ విషయం ఆ మీడియాకు కనిపించలేదన్నారు. డయాఫ్రం వాల్‌ను వీలైనంత త్వరగా పూర్తిచేయాలన్నారు సీఎం. దెబ్బతిన్న డయాఫ్రం వాల్‌ను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఇది పూర్తైతే మెయిన్ డ్యాం పనులు చురుగ్గా కొనసాగడానికి అవకాశం ఉంటుందన్నారు. డిసెంబర్ కల్లా పనులు పూర్తిచేయడానికి కార్యాచరణతో ముందుకు వెళు_తున్నామన్నారు అధికారులు.పోలవరాన్ని మంచి టూరిస్ట్ స్పాట్‌గా తీర్చిదిద్దాలన్నారు. పోలవరం ప్రాజెక్టు ప్రాంతాన్ని అద్భుతమైన టూరిజ్మ ప్రాంతంగా తీర్చిదిద్దాలని.. పోలవరం వద్ద మంచి బ్రిడ్జిని నిర్మించాలన్నారు. పర్యాటకులు ఉండేందుకు మంచి సదుపాయాలతో ఇక్కడ హోటల్ ఏర్పాటు కూడా చర్యలు తీసుకోవాలని మరిన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటుతో మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నారు. ఏపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. రికార్డు సమయంలో స్పిల్ వే, స్పిల్ ఛానల్, ఎగువ కాఫర్ డ్యామ్ పూర్తి చేసింది. కాఫర్ డ్యామ్ ఎత్తు 44 మీటర్లకు పెంచారు. 31.5 మీటర్ల ఎత్తుతో దిగువ కాఫర్ డ్యామ్ పూర్తైంది. మరోవైపు పోలవరం తొలిదశకు కేంద్రం రూ.12,911 కోట్లు మంజూరు చేసింది. బిల్లుల చెల్లింపులో విధించిన పరిమితుల తొలగింపునకు అంగీకారం తెలిపింది. 2013–14 ధరలు కాకుండా తాజా ధర మేరకు నిధులకు ఓకే చెప్పింది. ఈ మేరకు రాష్ట్రానికి కేంద్ర ఆర్థికశాఖ లేఖ రాసింది. కేంద్ర ఆర్థికమంత్రి ఆమోదించినట్లు స్పష్టం చేశారు.

## జగన్ పాలనలో అత్యధికంగా నష్టపోయింది రెడ్లే

118వ రోజు కడప పుత్తా ఎస్టేట్ నుంచి ప్రారంభం కాగా, యువగళం పాదయాత్ర పొడవునా జనం పోటెత్తారు. లోకేశ్ కు ఆపిల్ పండ్లతో తయారుచేసిన గజమాలను వేసి ఘనంగా సత్కరించారు. కాగా, నేడు సాయంత్రం కడప రాజరాజేశ్వరి కళ్యాణమండపం ఎదుట ప్రాంగణంలో రాయలసీమ ప్రముఖులతో లోకేశ్ మిషన్ రాయలసీమ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ ముఖాముఖి సమావేశంలో, టీడీపీ అధికారంలోకి వచ్చాక రాయలసీమలో చేపట్టబోయే పనులపై యువనేత లోకేష్ కీలక ప్రకటన చేయనున్నారు.

### జగన్ పాలనలో నలుగురు రెడ్లే బాగుపడ్డారు

తాను పాదయాత్ర మొదలు పెట్టిన తర్వాత ఎదురైన సమస్యలు చూశాక జగన్ పాలనలో ఎక్కువ నష్టపోయింది రెడ్డి సోదరులేనని తెలిసిందని, జగన్ చేతిలో రెడ్డి సామాజికవర్గం బాధితులుగా మారారని నారా లోకేశ్ పేర్కొన్నారు. కడప పుత్తా ఎస్టేట్స్ లో రెడ్డి సామాజికవర్గీయులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో లోకేశ్ మాట్లాడుతూ జగన్ పాలనలో కేవలం నలుగురు రెడ్లు మాత్రమే బాగుపడ్డారని, సజ్జల, సాయిరెడ్డి, పాపాల పెద్దిరెడ్డి, సుబ్బారెడ్డికి తప్ప ఏ ఇతర కుటుంబానికి న్యాయం జరగలేదని తెలిపారు. “రెడ్డి సోదరులు మొదటి నుండి తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచారు. జగన్ పాలనలో రెడ్లకు కనీస గౌరవం దక్కడం లేదు. తెలుగుదేశం పార్టీ మాత్రమే రెడ్డి సామాజిక వర్గానికి గౌరవం ఇచ్చింది. 2014 నుండి 19 వరకూ రెడ్లకు ముఖ్య పదవులు ఇచ్చాం. జగన్ కొన్ని అపోహలు కల్పించాడు. నిజం ఇంటి గడప దాటే ముందు అబద్ధం ప్రపంచాన్ని చుట్టి వచ్చింది. జగన్ చేసిన అసత్య ప్రచారాన్ని నమ్మి రెడ్డి సోదరులు మోసపోయారు” అని స్పష్టం చేశారు.

### జగన్ పాలనలో రెడ్డి సోదరుల ఆత్మహత్యలు

జగన్ పాలనలో రెడ్డి కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని లోకేశ్ పేర్కొన్నారు. “పేదరికానికి కులం, మతం, ప్రాంతం ఉండదు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెడ్లలో ఉన్న పేదలను ఆదుకుంటాం. రెడ్డి భవనం ఏర్పాటుకు సహకరిస్తాం. పెండింగ్ బిల్లులు అన్ని టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే వడ్డీతో సహా చెల్లిస్తాం. కాంట్రాక్టర్లు అధైర్య పడొద్దు. తప్పకుండా ఆదుకుంటాం” అని భరోసా ఇచ్చారు.

### ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఫ్యాక్షన్ బాధితులకు సాయం

ఫ్యాక్షన్ లో ఇబ్బంది పడిన కుటుంబాలను ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆదుకుంటున్నామని లోకేశ్ వెల్లడించారు. రెడ్డి కార్పొరేషన్ పెట్టడమే తప్ప జగన్ ఒక్క రూపాయి కేటాయించలేదని విమర్శించారు. “రైతులకు కులం ఉండదు. ఇప్పుడు రైతుల్లో కూడా జగన్ ప్రభుత్వం కులం చూస్తుంది. మోటార్ల మీటర్లు పెట్టి రైతులను వైసీపీ ప్రభుత్వం ఇబ్బంది పెడుతోంది. పులివెందులకు నీళ్లు ఇచ్చిన ఘనత టీడీపీది” అని వివరించారు.

### తెలుగుదేశం కుటుంబం ఆదుకునే అనుబంధం

ఇటీవల కడప పార్లమెంట్ ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి నరసింహ చనిపోగా, వారి కుటుంబాన్ని టీడీపీ ఆదుకుంది. ఐటీడీపీ రూ.2 లక్షలు, స్థానిక నాయకులు రూ.2 లక్షలు, టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు రూ. 5 లక్షలు కలిపి మొత్తం రూ.9 లక్షలు సాయంగా అందించారు. నరసింహ భార్యకి ఉద్యోగం, కూతురిని చదివించే బాధ్యత కూడా తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో, నరసింహ కుటుంబ సభ్యులు తమకి అండగా నిలిచిన నారా లోకేశ్ ని పాదయాత్రలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే కార్యకర్తలను తాము ఎప్పటికీ విస్మరించబోమని, వారి కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని లోకేశ్ ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

# కత్తులు దూసుకున్న పార్టీలు కౌగిలించుకుంటాయా.?

ఉంది. ఇప్పుడు ఏపీలో ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం, బీజేపి మధ్య పొత్తుల వ్యవహారం తెరపైకి రావడం దీనికి నిదర్శనంగా కనిపిస్తోంది. గతంలో బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసి ప్రధాని మోదీ, అమిత్ షా వంటి వారిపై వ్యక్తిగత విమర్శలకు దిగిన టిడిపి అధినేత చంద్రబాబు గత కొంతకాలం నుంచి బీజేపీపై ప్రశంసల వర్షం కురిపిస్తు, అగ్ర నేతలను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నారు. బీజేపితో పొత్తు పెట్టుకుంటే రాజకీయంగా తిరుగుండదని, ఏపీలో గెలిచేందుకు ఎన్నికల వ్యూహాలను బీజేపి అందిస్తుందని, ఏపీలో బీజేపికి పెద్దగా ఓటు బ్యాంకు లేకపోయినా, మిగతా విషయాల్లో తమకు కలిసి వస్తుందని చంద్రబాబు లెక్కలేసుకుంటున్నారు.అందుకే బీజేపీతో పొత్తు కోసం అలుపెరగకుండా ప్రయత్నాలు చేస్తునే ఉన్నారు. ఇటీవల కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షాతో చంద్రబాబు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. పొత్తుల అంశంపై కీలకంగా చర్చించారు. అయితే గతంలో బీజేపి పెద్దల అపాయింట్మెంట్ కోసం చంద్రబాబు ఎన్ని ప్రయత్నాలు చేసినను నిరాశే మిగిలింది. అయితే ఇప్పుడు అడిగిన వెంటనే అపాయింట్మెంట్ దొరకడం , దాదాపు 45 నిమిషాల పాటు చర్చలు జరగడం వంటివన్నీ చోటు చేసుకున్నాయి. ఇదంతా కర్ణాటక ఎన్నికల ఫలితాల కారణంగానే అక్కడ బీజేపి ఓటమి చెందడంతో, ఆ ప్రభావం మిగతా రాష్ట్రాల్లోను స్పష్టంగా ఉండబోతుందనే సంకేతాలతో బీజేపి కాస్త వెనక్కి తగ్గిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అయితే ముందుగా తెలంగాణలో ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో అక్కడ టిడిపి మద్దతు తీసుకోవాలని ఆలోచనతో బీజేపి ఉందట. ఆ తర్వాత అవసరాన్ని బట్టి ఏపీలో పొత్తు పెట్టుకోవాలా వద్దా అని విషయాన్ని తేల్చుకోబోతున్నారని సమాచారం. అయితే తెలంగాణలో తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకోవడానికి ఇక్కడ బీజేపిశ్రేణులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. తెలంగాణలో కచ్చితంగా అధికారంలోకి రావాలంటే మిగతా విషయాలను పక్కనపెట్టి తమకు కలిసి వచ్చే అన్ని మార్గాలను ఎదుర్కోవాల్సిందేనని ,టిడిపికి తెలంగాణలో ఉన్న ఓటు బ్యాంకు ను బీజేపి వైపు మళ్ళించగలిగితే బీజేపి విజయానికి తిరుగు ఉండదనే ఆలోచనతో బీజేపీ పెద్దలు అంచనా వేస్తున్నారని, విశ్వాసనీయ సమాచారం. మరి ఎన్నికల నాటికి రాజకీయ పొత్తులు ఎన్ని ఎలా మారనున్నాయో వేచి చూడాల్సిందే.

# తెలంగాణలో మళ్లీ నిలదొక్కుకుంటాం

దేశం పార్టీ ఘనతేనని చంద్రబాబు అన్నారు. అప్పట్లో తాను ఐటీ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఇది సాధ్యమైందని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి ప్రతి అడుగులో టీడీపీ వేసి ముద్ర ఉందని అన్నారు. రెండు రాష్ట్రాల్లోనూ తెలుగువారి కోసం టీడీపీ పనిచేస్తుందని చెప్పారు. ప్రతి తెలుగువాడిని సంపన్నుడిని చేయడమే టీడీపీ లక్ష్యం అని చంద్రబాబు చెప్పారు. దేశంలోని వంద ప్రధాన నగరాల్లో ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయని తెలిపారు. మరోసారి తనను టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత తొలిసారి తాను హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు వచ్చానని చెప్పారు. చంద్రబాబుకు రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, పలువు సీనియర్ నేతలు ఘన స్వాగతం పలికారు. ఘన స్వాగతం అనంతరం తెలంగాణ టీడీపీ నేతలతో చంద్రబాబు సమావేశం అయ్యారు. తెలంగాణలో రాజకీయ పరిస్థితులు, వచ్చే ఎన్నికల్లో తెలంగాణ టీడీపీ అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలతో చంద్రబాబు చర్చించినట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో టీడీపీ పొత్తు పెట్టుకునే అవకాశం ఉన్నట్లుగా వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవలే ఢిల్లీ వెళ్ళిన చంద్రబాబు, బీజేపీ అగ్రనేతలు అమిత్ షా, జేపీ నడ్డాలతో చర్చలు జరిపారు. దీంతో పొత్తు వార్తలకు మరింత బలం వచ్చినట్లు అయింది. ఈ క్రమంలో బీజేపీతో పొత్తు సహా తెలంగాణలో పార్టీ పరిస్థితులపై రాష్ట్ర నేతలతో టీడీపీ అధినేత చంద్రబాబు చర్చించినట్లు సమాచారం.

## ఒక రాష్ట్రంలో ఒక రాజకీయ పార్టీకి

# రెండు కార్యాలయాలా.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి కేసీఆర్ ను లక్ష్యంగా చేసుకుని వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల మరోసారి ధ్వజమెత్తారు. రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా, కేసీఆర్ రాజకీయాలకు భూములు కరవా అంటూ విమర్శించారు. కమీషన్ల పేరు చెప్పి ఖజానానే పొతం పట్టించిన దొర సర్కారీ భూములను సైతం వదలడంలేదని వ్యాఖ్యానించారు. ఏదో ఒక పేరు చెప్పి కారు చౌకకే భూములు కాజేస్తున్నాడని షర్మిల ఆరోపించారు. భారత్ భవన్ అట, 15 అంతస్తులట, ఎక్సలెన్స్ సెంటర్ పెడతాడట, ఒక రాష్ట్రంలో ఒక రాజకీయ పార్టీకి రెండు కార్యాలయాలా.? అంటూ మండిపడ్డారు. “పార్టీ పేరు మార్చినంత మాత్రాన కొత్త భవనానికి సర్కారు భూమి ఇవ్వడమా? రూ.550 కోట్లు పలికే 11 ఎకరాల స్థలం రూ.37 కోట్లకే కొట్టేయడమా? దొర రాజకీయాలకు అగ్గువకే దొరికే సర్కారీ భూములు పేదల సంక్షేమానికి మాత్రం కనబడవు. దళితులకు 3 ఎకరాల భూమి ఇవ్వడానికి భూములు ఉండవు. 36 లక్షల మందికి డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టడానికి భూములు దొరకవు. అద్దె భవనాల్లో నడుస్తున్న ప్రభుత్వ కార్యాలయాలకు, గురుకులాలకు భూములు ఉండవు. చివరికి జర్నలిస్టులకు ఇవ్వడానికి స్థలాలు దొరకవు. కానీ దొర విలాసాలకు, పార్టీ కార్యాలయాలకు, ఎక్సలెన్స్ సెంటర్లకు మాత్రం అడగంగనే భూములు దొరుకుతయ్ రాత్రికి రాత్రే దొంగ జీవోలు, బదలాయింపులు జరిగిపోతాయ్. అధికారం చేతిలో ఉంది కదా అని దొర ఆడిందే ఆట, పాడిందే పాట” అంటూ షర్మిల నిప్పులు చెరిగారు.

# అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ రద్దు చేయండి

సునీత రెడ్డి పిటిషన్ లో పేర్కొన్నారు. బుధవారం సుప్రీం వెకేషన్ బెంచ్ ముందు ఈ పిటిషన్ పై విచారణకు జరిగే అవకాశం ఉంది. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్ ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అవినాష్ దాఖలు చేసిన పిటిషన్ పై పలు దఫాలుగా సుదీర్ఘ వాదనలు విన్న ధర్మాసనం..షరతులతో కూడి బెయిల్ ఇచ్చింది. ప్రతి శనివారం సీబీఐ విచారణకు హాజరుకావాలని చెప్పింది. అనుమతి లేకుండా దేశం విడిచి పెట్టి వెళ్లరాదని సూచించింది. మే 22న అవినాష్ రెడ్డి సీబీఐ విచారణకు హాజరుకావాల్సి ఉండగా హాజరుకాలేదు. తన తల్లికి హెల్త్ బాగ లేదని విచారణకు రాలేనని సీబీఐని గడువు అడిగిన సంగతి తెలిసిందే.. కర్నూలులోని విశ్వభారతి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అవినాష్ రెడ్డి తల్లికి చికిత్స అందించారు. ఆ సమయంలో అవినాష్ రెడ్డి అక్కడే ఉన్నారు. హైకోర్టులో రిలీఫ్ వచ్చే వరకూ ఆయన కర్నూలు ఆస్పత్రి.. హైదరాబాద్ ఆస్పత్రిలోనే ఉన్నారు. రిలీఫ్ వచ్చిన తర్వాతనే వెళ్లారు. గత శనివారం హైకోర్టు విధించిన షరతులకు అనుగుణంగా సీబీఐ ఎదుట హాజరయ్యారు.

మంగళవారం సీబీఐ కోర్టులో అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్ పై మంగళవారం సీబీఐ కోర్టు లో విచారణ జరిగింగి. భాస్కర్ రెడ్డికి బెయిల్ మంజూరు చేయకూడదని సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది. కాగా భాస్కర్ రెడ్డి తరపున న్యాయవాది ఉమా మహేశ్వర్ రావు వాదనలు వినిపించారు. భాస్కర్ రెడ్డి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఇదే కేసులో అవినాష్ రెడ్డికి హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్ తీర్పును న్యాయవాది ప్రస్తావించారు. వివేకా హత్య కేసులో ఎలాంటి సంబంధం లేని వ్యక్తిని సీబీఐ అధికారులు ఆరెస్ట్ చేశారని న్యాయవాది ఉమా మహేశ్వర్ రావు వాదించారు. ఆరోపణలు మాత్రమే సీబీఐ పరిగణలోకి తీసుకుందని, భాస్కర్ రెడ్డి సమాజంలో పలుకబడి ఉన్న వ్యక్తి అని, ఒక సీనియర్ సిటిజన్‌ను అక్రమ కేసులో ఇరికించారన్నారు. ఎలాంటి నేర చరిత్ర లేనటువంటి వ్యక్తి భాస్కర్ రెడ్డి అని, ఆయన నేరం చేశారనడానికి ఎక్కడా సరైన సాక్ష్యాలు లేవన్నారు. ఎర్ర గంగిరెడ్డి ఎక్కడ కూడా భాస్కర్ రెడ్డి పేరు ప్రస్థావించలేదని అన్నారు. ఈ కేసు విషయంలో ఇంప్లీడ్ అయ్యేందుకు గతంలో వైఎస్ సునీత పిటిషన్ దాఖలు చేశారు. సునీత ఇంప్లీడ్ పిటిషన్ ను న్యాయమూర్తి అంగీకరించారు. అయితే లిఖిత పూర్వక వాదనలు సమర్పించాలన్నారు. తదుపరి విచారణను తొమ్మిదో తేదీకి న్యాయమూర్తి వాయిదా వేశారు.

# టీపాస్, ఐపాస్ లాంటి విధానం తెలంగాణలోనే ఉంది

తీసుకుంటున్నామన్నారు. టీఎస్ఐఐసీఎల్టీడీ ద్వారా అభివృద్ధి చేయబడిన తెలంగాణ టాయ్ పార్క్.. స్థానిక ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. వీరందరికి కొత్త ఉపాధి అవకాశాలను కల్పిస్తుందన్నారు. భారతదేశం నుంచి బొమ్మల ఎగుమతిలో తెలంగాణ పవర్ హౌజ్ గా మారింది. ఈ పార్కులో టాయ్ మ్యూజియం, కామన్ ఫెసిలిటీ సెంటర్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సదుపాయం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ మరియు చిల్డ్రన్స్ అమ్యూజ్‌మెంట్ పార్క్ సౌకర్యం కూడా ఉన్నాయని మంత్రి కేటీర్ వివరించారు. 16 మంది కాబోయే బొమ్మల తయారీ పారిశ్రామికవేత్తలకు మంత్రి కేటీఆర్ అనుమతులు ఇచ్చారు. దీనివల్ల దాదాపు 2500 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అత్యద్భుతంగా పురగోతి సాధించిందిని తెలిపారు. పర్యావరణం, పరిశ్రమల రంగాల్లో అద్భుతమైన ప్రగతి జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణలో సమగ్ర, సమతుల్యత, సమ్మిళిత అభివృద్ధి జరిగిందని కేటీఆర్ వివరించారు. పరిశ్రమల ఏర్పాటులో అత్యంత పారదర్శకంగా అనుమతులు ఇస్తున్న రాష్ట్రం మన తెలంగాణ మాత్రమే అని గుర్తు చేశారు. టీఎస్ ఐపాస్ విధానంలో 15 రోజుల్లోనే అనుమతులు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని చెప్పారు.మానవ చరిత్రలో మూడో అతిపెద్ద కార్యక్రమం హరితహారం కార్యక్రమేనని అన్నారు. భవిష్యత్తు తరాలకు పచ్చటి వాతావరణం అందిస్తున్నామని పేర్కొన్నారు. పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా పల్లెలు, పట్టణాలకు పలు జాతీయ అవార్డులు వచ్చాయన్నారు. తెలంగాణలోని మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రజలు కూడా సంతోషంగా ఉన్నారని తెలిపారు. తెలంగాణను అవహేళన చేసిన వాళ్లు కనుమరుగు అయ్యారని పేర్కొన్నారు. 60 ఏళ్లలో జరగని అభివృద్ధి తొమ్మిది ఏళ్లలోనే సీఎం కేసీఆర్ చేసి చూపించారంటూ వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఇతర దేశాలకు పాఠాలు నేర్పుతుందని అమెరికా ఇంజినీర్లు కూడా అన్నట్లు మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. అది తెలంగాణకు దక్కిన గొప్ప గౌరవం అని వివరించారు.

## ఆ మండలంలో

# అంతా మామూళ్ళే

**- ఆ విలేకరికి అనుమతులతో ఎటువంటి అవసరం లేదా?**

**- ప్రముఖ వార్తపత్రిక విలేకరికి అధికారుల అండదండలు నిజమేనా?**



సుజాతనగర్ (ప్రశ్న న్యూస్) మండలంలో ఆ విలేకరి చెప్పిందే వేదంగా నడుస్తుందనే ప్రచారం జోరుగా కొనసాగుతుంది. అందుకు నిదర్శనంగా ప్రయివెట్ వెంచర్ లో 1 బోరు అనుమతితో 21 బోర్లు వేసిన ఘటన జరిగి రోజులు గడుస్తున్నా సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకున్నట్టు ప్రకటించలేదు. కాగా అక్రమ బోర్ ల వ్యవహారం అధికారులకు తెలియందా అంటే అది లేదు. బోర్లు వేస్తున్న విషయాన్ని కొందరు మండల అధికారుల దృష్టికి తీసుకోని వెళ్లినప్పటికీ అధికారులు స్పందించక పోవడం వెనుక ఉన్న మతలబు ఏమిటన్నది పెద్ద ప్రశ్నగా మిగిలింది. అధికారులు ఇప్పటికైన ఆ వెంచర్ లో వేసిన బోర్ల వ్యవహారంపై నిర్థిష్టమైన చర్యలు తీసుకోని చట్టం ఎవరికీ చుట్టం కాదని తాము కేవలం ఒక్క విలేకరి గుప్పెట్లో ఉండి మండలంలో పని చేయడం లేదని ప్రజలకు చాటి చెప్పాలని కొందరు అభిప్రాయ పడుతున్నారు.

## ఇంటింటి నీటి కొళాయిల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్...



**నంద్యాల** జలజీవన్ మిషన్ పథకం కింద 25 లక్షలతో మంజూరై పూర్తయిన ఇంటింటి నీటి కొళాయిల పనులను జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ పరిశీలించారు. మంగళవారం పాణ్యం మండలంలోని కాటసాని రాంభూపాల్ రెడ్డి తాండా లోని జల్ జీవన్ మిషన్ క్రింద ఏర్పాటుచేసిన త్రాగునీటి పైపులైన్లను, మంచి నీటి కుళాయిలను, ఓ హెచ్ఎస్ఆర్ టాంక్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ తండాలోని ప్రజలతో ముఖాముఖి నిర్వహించి తాండాలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీటి సరఫరా, రోడ్డు చదును తదితర సమస్యలను కలెక్టర్ కు తాండా ప్రజలు విన్నవించారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఇంటి ఆవరణలో ఉందని వేరే ఇతర ప్రదేశానికి మార్పించాలని కలెక్టర్ ను కోరారు. రోడ్డుకు ఇరుపక్కల గ్రావెల్ మట్టితో రోడ్డుకు సమాంతరంగా చదును చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మురికి కాలువలను శుభ్రపరిచి డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచడంతో పాటు మంచినీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని ఎంపీడీవోను కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మార్పుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అనంతరం 40 కిలోలీటర్ల సామర్థ్యం గల ఓ హెచ్ఎస్ఆర్ ట్యాంకును పరిశీలించి శుభ్రపరచిన తేదీని రాయాలని సూచించారు. మంచినీటి కొళాయిలు, ఏర్పాటు చేసిన పైపులైన్ల నాణ్యతను కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మనోహర్, డిఈఈ మధుసూధన్, ఏఈ మధుశేఖర్, ఎంపీడీవో తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## పారిశ్రామిక ప్రగతి ఉత్సవంలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి



**హనుమకొండ** తెలంగాణ రాష్ట్ర వేడుకలలో భాగంగా హనుమకొండ జిల్లా మడికొండ పారిశ్రామిక కేంద్రం అవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక ప్రగతి ఉత్సవం లో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జ్యోతి ని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో జరిగిన పారిశ్రామిక ప్రగతి ని వివరించారు. ఐటీ రంగంలో కెసిఆర్ ఆశీర్వాదంతో, మంత్రి కేటీఆర్ కృషితో సాధించిన ప్రగతి, వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్, కుడా చైర్మన్ సుందర్ రాజు, హనుమకొండ జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, హనుమకొండ కలెక్టర్ సిక్త పట్నాయక్, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత కార్పొరేటర్, సంబంధిత అధికారులు పారిశ్రామిక కేంద్రంలో పని చేసే కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రైతును శ్రీమంతుడిని చేసిన వర్షం..

కర్నూలు జూన్ 6 : ఆ ఊళ్లో వర్షాలు పడితే వజ్రాల పంట పండుతుంది. రాత్రికి రాత్రే రైతులు కోటీశ్వరులైపోతారు. వానాకాలం వస్తే ఆ ఊరే కాదు. చుట్టుపక్కల గ్రామాలు మండలాలు జిల్లాల నుంచి ఆశావాహులు ఇక్కడ వాలిపోతారు. రోజుల తరబడి వజ్రాల కోసం వెతుకులాడుతుంటారు. ఆ ప్రాంతమే ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాలు. గతంలో చాలా మంది రైతులు భూమిలో దొరికిన వజ్రాలతో కోటీశ్వరులయ్యారు. తాజాగా బసినేపల్లిలో మరో వ్యక్తికి అదృష్టం కలిసొచ్చింది. పొలంలో కోట్లు విలువ చేసే వజ్రం లభ్యమైంది.అసలు విషయం ఏమిటంటే... ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం కర్నూలు జిల్లాల ప్రజలు రెండు జిల్లాల సరి హద్దుల్లో విలువైన వజ్రాలు దాగున్నాయని చెబుతున్నారు.

వర్షం వస్తే ఇక్కడి నేలలపై పంటలు పండుతాయో లేదోగానీ.. వజ్రాలు మాత్రం పండుతాయని నమ్ముతుంటారు. జిల్లాలోని మద్దికెర మండలంలోని బసినేపల్లి లో ఓ రైతుకు వజ్రం కళ్లబడింది. ఆ వజ్రాన్ని అక్కడే వేలం పెట్టాడు. అక్కడే వేచి చూస్తున్న వ్యాపారికి అమ్మకానికి పెడితే.. దాన్ని 2 కోట్ల రూపాయలు పలికినట్లుగా తెలుస్తోంది.ఆ విషయం అందరికి తెలియడంతో జనాలు పొలాల్లో వాలిపోయారు. వర్షాలు పడ్డప్పుడు వెతికితే వజ్రాలు దొరుకుతాయని.. స్థానికులు ఏటా ఈ సమయంలో వెదుకు లాడుతుంటారు. కానీ అదృష్టం ఉంటే.. రాత్రికి రాత్రే కోటీశ్వరులై పోవచ్చున్నమాట. తమకు కూడా వజ్రం దొరకకపోతుందా అనే ఆశతో వెతుతుంటారు. అలా రాత్రికి రాత్రే ఓ రైతును వర్షం శ్రీమంతుడిని చేసింది. ఒకే ఒక్క వజ్రం... అతని జీవితాన్ని మార్చేసింది.అసలు ఎక్కడివి ఈ వజ్రాలు అనే ప్రశ్న చాలా మంది ఆలోచిస్తూ ఉంటారు. కర్నూలు జిల్లా శ్రీ కృష్ణ దేవరాయలు ఏలిన ప్రదేశం. అప్పటి కాలంలో వజ్రాలు రాసులుగా పోసి అమ్మవారి చెబుతుండేవారు. అప్పటి కాలంలోని వజ్రాలు భూముల్లో ఉండిపోయాయని అంటూ ఉంటారు. అలా వర్షాలు పడుతున్న కొద్దీ మట్టి పొరల్లో దాగిన ఎంతో విలువైన వజ్రాలు బయటపడతాయట. వజ్రాలను వెతకటానికి వేరే జిల్లా నుండే కాక వేరే రాష్ట్రాల నుండి కూడా పెద్దఎత్తున జనాలు ఇక్కడికి వస్తుంటారు.

## స్వల్ప ఓట్ల తేడాతోనే ఓటమి

**బెంగళూరు :** దేశ రాజకీయాల్లో మొన్నటి కర్నాటక ఎన్నికల ఫలితాలు అత్యంత ముఖ్యమైనవిగా చెప్పొచ్చు. ఎందుకంటే రాష్ట్రంలో రెండోసారి అధికారంలోకి రావాలని ప్రయత్నించగా బీజేపీ విఫలమైంది. హస్తం పార్టీకే కన్నడ ప్రజలు మొగ్గు చూపారు. అంతకుముందు బీజేపీ, కాంగ్రెస్ పోటీపోటీగా రాజకీయ ప్రచారాలు నిర్వహించారు. స్వయంగా పార్టీ అధినేతలే రంగంలోకి దిగారు. అయితే అక్కడి ప్రజలు మాత్రం కాంగ్రెస్ కే ఓటేసి అధికారంలోకి తీసుకువచ్చారు. ఎన్నికల ఫలితాల తర్వాత కూడా కర్నాటకలో సస్పెన్స్ నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థిగా సీఎం పీఠం ఎవరికి దక్కుతుందోనన్న ఉత్కంఠ అందరిలోనూ ఉండేది. చివరకు హైకమాండ్ వరకు ఆ విషయం వెళ్లడంతో సస్పెన్స్ కు తెరతీసింది.

ఇదిలా ఉంచితే.. కర్నాటకలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ నేత బస్వరాజ్ బొమ్మై దాడి తీవ్రతరం చేశారు. త్వరలోనే రాష్ట్ర ప్రజలు ఎమర్జెన్సీ పరిస్థితులను ఎదుర్కొంటారని ఆయన కామెంట్స్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయంపై జిల్లా స్థాయిలో బీజేపీ నాయకులు, ఎమ్మెల్యేలతో జరిగిన అంతర్మథన సమావేశం తర్వాత బొమ్మై ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని బొమ్మై ఆరోపించారు. వారిని వ్యతిరేకించే ప్రతి గొంతును అణిచివేసేందుకు ప్రయత్నిస్తూ వాక్స్వేచ్ఛపై దాడి చేస్తున్నారు.. నేను చెబుతున్నాను.. ప్రజలు త్వరలో ఎమర్జెన్సీ వంటి పరిస్థితిని చూస్తారు' అని బొమ్మై జోస్యం చెప్పారు.కర్నాటక ప్రజలు తమను ఆదుకునేందుకు, రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీని ఎన్నుకున్నారు.. బీజేపీ బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పార్టీగా మౌనంగా ఉండలేం' అని బొమ్మై స్పష్టం చేశారు. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఓటమి గురించి మీడియా ప్రశ్నించగా.. చాలా చోట్ల స్వల్ప ఓట్ల తేడాతోనే బీజేపీ అభ్యర్థులు ఓడిపోయారన్నారు. 'ప్రజలతో టచ్‌లో ఉంటాం.. ఇక బెలగావి జిల్లా విషయానికొస్తే సహకార రంగం పార్టీని నీడలా వెంటాడింది' అని మాజీ ముఖ్యమంత్రి బొమ్మై చెప్పుకొచ్చారు.

## మోపిదేవి ఆలయంలో మంత్రి పెద్దిరెడ్డి పూజలు

**విజయవాడ** కృష్ణాజిల్లా మోపిదేవిలో వెలసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దర్శించుకున్నారు వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, పెద్దిరెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. వేద పండితులు స్వాగతం పలుకగా పెద్దిరెడ్డి ,స్వామివారి నాగపుట్టలో పాలు పోసి పూజలు చేశారు. గర్భాలయంలో స్వామివారిని దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే రమేష్ బాబు, ఆలయ సహాయ కమిషనర్ సూర్య చక్రధరరావు పెద్దిరెడ్డిని ఘనంగా సత్కరించి స్వామివారి చిత్రపటం బహూకరించారు.

## ఆర్టీసీ బస్సు బోల్తా..ప్రయాణికులకు గాయాలు

**శ్రీకాకుళం** శ్రీకాకుళం నుండి పాతపట్నం వెళ్తున్న ఆర్టీసీ బస్సు నరసన్నపేట మండలం కోమర్తి వద్ద బోల్తా పడింది. ఈ మేరకు లారీ ని ఆర్టీసి డ్రైవర్ ఓవర్టెక్ చేయడంతో బస్సు డివైడర్ ను బలంగా గుద్దడంతో ఆర్టీసీ బస్సు బోల్తా పడింది. అయితే 7మంది ప్రయాణికులకు గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని మెరుగుగైన వైద్యం కోసం 108 సహాయంతో శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మరి కొందరికి నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ మేరకు నరసన్నపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ పారిశ్రామిక విధానం దేశానికే ఆదర్శం....

### - మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**హైదరాబాద్** దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ముషీరాబాద్ లోని వివిఎస్టీ వర్కర్స్ యూనియన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి తలసాని, ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు అనువుగా తెలంగాణ రాష్ట్రం వుంది. అమెజాన్, యాపిల్ వంటి అనేక దిగ్గజ సంస్థలు తెలంగాణ లో సంస్థలు ఏర్పాటు చేశాయి. నూతన పరిశ్రమల ఏర్పాటుతో 10 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించాయని అన్నారు.

## జూబ్లీహిల్స్లో రామోజీ నివాసానికి ఏపీ సీఐడీ అధికారులు

**హైదరాబాద్** మార్గదర్శి చిట్ ఫండ్ కేసులో భాగంగా జూబ్లీహిల్స్లో రామోజీ రావు నివాసానికి ఏపీ సీఐడీ అధికారులు మంగళవారం వచ్చారు. మార్గదర్శి కేసులో ఎండీ శైలజా కిరణ్ను విచారించినట్లు సమాచారం. చందాదారుల నగదు ఎక్కడికి తరలించారన్న కోణంలో దర్యాప్తు కొనసాగింది. రామోజీ గ్రూప్ కంపెనీలకు నిధులు మళ్లించినట్లు సీఐడీ గుర్తించింది. మార్గదర్శి సంస్థకు చెందిన ఆస్తులను ఇటీవలే అటాచ్ చేసిన విషయం తెలిసిందే. మార్గదర్శికి సంబంధించిన రూ.793.50 కోట్ల విలువైన చరాస్తుల అటాచ్ అయ్యాయి.

మార్గదర్శి చైర్మన్, ఎండీ, ఫోర్ మెన్, ఆడిటర్లు కుట్రకు పాల్పడినట్లు గుర్తించారు. చిట్స్ ద్వారా మార్గదర్శి సేకరించిన సొమ్ము మ్యూచువల్ ఫండ్స్లో పెట్టుబడి పెట్టారు. ఏపీలో 1989 చిట్స్ గ్రూపులు, తెలంగాణలో 2,136 చిట్స్ గ్రూపులు కీలకంగా మారాయి. నగదు ఎక్కడికి మళ్లించారనే కోణంలో ఏపీ సీఐడీ దర్యాప్తు నడుస్తోంది. చందాదారుల ప్రయోజనాలు రక్షించేందుకే ఆస్తుల అటాచ్మెంట్ నిర్ణయం. చిట్ ఫండ్ నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించిన సీఐడీ, ఏపీ వ్యాప్తంగా ఇప్పటికే మార్గదర్శిలో బ్రాంచుల్లో సోదాలు జరిపింది.

## పరిహారం అందలేదు

**మహబూబ్ నగర్ :** సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నేడు నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం సిద్దాపూర్ గ్రామ శివారులోని మర్లపాడ్ తండాకు చేరుకున్న సందర్భంగా రోడ్డు పక్కనే గ్రామస్తులు భట్టి విక్రమార్కకు స్వాగతం పలికారు. నక్కల గండి రిజర్వాయర్ ప్రాజెక్టు కింద తమ భూములు కోల్పోతే అక్కడి నుంచి ఇక్కడికి పొట్ట చేత పట్టుకొని వచ్చి గుడిసెలు వేసుకొని బతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్యానాయక్ మాట్లాడుతూ నక్కలగండి ప్రాజెక్టు కింద 20 ఎకరాల భూమి మునిగిపోతే వారు ఇచ్చిన పరిహారం డబ్బులకు ఇక్కడ నాలుగు ఎకరాలు మాత్రమే వచ్చిందని అన్నారు. భూమి కొనుగోలు చేసుకొన్న ఇక్కడనే గుడిసెలు వేసుకొని వ్యవసాయం చేసుకుంటున్నట్లు చెప్పారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద తమకు ఎలాంటి పరిహారం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.గాలికి బల బల, వానకు వల వల, ఎండకు ఎండిపోతున్నామని వారి గుడిసెలను చూపిస్తూ కన్నీరు మునీరుగా విలపించారు. ఇదీలా ఉండగా మన్నెవారిపల్లి గ్రామ శివారులో నక్కలగండి ప్రాజెక్టులో మా అందరికీ సంబంధించిన 40 ఎకరాల భూమి మునిగిపోయింది. తాత, ముత్తాతల నుంచి 105 సంవత్సరాలుగా ఆ భూమిలో కాస్తులో మేమే ఉన్నాం. ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల మా భూములు గోవింద్ రెడ్డి పేరుపైన రావడంతో ఆయన వారసులు వచ్చి మా భూమి అంటూ కేసులు వేసి మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కెసిఆర్ సారు ధరణి తెచ్చి మా నోట్లు మన్ను కొట్టిండు. కాయ కష్టం చేసుకుని బతికే వాళ్ళం మాకు ఈ కేసులు అంటే ఏంటో తెలియదు. మా భూములు మాకు ఇప్పించండి అంటూ భట్టి విక్రమార్కను చేతులు పట్టుకుని బోరున విలపించారు.

## రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించండి

**హైదరాబాద్ :** రేషన్ డీలర్ల సమ్మె వల్ల పేద ప్రజలు తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారని, పేదలకు బియ్యం అందించలేని దుస్థితి ఏర్పడిందని, రాష్ట్రంలో 91 లక్షల కుటుంబాలకు రేషన్ నిలిచిపోయిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ తీవ్రంగా మండిపడ్డారు. రేషన్ డీలర్ల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి వాళ్ల సమస్యలను పరిష్కరించకపోవడం సిగ్గు చేటు. రేషన్ డీలర్లను పిలిచి మాట్లాడే తీరిక ముఖ్యమంత్రికి లేకపోవడం బాధాకరమన్నారు. మే 22న సమ్మె నోటీస్ ఇచ్చిన తరువాత వాళ్ల సమస్యలన్నీ పరిష్కారిస్తామని, ఈ మేరకు జూన్ ఫస్ట్ న జీవోలను విడుదల చేస్తామని హామీ ఇచ్చినా.. నేటికీ ఒక్క జీవో కూడా విడుదల చేయకపోవడం సిగ్గు చేటని తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం, ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేకపోవడంవల్లే రేషన్ డీలర్లు సమ్మె చేయాల్సి వచ్చింది. రేషన్ డీలర్ల సమ్మె వల్ల పేద ప్రజలు తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారు. పేదలకు బియ్యం అందించలేని దుస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో 91 లక్షల కుటుంబాలకు రేషన్ నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేస్తున్నా వాటిని పేదలకు అందించకుండా కేసీఆర్ ప్రభుత్వం పేదల పొట్టకొడుతోందని ఆరోపించారు.

రేషన్ డీలర్లు కోవిడ్ టైంలో కూడా ప్రాణాలకు తెగించి పనిచేశారని గుర్తు చేశారు. ఏ ఒక్కరూ పస్తులుండకూడదనే ఉద్దేశంతో నరేంద్రమోద ప్రభుత్వం దేశవ్యాప్తంగా 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ బియ్యం కేటాయిస్తే తెలంగాణలో పేదలందరికీ రేషన్ డీలర్లు బియ్యం అందిస్తూ సేవలందించారని అన్నారు. రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్ లో సగం మొత్తాన్ని కేంద్రమే చెల్లిస్తోందని అన్నారు. ప్రతి 3 నెలలకు ఒకసారి కేంద్రం ఠంచన్ గా కమిషన్ సొమ్మును రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లిస్తోందని తెలిపారు. అయినా ఆ సొమ్మును డీలర్లకు ఇవ్వకుండా సొంత అవసరాలకు వాడుకుంటూ డీలర్లకు సకాలంలో చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. వడ్ల కొనుగోలు విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగునా అలసత్వం వహిస్తూ రైతులతో చెలగాటమాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వడ్ల కొనుగోలుకయ్యే సొమ్మునంతా కేంద్రమే చెల్లిస్తోందని తెలిపారు. వడ్లను సేకరించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కమిషన్ కూడా ఇస్తోందని తెలిపారు. అయినా నేటికీ రైతుల నుండి వడ్లను కొనుగోలు చేయకుండా కళ్లెల వద్ద పడిగాపులు కాసేలా చేస్తూ వాళ్ల ఉసురు తీస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా రేషన్ డీలర్ల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పంతాలు పట్టింపులకు పోయి సమ్మెను పరిష్కరించకుండా పేదల నోటికాడ మద్దను లాక్కోవాలని చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 24 గంటల కరెంట్ ఇస్తున్న రాష్ట్రం

**వరంగల్ :** ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి వల్ల పరిశ్రమలకు 24 గంటల పాటు నాణ్యమైన కరెంట్ అందుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ, దశాబ్ది వేడుకలలోభాగంగా హనుమకొండ జిల్లా మడికొండ పారిశ్రామిక కేంద్రం ఆవరణలో మంగళవారం తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో పాలకుల నిర్లక్ష్యం వల్ల పరిశ్రమలు మూతపడ్డాయని, చిన్నషాపులు జనరేటర్ పెట్టుకుని వ్యాపారం చేసుకునేవారిని అన్నారు. రాష్ట్రం ఏర్పాటుతో సీఎం కేసీఆర్, ఐటీ, పరిశ్రమల మంత్రి కేటీఆర్ కృషితో పరిశ్రమలు వస్తున్నాయని వెల్లడించారు. భారీగా పెట్టుబడులతో పాటు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తెలంగాణ యువతకు లభిస్తున్నాయని వివరించారు.రాష్ట్రంలో మెగా టెక్స్‌టైల్స్ పార్క్ ఏర్పాటు అద్భుతమైన ప్రాజెక్ట్ అని కొనియాడారు. కార్యక్రమంలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్, కుడా చైర్మన్ సుందర్ రాజు, హనుమకొండ జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, కలెక్టర్ సిక్త పట్నాయక్, తదితరులు పాల్గొన్నారు

## జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో స్మార్ట్ కాపీయింగ్

**హైదరాబాద్ :** తెలంగాణలో మరో క్యాపీయింగ్ కేసు వెలుగులోకి వచ్చింది. దేశవ్యాప్తంగా నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో కాపీయింగ్ జరిగినట్టు కేసు నమోదు అయింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న విద్యార్థులను కూడా అదుపులోకి తీసుకున్నారు. సికింద్రాబాద్‌లోని ఎస్‌వీఐటీ సెంటర్‌లో స్మార్ట్ కాపీయింగ్ జరిగినట్టు ఆరోపణలు రావడంతో పోలీసులు విచారణ చేస్తున్నారు. చింతపల్లి చైతన్య కృష్ణ అనే విద్యార్థి తాను రాసిన జవాబులను వాట్సాప్ ద్వారా ఫ్రెండ్స్‌కు షేర్ చేశాడు. వివిధ ఎగ్జామ్స్ సెంటర్‌లలో పరీక్షలు రాస్తున్న నలుగురు ఫ్రెండ్స్‌కు ఇలా షేర్ చేసినట్టు పోలీసులు గుర్తించారు. దేశంలోని 23 ఐఐటీల్లో సీట్ల కోసం ఆదివారం జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష జరిగింది. ఆన్‌లైన్ విధానంలో జరిగిన పరీక్షలు ఈ విద్యార్థులు కాపీయింగ్‌కు పాల్పడినట్టు వార్తలు వస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 35 వేల మంది ఈ పరిక్ష రాశారు. ఈ కాపీయింగ్ పాల్పడిన విద్యార్థులంతా ఒకే కాలేజీకి చెందిన వారుగా గుర్తించారు. ప్యాట్నీలోని ఎస్‌వీఐటీ కాలేజీలో పరీక్ష రాసిన చైతన్య కృష్ణ... ఆన్సర్స్‌ను వాట్సాప్ గ్రూప్‌లో పోస్టు చేశాడు. వాటిని ఎల్బీనగర్, మల్లాపూర్, మౌలాలి కేంద్రాల్లో పరీక్ష రాస్తున్న మిగతా ఫ్రెండ్స్ కాపీ చేశారు. చైతన్య కృష్ణ కదలికలపై అనుమానం వచ్చిన ఇన్విజిలేటర్ చెక్ చేస్తే మొబైల్ లభించింది. వెంటనే ఎగ్జామ్ సెంటర్ అధికారులు అప్రమత్తమై పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు చైతన్య కృష్ణను అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు.

## పూజల పేరుతో మోసం

**గుంటూరు :** మనిషిలో నమ్మకం అత్యాశను ఆసరా చేసుకొని దైవం పేరుతో చేస్తున్న మోసాలకు అంతేలేకుండా పోతుంది. తాజాగా ఓ గురువు పూజల పేరుతో మోసం చేస్తూ అమాయకుల నుంచి డబ్బులను తీసుకుంటున్న విషయం వెలుగులోకి వచ్చింది. ఇంకా సినిమా డైలాగ్ లో చెప్పాలంటే మార్కెట్ లో నయా దేవుడు వచ్చాడనే విధంగా గుంటూరు జిల్లాలో ఓ నయా మోసం బయటపడింది. పూజల పేరుతో ఓ గురూజీ మోసాలకు పాల్పడుతున్నాడు. ఓ మహిళ నుంచి డబ్బులు తీసుకుని లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓ మహిళ ఇంట్లో దేవుడి ఫోటోలు కాలిపోయాయి.. ఇదేమైనా అపశకునమా అనే అనుమానంతో గురూజీని ఆశ్రయించింది. ఆ మహిళ బలహీనతను ఆసరా చేసుకున్న గురూజీ సరికొత్త ప్లాన్ ను వేశాడు. ఇంట్లో పూజలు చేయాలంటూ ఆ మహిళ నుంచి రూ. 28వేల వసూలు చేశాడు. అంతేకాదు క్రమంగా ఆ మహిళతో పరిచయం పెంచుకొని.. ఆమె బలహీనతను ఆసరాగా తీసుకుని బంగారం తాకట్టు పెట్టించి పదమూడున్నర లక్షలు కాజేశాడు.అయితే గురూజీ అసలు విషయం బయటపడడంతో తన డబ్బులు తిరిగి ఇవ్వాలని మహిళ డిమాండ్ చేసింది. దీంతో ఆమె నుంచి తీసుకున్న డబ్బులివ్వకుండా..గురూజీ తన అనుచరులతో కలిసి ఆమెపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు తెలుస్తోంది. అంతటితో ఆగకుండా తిరిగి బాధితురాలిపై ఎస్సీ ఎస్టీ కేసు పెడతామంటూ బెదిరింపులు దిగారు గురూజీ అనుచరులు. దీంతో బాధితురాలు చేసేది ఏమిలేక పోలీసులను ఆశ్రయించింది. కొత్తపేట సీఐ అన్వర్ భాషా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. బాధితురాలి నుంచి తీసుకున్న డబ్బులకి ఆధారాలు సేకరిస్తున్నామని చెప్పారు. త్వరలోనే అసలు నిజాలు బయటపెడతామని.. నిందితులను పట్టుకుంటామని సిఐ చెప్పారు.

## ఏపీ బీజేపీ ఎస్సీ మోర్చా దేవానంద్‌పై ఢిల్లీలో కేసులు

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు దేవానందర్, ఆయన కుమారుడు సాయి దేవానంద్ లపై తీవ్రమైన అభియోగాలతో ఢిల్లీలో కేసులు నమోదయినట్లుగా తెలుస్?తంది. కేంద్ర హోంశాఖ కార్యదర్శి అజయ్ భల్లా సంతకాలను వీరు ఫోర్జరీ చేసి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వద్ద ఓఎస్డీలుగా నియమిస్తున్నట్లుగా కొంత మందికి ఫేక్ అపాయింట్ మెంట్ లెటర్లు ఇచ్చినట్లుగా చెబుతున్నారు. ఇలా అపాయింట్ మెంట్ లెటర్లు తీసుకున్న వారి వద్ద లక్షలు వసూలు చేశారు. ఆ బ్యాంక్ స్టేట్ మెంట్లు, వాట్సాప్ చాట్స్ అన్నీ బయటకు రావడంతో ఈ అంశం ఏపీ బీజేపీలోనూ కలకలం రేపుతోంది.

కొద్ది రోజుల కిందట కిషన్ రెడ్డి ఆఫీసుకు వెళ్లి ఓ మహిళ తనను ఓఎస్డీగా నియమించారని అపాయింట్ మెంట్ లెటర్ కార్యాలయంలో చూపించింది. అయితే అలాంటి సమాచారం ఏమీ తమకు లేకపోవడంతో కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు ఆఫీసు సిబ్బంది. తర్వాత వివరాలు వెరిఫై చేయడంతో ఫేక్ లెటర్. ఆ మహిళను ఓ బీజేపీ నేత మోసం చేసి.. అజయ్ భల్లా సంతకం ఫోర్జరీ చేసి మరీ అపాయింట్ మెంట్ లెటర్ సృష్టించారని తేలింది. ఆ మహిళ వద్ద నుంచి వివరాలు బయటకున్న కేంద్ర మంత్రి సిబ్బంది.. అ అపాయింట్‌మెంట్ లెటర్‌ను ఏపీ బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు దేవానంద్. అతని కుమారుడు సాయి దేవానంద్ తయారు చేసి ఇచ్చినట్లుగా గుర్తించారు. వెంటనే ఢిల్లీ పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ లో కిషన్ రెడ్డి కార్యాలయం ఫిర్యాదు చేసింది. కిషన్ రెడ్డి కార్యాలయం అధికారి ప్రణవ్ మహాజన్ ఏప్రిల్ 27న ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన పై 468, 471 ఐపిసి సెక్షన్ ల కింద కేస్ నమోదు చేసినట్లుగా తెలుస్తోంది. దేవానంద్, సాయి దేవానంద్ ఇలా.. ఎంత మంది అధికారుల పేర్లను ఫోర్జరీ చేశారో దర్యాప్తులో తేలాల్సి ఉంది. తన సంతకాన్నే ఫోర్జరీ చేయడంతో కేంద్ర హోంశాఖ కార్యదర్శి అజయ్ భల్లా సిబ్బంది ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ లో ఉండే సీబీఐ కూడా కేసు వివరాలు సహకరిస్తుంది . కేంద్ర హోంశాఖ అధికారులు హైదరాబాద్‌లో మోసపోయిన బాధితురాలితో మాట్లాడి..ఇంకా ఎంత మందిని మోసం చేశారో వివరాలు బయటకు లాగుతున్నారు. రాష్ట్ర పోలీసుల నుంచి దేవానంద్‌పై ఉన్న ఇతర కేసుల వివరాలను సేకరిస్తున్నారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి అజయ్ భల్లా సిబ్బంది ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ లో ఉండే సీబీఐ కూడా కేసు వివరాలు సహకరిస్తుంది . కేంద్ర హోంశాఖ అధికారులు హైదరాబాద్‌లో మోసపోయిన బాధితురాలితో మాట్లాడి..ఇంకా ఎంత మందిని మోసం చేశారో వివరాలు బయటకు లాగుతున్నారు. రాష్ట్ర పోలీసుల నుంచి దేవానంద్‌పై ఉన్న ఇతర కేసుల వివరాలను సేకరిస్తున్నారని చెబుతున్నారు.మోసం చేసిన మహిళ వద్ద నుంచి ఆయనకు ఉన్న పెట్రోల్ బంకు సంస్థ ఖాతాలోకి లక్షల రూపాయల నగదు బదిలీ చేయించుకున్న బ్యాంక్ స్టేట్‌మెంట్లను బాధితులు విడుదల చేశారు. అలాగే దేవానంద్ కుమారుడితో చేసిన వాట్సాప్ చాట్స్ కూడా విడుదల చేశారు. దేవానంద్ తెలుగుదేశం పార్టీలో ఉన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా కదిరి నియోజకవర్గానికి చెందిన నేత. 2019లో టీడీపీ ఓడిపోయిన తర్వాత రెండు నెలలకే బీజేపీలో చేరారు. ఆయనకు ఎస్సీ మోర్చా అధ్యక్ష పదవి లభించింది.

అయితే ప్రముఖులతో ఫోటోలు దిగి ఇలా కేంద్రం వద్ద పలుకుబడి ఉందని పనులు చేయిస్తామని.. పోస్టింగ్‌లు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేస్తారన్న ఆరోపణలు కొంత కాలంగా ఉన్నాయి. తాజాగా కేసులు నమోదు కావడం సంచలనంగా మారింది.బీజేపీ ఆంధ్రప్రదేశ్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు దేవానంద్ వ్యవహారాన్ని బీజేపీ సీరియస్ గా తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ అంశంపై పూర్తి స్థాయి నివేదికలు తెప్పించుకుని రేపోమాపో చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఆయన ను పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించడం లేదని తెలుస్తోంది. మొత్తంగా అధికారంలో ఉన్న పార్టీ కేంద్ర ప్రభుత్వంలోని కీలక అధికారి సంతకం ఫోర్జరీ చేయడం సంచలనంగా మారుతోంది.

## పోలవరానికి కేంద్రం నిధులు

**విజయవాడ :** పోలవరం ప్రాజెక్టుకుపై కేంద్రం మరో శుభవార్త చెప్పింది. 12,911.15 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయడానికి ఓకే చెప్పింది. విభాగాల వారీగా పెట్టే పరిమితులను తొలగించింది. ఇప్పుడు ఇచ్చిన నిధులు ఎక్కడైనా ఖర్చు పెట్టుకోవచ్చు. 2013?14 ధరల ప్రకారం చూస్తే ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.20,398.61 కోట్లే అవుతుంది. కానీ కొత్త భూసేకరణ చట్టం ప్రకారం పునరావాసానికే భారీ ఖర్చు అవుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొదటి నుంచి వాదిస్తోంది. అందుకే తాజా రేట్ల ప్రకారమే నిధులు ఇవ్వాలని కోరుతూ వచ్చింది. అలా చేయకుంటే ప్రాజెక్టు నిర్మాణం సాధ్యపడదని కూడా రాష్ట్ర ప్రభుత్వాధికారులు కేంద్రానికి నివేదకలు ఇచ్చారు. ఈ మేరకు కేంద్ర జల సంఘానికి చెందిన టీఏసీ కూడా 2017-18 ధరల ప్రకారం 55,656.87 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనాలు కూడా వేసింది. అయితే కేంద్రం మాత్రం దీనిపై మెలికె వేస్తోంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఖర్చు పెడుతూ వెళ్లింది. దీంతో కేంద్రం నుంచి నిధులు రాకపోవడంతో ప్రాజెక్టు పనుల వేగం మందగించింది. ఇప్పటి వరకు చేసిన వ్యయాన్ని కూడా రీయింబర్స్ చేయాలని కోరింది.

అయితే రీయింబర్స్‌మెంట్ విభాగాల వారీగా కూకుండా మొత్తం ప్రాజెక్టు వ్యయాన్ని పరిగణలోకి తీసుకొని ఇవ్వాలి కోరుతూ వచ్చింది ప్రభుత్వం. వీటన్నింటిపై సానుకూలంగా స్పందించిన కేంద్రం పోలవరం ప్రాజెక్టు డ్యాం 41.15 మీటర్ల నిర్మాణానికి అయ్యే ఖర్చు నిధులు విడుదలకు ఓకే చెప్పింది. దీనికి 10,911.15 కోట్లు ఖర్చు అవుతుందని గతంలోనే ఏపీ ప్రతిపాదించింది. తర్వాత మేలో వాటిని రివైజ్ చేసి డయాఫ్రం వాల్ రిపేర్, ప్రధాన డ్యాంలో పడ్డ గుంతలు పూడ్చే నిధులతో కలిపి రూ.16,952.07 కోట్లు అవసరమని లెక్కలు చెప్పారు. కేంద్రం మాత్రం పాత అంచనాలతోనే ప్రాజెక్టు కోసం రూ.10,911.15 కోట్లు, డయాఫ్రం వాల్ ఇతర పనులకు రూ.2,000 కోట్లు ఇచ్చేందుకు ఓకే చెప్పింది. మొత్తం కలిపి రూ.12,911.15 కోట్లకు ఆర్థికశాఖ వ్యయ నియంత్రణ విభాగం ఆమోదించింది. మార్చి 4, 5 తేదీల్లో కేంద్రజల వనరుల మంత్రి షెకావత్, ఇతర అధికారులు, నిపుణులు ప్రాజెక్టును సందర్శించారు. సీడబ్ల్యూసీ, డీడీఆర్పీ, ఎన్‌హెచ్‌పీసీ, సీడబ్ల్యూపీఆర్ఎస్ నిపుణుల బృందం పరిశీలించి కేంద్ర జలశక్తి శాఖకు నివేదికలు సమర్పించాయి.ఈ నిధులపై పరిమితి విధించబోమని కేంద్ర ఆర్థికశాఖ తేల్చిచెప్పింది. ఈ అదనపు నిధులు ఏ విభాగం పరిధిలోనైనా ఖర్చు చేసుకునేందుకు వీలు కల్పించింది.

## పర్యావరణాన్ని రక్షించే బాధ్యతను

# అందరూ తీసుకోవాలి



**గోనెగండ్ల** మంగళవారము ప్రకృతిని మనం కాపాడితే పకృతి మనలను కాపాడుతుందని స్కౌట్ మాస్టర్ కె.సంజీవ్ కుమార్ పేర్కొన్నారు.. మంగళవారం గోనెగండ్ల మండలంలోని చిన్నమర్రివీడు గ్రామం స్కౌట్ విద్యార్థులు భూమి యొక్క రక్షణ కోసం అవగాహన పెంచడానికి మరియు చర్యలను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం జూన్ 5 న ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటారని,ప్రపంచంలో మిలియన్ల మంది జరుపుకునే అతిపెద్ద గ్లోబల్ ఈవెంట్. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రామ్ (జఔఇఖ) నేతృత్వంలోని ఈవెంట్ను మొదటిసారిగా 5 జూన్ 1973న జరుపుకున్నారు మరియు ఈ సంవత్సరం దాని 50వ వార్షికోత్సవాన్ని సూచిస్తుంది. ఇది మొట్టమొదట 1972లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీచే స్థాపించబడింది మరియు అప్పటి నుండి, 150కి పైగా దేశాలు ఈ దినోత్సవాన్ని జరుపుకోవడానికి వివిధ కార్యక్రమాలలో పాల్గొంటాయి. ప్రపంచ పర్యావరణ దినోత్సవం మన గ్రహం యొక్క రక్షణ కోసం అవగాహన పెంచడానికి మరియు చర్యను ప్రోత్సహించడానికి ఒక ముఖ్యమైన రోజని తెలిపారుతదనంతరం స్కౌట్ విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పరిసరాలను పరిశుభ్రం చేసి గ్రామ పరిసరాలలో మొక్కలు నాటి ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని యజ్ఞంలా చేయాలని పిలుపునిచ్చారు...

## మొక్కలు నాటాలి..వాటిని సంరక్షించాలి

**కాకినాడ** భవిష్యత్ తరాలకు చక్కటి పర్యావరణం అందించాలంటే ప్రతి ఒక్కరు తమ చుట్టుప్రక్కల ప్రాంతాలలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ పిలుపునిచ్చారు. కాకినాడ సినిమారోడ్ లో గల సూర్యకళామందిరంలో ఎ.పి. పోల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ధరిత్రి రక్షిత సమితి సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమానికి ధరిత్రి రక్షిత సమితి అద్యక్షురాలు సురేఖ అధ్యక్షత వహించగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియ ముఖ్యఅతిధిగాను అడిషనల్ కమిషనర్ నాగనరసింహ్మారావు విశిష్ట అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జె.సి. ఇలక్కియ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవలసిన బాద్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. అడిషనల్ కమిషనర్ నాగనరసింహరావు మాట్లాడుతూ కాకినాడ పరిసర ప్రాంతాలలో పెద్ద ఎత్తు న మొక్కలు నాటే కార్యక్రమాలను చేపడుతున్నాట్లు వెల్లడించారు. ఈకార్యక్ర మంలో ఎ.పి. పోల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇ.ఇ. అశోక్ కుమార్, ధరిత్రి రక్షిత సమితీ సెక్రటరీ నరసింగరావు, వైస్ ప్రెసిడెంట్ పోలిశెట్టి ఈశ్వరరావు, ట్రెజరర్ మురళీకృష్ణ, బాబీ, వివిద కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పోతబోలులో వెరుశెనగ విత్తన పంపిణీ

**మదనపల్లె** వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని అన్నమయ్య జిల్లా మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ బాషా అన్నారు. నేడు మదనపల్లె రూరల్ మండలం పోతబోలు నందు ఖరీఫ్-2023కు సంబంధించి వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వేరుశెనగ విత్తన పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి శివశంకర్, ఎంపీపీ రెడ్డెమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు బాగుంటే సమాజం బాగుంటుందని నమ్మే వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో

## కేంద్ర మంత్రి భారతీ ప్రవీణ్ పవార్ ముఖాముఖి

**విజయవాడ** ఎన్టీఆర్ జిల్లాలో కేంద్ర మంత్రి భారతీ ప్రవీణ్ పవార్ పర్యటిం చారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో ముఖాముఖి నిర్వహించారు.ఈ సందర్భంగా వారితో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాల ను తెలుసు కు న్నారు.ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం ద్వా రా ఎన్టీఆర్ జిల్లాలో 57 వేల మందికి 24 కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చినట్లు కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ సహాయ మం త్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ వెల్లడిం చారు.జీ కొండూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తీరును ఆమె స్వ యంగా పరిశీలించారు.ఎన్టీఆర్ జిల్లాలో పదకం పెద్ద ఎత్తున అమలు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.

## రైలు ప్రమాదంపై అనేక అనుమానాలు

**విశాఖపట్నం** ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదంపై అనేక అనుమానాలు ఉన్నాయని ఎంపీ జీవీఎల్ నరసిం హారావు అన్నారు.కేంద్ర ప్రభుత్వం కూడా రైలు ప్రమాదంలో కుట్రకోణంపై ఆరా తీస్తోందని తెలిపారు. అవసర మైతే ఒడిశా రైల్వే ప్రమాదంపై సీబీఐ తో దర్యాప్తు చేస్తామని చెప్పారు. రైలు ప్రమాదానికి కారణమైన వారిని గుర్తిం చి కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశా రు. వందల మంది ప్రాణాలు కోల్పోవ డంపై కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రగ్భ్రాంతిని వ్యక్తం చేశార న్నారు. ఒడిశా రైలు ప్రమాదం కారణం గా ప్రధాని మోదీ 9 ఏళ్ల పాలనపై దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్ర మాలు నిరాడంబరంగా నిర్వహిస్తామ న్నారు.విశాఖలో హోంమంత్రి అమిత్ షా విశాఖ పర్యటన కూడా నిరాడంబ రంగా జరుగుతుందని తెలిపారు. అమిత్ షా విశాఖ పర్యటనలో కేవలం కేంద్రం చేపతుడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపైనే ప్రసంగించనున్నట్లు ఎంపీ జీవీఎల్ వెల్లడించారు.

## మైనర్ బాలికపై అసభ్య ప్రవర్తన

### - దిశ పోలీసుల అదుపులో యువకుడు



**బాపట్ల** మైనర్ అమ్మాయి పట్ల పక్కింట్లో ఉండే యువకుడు అసభ్యంగా ప్రవర్తించాడు. యువకుడి నుండి తప్పించుకున్న అమ్మాయి దిశ కు కాల్ చేసి ఫిర్యాదు చేసింది. ఈ సంఘటన బాపట్ల జిల్లా యద్దనపూడి మండలం చింతపల్లిపాడు గ్రామంలో చోటుచేసుకుంది.
బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...చింతపల్లిపాడు గ్రామంలో నివాసముండే వెంకి అనే యువకుడు పక్కింట్లో ఉండే మైనర్ అమ్మాయి పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. సోమవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఇంటి నుండి బయటకు వెళ్తున్న మైనర్ అమ్మాయిని వెంకి బలవంతంగా తన గదిలోకి లాక్కెళ్లే ప్రయత్నం చేశాడు. వెంకి భారి నుండి తప్పించుకున్న అమ్మాయి ఇంటికెళ్లి జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. అంతేకాకుండా తండ్రి ఫోన్ నుండి దిశ కు కాల్ చేసి ఫిర్యాదు చేసింది. దిశ కు కాల్ చేసిన 10 నిముషాల వ్యవధిలో బాధితురాలి ఇంటికి యద్దనపూడి పోలీసులు చేరుకున్నారు. మైనర్ బాలిక, కుటుంబసభ్యులు ఇచ్చిన వివరాలను పోలీసులు సేకరించారు. అమ్మాయిపై అఘాయిత్యానికి పాల్పడిన వెంకి ని అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. మైనర్ బాలికను వెంకి తన ఇంట్లోకి లాక్కెళ్లి అఘాయిత్యానికి పాల్పడినట్లు పోలీసుల విచారణలో తెలిసింది. ఈ నేపథ్యంలో నిందితుడు వెంకి పై ఐపీసీ సెక్షన్ 354, 323, 324, 509, ఫోక్సో యాక్ట్ కింద యద్దనపూడి పోలీసులు కేసు నమోదు చేశారు. దిశ యాప్ ను కొన్ని నెలల కిందటే స్థానికంగా ఉండే సచివాలయ సిబ్బంది తమ ఫోన్ లో డౌన్లోడ్ చేయించారని మైనర్ బాలిక గుర్తుచేసింది. ఈ రోజు ఆపదలో ఉన్న తనకు దిశ యాప్ ఎంతగానో ఉపయోగపడిందని తెలిపింది. తనలాగే ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ దిశ యాప్ ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని బాధితురాలు స్పష్టం చేసింది.

# పారిశ్రామిక పెట్టుబడులకు స్వర్గధామం తెలంగాణ

- కేసిఆర్ ప్రభుత్వ సరళీకృత విధానాలతో రాష్టానికి పరిశ్రమల వెల్లువ - రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడితో 20 వేల పైచిలుకు పరిశ్రమల స్థాపన
- యువతకు కొత్తగా 24 లక్షల ఉద్యోగాల కల్పన - కేటీఆర్ కృషితో ఐ.టీ రంగంలోనూ అద్వితీయ పురోగతి
- ప్రపంచ దిగ్గజ కంపెనీల ప్రధాన కార్యాలయాలకు వేదికగా హైదరాబాద్ - తెలంగాణ పారిశ్రామిక ప్రగతి దినోత్సవంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

**నిజామాబాద్** పరిశ్రమలు నెలకొల్పే వారికి అనుకూలంగా ఉండేలా కేసిఆర్ ప్రభుత్వం టీఎస్-ఐపాస్ ద్వారా సరళీకృత విధానాలను అమలు చేస్తుండడంతో రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి గణనీయంగా వృద్ధి చెందుతోందని, పరిశ్రమల స్థాపనకు తెలంగాణ స్వర్గధామంగా మారిందని రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో తెలంగాణ పారిశ్రామిక ప్రగతి దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, స్వరాష్ట్రంలో గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో పారిశ్రామిక రంగంలో, ఐ.టీ సెక్టార్లో సాధించిన అద్వితీయ పురోగతి గురించి కళ్ళకు కట్టినట్టు వివరించారు. పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి తెలంగాణ ప్రభుత్వం సింగిల్ విండో విధానం ద్వారా అందిస్తున్న తోడ్పాటు, సులభతరంగా అనుమతుల మంజూరు తదితర అంశాలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు విశదపర్చారు. ప్రభుత్వ సరళీకృత విధానాలకు ఆకర్షితులై ప్రపంచ దిగ్గజ కంపెనీలు తెలంగాణాలో పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తున్న వైనాన్ని తెలియజేశారు. పరిశ్రమల ఏర్పాటుకై ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం, మౌలిక సదుపాయాల గురించి ప్రఖ్యాత పారిశ్రామికవేత్తలు వివిధ సందర్భాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ను, ఐ.టీ శాఖ మంత్రి కేటీఆర్ ను ప్రశంసించిన తీరు గురించి వీడియో ప్రదర్శనల ద్వారా మంత్రి వేముల వివరించారు. శాంతా బయోటెక్ వ్యవస్థాపకులు వరప్రసాద్, తైవాన్ కు చెందిన ప్రపంచ దిగ్గజ కంపెనీ ఫాక్స్ కాన్ సి.ఈ.ఓ, ఎనీజీబఇఫ్ట్ర కంపెనీ నిర్వాహకులు దత్తాద్రి, కేరళకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త జాకబ్ తదితరులు చేసిన ప్రశంసాపూర్వక వ్యాఖ్యలతో కూడిన వీడియోలు తెలంగాణ ప్రభుత్వ పనితీరుకు, మంత్రి కేటీఆర్ చేస్తున్న కృషిని ఆవిష్కరింపజేశాయి. తెలంగాణ ఏర్పాటుకు ముందు పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేదని, పవర్ హాలిడే లతో అనేక పరిశ్రమలు మూతబడ్డాయని సమైక్య పాలన నాటి దైన్య స్థితిని మంత్రి వేముల గుర్తు చేశారు.స్వరాష్ట్ర సాధన అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ పరిశ్రమలు స్థాపించే వారికి అనుకూలంగా ఉండేలా టీఎస్-ఐపాస్ చట్టం తీసుకువచ్చి ఔత్సాహికులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నారని అన్నారు. అనుమతుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా, ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుంటే నిర్దిష్ట గడువులోపు అనుమతులు మంజూరు చేసేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. నిర్ణీత గడువు లోపు అనుమతులు మంజూరు చేయని అధికారులకు అపరాధ రుసుము విధిస్తూ, నిబంధనలకు లోబడి ఉన్న దరఖాస్తులకు సకాలంలో అనుమతులు వచ్చేలా చూస్తున్నారని అన్నారు. అంతేకాకుండా రోడ్లు, రవాణా వసతిని మెరుగుపరుస్తూ, నీటి సౌకర్యం, 24 గంటల నాణ్యమైన విద్యుత్, శాంతి భద్రతలు నెలకొని ఉండేలా పోలీసింగ్ వ్యవస్థను మెరుగుపర్చడం జరిగిందన్నారు. ఫలితంగా తొమ్మిదేళ్ల స్వల్ప వ్యవధిలోనే తెలంగాణలో మూడు లక్షల కోట్ల పెట్టుబడులతో 20 వేల కంపెనీలు నెలకొల్పబడ్డాయని వివరించారు. తద్వారా 24 లక్షల మందికి కొత్తగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా పేరొందిన గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ కంపెనీలన్నీ తమ ముఖ్య కార్యాలయాలను హైదరాబాద్ లో ఏర్పాటు చేశాయని అన్నారు.2014 లో ఐ.టీ ఎగుమతులు రూ. 57 వేల కోట్లకు పరిమితమై ఉండగా, ప్రభుత్వ కృషితో ప్రస్తుతం రూ. 2 . 44 లక్షల కోట్లకు చేరాయని, నాలుగింతలు వృద్ధి చెందాయని మంత్రి వివరించారు. తెలంగాణ ప్రగతి ధ్యేయంగా, యువతకు విరివిగా ఉపాధి అవకాశాలు కల్పించాలనే అభిమతంతో ఉద్యోగ కల్పనకు ఆస్కారం కలిగిన కంపెనీలను ప్రభుత్వం తన సరళీకృత విధానాల ద్వారా ఆకర్షిస్తోంది అన్నారు. పారిశ్రామిక ప్రగతితో తలసరి ఆదాయం, తలసరి విద్యుత్ వినియోగంలోనూ తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా నిలుస్తోందని హర్షం వెలిబుచ్చారు. జాతీయంగా జీడీపీ తిరోగమనం బాట పట్టగా, తెలంగాణ జీడీపీ 4 శాతం వృద్ధి సాధించిందన్నారు. యువమంత్రి కెటిఆర్ లో మోడీ సగం కష్టపడ్డా..దేశ జిడిపి పెరిగేదన్నారు. సేద్యపు రంగానికి సమాంతరంగా ఐ.టీ, పారిశ్రామిక రంగాల అభివృద్ధిపై కేసిఆర్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తోందని అన్నారు. మిషన్ భగీరథ నదీ జలాల్లో 10 శాతం నీటి నిల్వలను పరిశ్రమలకు అందిస్తోందని అన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, టీఎస్-ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి వెంటదివెంట అనుమతులు మంజూరు చేయడం జరుగుతోందన్నారు. జిల్లా స్థాయి కమిటీ ప్రతి పక్షం రోజులకు ఒకసారి సమావేశమై ఆన్ లైన్ లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అనుమతులు అందిస్తుందని తెలిపారు. టీఎస్-ఐపాస్ ద్వారా జిల్లాలో ఇప్పటివరకు రూ. 800 కోట్ల పైచిలుకు పెట్టుబడితో 745 యూనిట్లకు అనుమతులు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ వివరించారు. తద్వారా 12854 మందికి ఉపాధి లభించిందన్నారు. టీ.ఐడియా పథకం కింద 310 మంది దరఖాస్తుదారులకు రూ. 22 . 03 కోట్ల రాయితీ మంజూరు చేశామన్నారు.

టీ-ప్రైడ్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, దివ్యంగులకు రూ. 108 . 89 కోట్ల రాయితీని అందించామని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులను సన్మానించారు. విశేషంగా సేవలందిస్తున్న మీ-సేవా నిర్వాహకులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, నగర మేయర్ నీతూ కిరణ్, రాష్ట్ర మార్కెఫెడ్ చైర్మన్ మారే గంగారెడ్డి, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సమ్మయ్య, వివిధ శాఖల అధికారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## శ్రీ వకుళ మాత ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుపతి** తిరుపతి సమీపంలోని పాతకాల్వ ( పేరూరు బండపై) వద్ద వున్న శ్రీ వకుళ మాత ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయాన్ని శుద్ధి చేసి, పసుపు, కుంకుమ, చందనం, సీకాయ, కర్పూరం, కిచిలిగడ్డ, కస్తూరి పసుపు, పచ్చాకు తదితరాలతో తయారుచేసిన సుగంధ మిశ్రమాన్ని గర్భాలయ గోడలకు ప్రోక్షణ చేశారు.జూన్ 13న వార్షికోత్సవం :జూన్ 13 వతేదీ శ్రీ వకుళ మాత ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, అగ్ని ప్రతిష్ట, కలశారాధన, మహా శాంతి హోమం, పూర్ణాహుతి , అమ్మవారి ఉత్సవరులకు అష్టోత్తర శతకలశాభిషేకం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గురుమూర్తి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ పాల్గొన్నారు.

## రైతు బజార్‌లో దు క్లాత్ బ్యాగుల వెండింగ్ యంత్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

### - పర్యావరణ హిత బట్ట బ్యాగులను ప్రోత్సహించాలి



**తిరుపతి** ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణహిత బట్టతో తయారుచేసిన చేతి సంచులు వాడకాన్ని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కె వెంకట రమణారెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక తిరుపతి రైతు బజార్ నందు కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్లాత్ బ్యాగుల వెండింగ్ యంత్రాన్ని యః (ఎనీ టైం బ్యాగ్) ని కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ నరేంద్రబాబు తో కలిసి ప్రారంభించారు. రైతు బజార్లో కూరగాయల నిత్యావసర సరుకులు కొనుగోలుకు వచ్చే ప్రజలు ప్లాస్టిక్ కవర్లు బ్యాగులు వాడకుండా బట్ట బ్యాగులను వాడేలా, 20 రూపాయల విలువ చేసే బట్ట సంచిని అతి తక్కువ ధరలో కేవలం 10 రూపాయలకే వెండింగ్ యంత్రం ద్వారా కాలుష్య నియంత్రణ మండలి వారు స్వఛ్చాంధ్ర ప్రదేశ్ దిశగా పర్యావరణహిత బ్యాగులను అందుబాటులోకి తెచ్చారు అని ఇది మంచి శుభ పరిణామం అని అన్నారు. ఈ యంత్రంలో పది రూపాయల నోటు కానీ, రెండు ఐదు రూపాయల నాణేలు వేయ డం ద్వారా బట్ట బ్యాగుల వెండింగ్ యంత్రం ద్వారా బట్ట బ్యాగులను పొందవచ్చు అని తెలిపారు. తొందరలోనే క్యూ ఆర్ కోడ్ ద్వారా కూడా డిజిటల్ పేమెంట్ చేసి కూడా ఈ బ్యాగులను పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ మదన్ మోహన్ మార్కెటింగ్ సహాయ సంచాలకులు సురేంద్ర బాబు, రైతు బజార్ ఎస్టేట్ అధికారి అక్తర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం జడ్పిటిసి సభ్యుడు

# జయరాం రెడ్డిపై వైకాపా దాడి

### - ముగ్గురికి గాయాలు

**బద్వేలు** గోపవరం మండలం తెలుగుదేశం పార్టీ జెడ్పిటిసి సభ్యుడు జయరామిరెడ్డి పైమంగళవారం తెల్లవారుజామున దాడి జరిగింది ఆయన స్వగ్రామం అయిన గోపవరం మండలం సంద్రపల్లి లో జడ్పిటిసి జయరామిరెడ్డి నివాసం ఉంటున్నారు తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో ఆయనతో గతంలో వైకాపా తరపున జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన వేణుగోపాల్ రెడ్డి అనుచరుడు సుబ్బారెడ్డి ఓరఫ్ సుబ్బరాయుడు జయరామిరెడ్డి ఇంటి పైకి కట్టెలతో వెళ్లి దాడి దాడి చేయడం జరిగింది జడ్పిటిసి ఎన్నికల సమయంలో తెలుగుదేశం వైకాపా మధ్య హోరాహోరీ పోరు సాగింది ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి జయరాం రెడ్డి మంచి మెజార్టీతో విజయం సాధించారు వివాదాలకు దూరంగా ఉండే జయరాం రెడ్డి పై దాడి చేయడానికి రాజకీయాలకు అతీతంగా అందరూ ఖండిస్తున్నారు. కడప జిల్లాలో నారా లోకేష్ యువ గళం ఉన్న నేపథ్యంలో తన మండల పరిధిలో కార్యకర్తలను ప్రజలనుసమన్వయపరచుకొనే నేపథ్యంలో వైసీపీ నేతలు జీర్ణించుకోలేక దాడి చేశారని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అంటున్నారు నిన్ను చంపితే మండలానికి ఉప ఎన్నికలు వస్తాయని నిన్ను చంపడం గ్యారెంటీ అని కేకలు వేస్తూ అక్కడినుంచి బయటికి రావడం జరిగింది ఈ దాడిలో జడ్పిటిసి తో పాటు ఒక మహిళ ఇరువురి వ్యక్తులకు గాయాలు అయినట్లు సమాచారం తనపై దాడి జరిగిన విషయాన్ని జెడ్పిటిసి జయరాం రెడ్డి మంగళవారం బద్వేలు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు

# శ్రీవారి సుప్రభాత సేవలో ప్రభాస్

**తిరుమల** తిరుమల శ్రీవారిని ప్రముఖ సినీహీరో ప్రభాస్ దర్శించుకున్నారు.. ఈరోజు వేకువజామున సాంప్రదాయ దుస్తులు ధరించిన ప్రభాస్ వైకుంఠం-1 గుండా ఆలయ ప్రవేశం చేసారు.. .. సుప్రభాత సేవలో పాల్గొని శ్రీ వేంకటేశ్వర వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు పొందారు ప్రభాస్.. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

మధ్యాహ్నం మూడు గంటల వరకూ ప్రభాస్ తిరుమలలోనే బస చేసి, ఆ తర్వాత తిరుపతిలోని తారకరామ స్టేడియంలో జరిగే ఆదిపురుష్ ఫ్రీ రిలీజ్ ఈవెంట్ కు హాజరు కానున్నారు.. తిరుమలలో ప్రభాస్ ఉన్నారని సమాచారం తెలుసుకున్న అభిమానులు పెద్ద ఎత్తున తిరుమలకు చేరుకున్నారు.. ప్రభాస్ తో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు..

# కేసీఆర్‌కు పరిపాలన ఎలా చేయాలో

## తెలియట్లేదు : పగడాల యాదయ్య

- ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారని ఎద్దేవా
- ఆస్తుల కోసమే కేసీఆర్ తెలంగాణ ఉద్యమం చేశారని ఫైర్
- ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకున్న కేసీఆర్
- కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి పదవులిస్తారా?



**ఇబ్రహీంపట్నం ( ప్రశ్న న్యూస్ )** తెలంగాణను 10 ఏళ్లుగా పీల్చి పిప్పి చేస్తున్న కేసీఆర్ అండ్ ఫ్యామిలీ ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారో చెప్పాలని ఇబ్రహీంపట్నం సీపీఐఎం నాయకుడు పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. జూన్ 2 2014న ఆవిర్భమైన తెలంగాణకు సరిగ్గా జూన్ 6 నాటికి 9 ఏళ్ల 4 రోజులు గడిచాయని యాదయ్య గుర్తు చేశారు. కేవలం ఎన్నికల జిమ్మిక్కుగా దశాబ్ది వేడుకలు నిర్వహిస్తూ 4 కోట్ల తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 9 ఏళ్లలో తెలంగాణను పూర్తిగా ధ్వంసం చేశారని మండిపడ్డారు. హైదరాబాద్ మహానగరంలో కేసీఆర్ బోలెడు ఆస్తులు కూడబెతున్నారని యాదయ్య మండిపడ్డారు. అప్పట్లో నిజాం సర్కారుపై ఎన్నో పోరాటాలు, మరెన్నో ఉద్యమాలు చేశామని, ఇప్పుడు మళ్లీ కేసీఆర్ ఆనాటి దేశ్ ముఖ్, పటేల్, దొర, పెత్తందార్ల రూపంలో కేసీఆర్ పోకడలున్నాయన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ ఎప్పటికప్పుడు ఓట్లు దండుకునే స్కీమ్ తప్ప ప్రజలకు నిజాయితీగా సేవ చేద్దాం, వ్యవస్థను బాగు చేద్దామని కేసీఆర్ కు లేదన్నారు.

# ఆదిపురుష్ ప్రమోషన్స్..

## స్పెషల్ అట్రాక్షన్‌గా ప్రభాస్ 50 అడుగుల హెూలోగ్రాఫిక్ ఇమేజ్



పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి ఆదిపురుష్ . తానాజీ ఫేం ఓం రౌత్ డైరెక్షన్‌లో మైథలాజికల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం 2023 జూన్ 16న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్ వేగం పెంచేసింది ప్రభాస్ టీం. ఇవాళ ఏపీలోని ప్రముఖ ఆధ్మాత్మిక క్షేత్రం తిరుపతిలో ఆదిపురుష్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అంతా రెడీ అయింది. ఇప్పటికే ప్రభాస్ పంచెకట్టులో కొత్తగా రెడీ అయి.. శ్రీవారి సేవలో పాల్గొన్న విజువల్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ఈవెంట్‌లో 50 అడుగుల పొడవైన ప్రభాస్ హెూలోగ్రాఫిక్ ఇమేజ్ వేదిక కిందున్న ప్రేక్షకులను ఆకర్షించేలా ఉండబోతుంది. ఈ ప్రదర్శనతోపాటు 100 మందికి పైగా డ్యాన్సర్లు, 100 మంది గాయకులు వేదికపై ప్రత్యేక ప్రదర్శనల మధ్య హెూలోగ్రాఫిక్ చిత్రాన్ని ప్రదర్శించబోతున్నట్టు సమాచారం. దీని కోసం ప్రత్యేకంగా స్టేడియంలో భారీ సెట్‌ను రెడీ కూడా చేస్తున్నారు. ప్రశాంత్ వర్మ ఆధ్వర్యంలో ఈ స్పెషల్ ఈవెంట్ ప్లాన్ చేశారు. ఈవెంట్‌కు హాజరైన వారందరికీ అపూర్వమైన, మరపురాని అనుభూతిని అందించేలా ప్రశాంత్ వర్మ టీం ప్లాన్ చేసుకుంది. ఈవెంట్‌కు లక్ష మందికిపైగా హాజరవుతారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. ఆదిపురుష్‌లో ప్రభాస్ రాముడి పాత్రలో కనిపించబోతుండగా.. బాలీవుడ్ భామ కృతిసనన్ సీత పాత్రలో నటిస్తోంది. సైఫ్ అలీ ఖాన్ రావణాసురుడి (లంకేశ్)గా నటిస్తున్నాడు. ఆదిపురుష్‌లో లక్ష్మణుడిగా సన్నీ సింగ్ .. దేవ్‌దత్తా నగే హనుమంతుడి పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని టీ సిరీస్, రెట్రోఫైల్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. సాచెట్-పరంపర ఆదిపురుష్ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

### బాస్ రేంజ్ మామూలుగా లేదుగా..

# భోళా శంకర్ సినిమాకు కోట్లల్లో బిజినెస్?



'ఖైదీనెంబర్ 150' తర్వాత చిరుకు ఆ రేంజ్ హిట్ మొన్నటి వరకు లేదు. ఈ సినిమా తర్వాత వచ్చిన 'సైరా' పక్క రాష్ట్రాల సంగతి పక్కన పెడితే.. తెలుగులో పర్వాలేదనిపించే కలెక్షన్‌లతో లాక్కొచ్చింది. ఇక 'ఆచార్య' గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత బెటర్. కనీసం సినిమా బడ్జెట్‌లో పావు వంతు కలెక్షన్‌లు కూడా రికవరి చేయలేకపోయింది. దసరా కానుకగా విడుదలైన 'గాడ్‌ఫాదర్' కూడా అంతే. తొలి రోజు పాజిటీవ్ టాక్ తెచ్చుకున్నా అప్పటికే ఎంతో మంది చూసేసిన 'లూసీఫర్'కు రీమేక్‌గా రావడంతో ప్రేక్షకులు అంతగా ఆసక్తి కనబరచలేదు. దాంతో ఈ సినిమా కమర్షియల్ ఫేయిల్యూర్‌గా మిగిలింది. ముఖ్యంగా ఆచార్య, గాడ్‌ఫాదర్ ఫలితాలతో చిరు మార్కెట్ చాలా వరకు దెబ్బతింది. ఇక చిరు కంబ్యాక్ ఇవ్వలేదు. ప్రేక్షకులకు చిరు బోరైపోయాడు. ఇకపై సినిమాలు తీసినా ఇదే పరిస్థితి ఎదురవుతుందంటూ ఎన్నో విమర్శలను చిరు ఎదుర్కొన్నాడు. కట్ చేస్తే వాల్తేరు వీరయ్యతో విమర్శలు చేసిన నోటీతోనే ప్రశంసలు దక్కించుకున్నాడు. వింటేజ్ బాస్ అంటూ ఈలలు వేయించుకున్నాడు. సంక్రాంతి కానుకగా రిలీజైన ఈ సినిమా తొలిరోజు పెద్దగా పాజిటీవ్ టాక్ ఏమి తెచ్చుకోలేదు. కానీ సంక్రాంతికి రిలీజైన సినిమాల్లో ఇదే కాస్త బెటర్‌గా ఉండటంతో ఎక్కడ లేని క్రేజ్ వచ్చింది. పైగా సంక్రాంతి సీజన్ కావడంతో ఫ్యామిలీ ఆడియెన్స్ వాల్తేరు వీరయ్యను చూడడానికి థియేటర్‌లకు ఎగబడ్డారు. దాంతో ఈ సినిమాతో చిరు మార్కెట్ కూడా మరింత పెరిగింది. ఎంతలా అంటే భోళా శంకర్ సినిమా బిజినెస్ చూస్తే మతి పోయేంతలా. మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది. ఇక ఇప్పటికే బిజినెస్ డీల్స్ కూడా అయిపోయినట్లు తెలుస్తుంది. ఒక్క నైజాంలోనే ఈ సినిమాకు రూ.25 నుంచి రూ.27 కోట్ల రేంజ్లో బిజినెస్ జరిగిందట. ఇక సీడెడ్ విషయానికొస్తే రూ.15 కోట్లు రేంజ్ లో డీల్ ఓకే అయిపోయిందట. మొత్తం ఆంధ్రాలో ఏకంగా రూ.40 కోట్ల రేంజ్ ధర పలికిందట. రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి ఈ సినిమాకు దాదాపు రూ.80 కోట్లకు పైగా బిజినెస్ జరిగినట్లే. ఈ లెక్కలు చూస్తుంటే బాస్ మేనియా ఏ విధంగా ఉందో తెలుస్తుంది. ఏకే ఎంటర్టైనమెంట్స్ నిర్మిస్తున్న ఈ సినిమా తమిళంలో సూపర్ హిట్టయిన వేదాళంకు రీమేక్ గా తెరకెక్కుతుంది. మెహర్ రమేష్ దాదాపు పదేళ్ల తర్వాత మళ్లీ ఈ సినిమాతో మెగాఫోన్ పట్టాడు. 2013లో వచ్చిన షాడో తర్వాత ఇప్పటివరకు ఆయన మరో సినిమా చేయలేదు. దాంతో ఈ సినిమాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాడట. ఎలాగైన చిరుకు అదిరిపోయే బ్లాక్ బస్టర్ ఇవ్వాలని తెగ ప్రయత్నం చేస్తున్నాడు. తమన్నా హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో కీర్తి సురేష్ చిరుకు చెల్లెలుగా కనిపించనుంది.

### బ్లాక్ అండ్ వైట్ కాంబో అదిరింది..

## రామ్, శ్రీలీల ఇప్పుడెక్కడున్నారో తెలుసా..?



టాలీవుడ్‌లో రాబోతున్న మోస్ట్ క్రేజీయెస్ట్ సినిమాల్లో ఒకటి బోయపాటి శ్రీను , ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ కాంబోలో వస్తున్న 20. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీకి సంబంధించి చివరి షెడ్యూల్ షురూ కానుందని ఇప్పటికే అప్‌డేట్ వచ్చింది. తాజాగా రామ్ అండ్ శ్రీలీల టీం ఫైనల్ షెడ్యూల్ షురూ చేసింది. ఈ షెడ్యూల్ కోసం నేడు మైసూర్‌లో ల్యాండింగ్ అయింది బోయపాటి అండ్ రామ్ టీం.వైట్ అండ్ వైట్ డ్రెస్‌లో రామ్‌తో దిగిన సెల్ఫీని సోషల్ మీడియాలో షేర్ చేసింది. వైట్ డ్రెస్‌లో రామ్, బ్లాక్ డ్రెస్‌లో శ్రీలీల.. మ్యాచింగ్ స్టైలిష్ బ్లాక్ గాగుల్స్ పెట్టుకున్న స్టిల్స్ ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తున్నాయి. యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ భామ సయీ మంజ్రేకర్ కూడా కీలక పాత్రలో నటిస్తోంది. ఇటీవలే 24 రోజులపాటు కష్టపడి స్టన్నింగ్ యాక్షన్ సీక్వెన్స్ పూర్తి చేసినట్టు అప్‌డేట్ కూడా అందించాడు రామ్. ఇప్పటికే 20 నుంచి విడుదల చేసిన పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తూ.. సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి.

ఈ చిత్రాన్ని అక్టోబర్ 20న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించారు. అఖండ తర్వాత బోయపాటి శ్రీను కాంపౌండ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. 20 చిత్రాన్ని శ్రీనివాస సిల్వర్ స్క్రీన్స్ పతాకంపై పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# పంచె కట్టులో ప్రభాస్.. లుక్ అదిరిపోయిందిగా..!



ఆకాశాన్ని మిన్నంటే హంగులతో మరికొన్ని గంటల్లో ఆదిపురుష్ ప్రీ రిలీజ్ వేడుక అంగరంగ వైభవంగా జరుగబోతుంది. సాక్షాత్తు శ్రీవారి పాదల కింద తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ స్టేడియంలో ఈ వేడుక జరుగనుంది. ఇప్పటికే ఈ వేడుకకు సంబంధించిన పనులు కూడా పూర్తయ్యాయి. ఇండియన్ సినీ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో ఈ ప్రీ రిలీజ్ వేడుక జరుగునుంది. అంతేకాకుండా ఒక ప్రీ రిలీజ్ వేడుక గురించి జనాలు ఇంతలా మాట్లాడుకోవడం బహుశా ఇదే తొలిసారేమో. ఇక ఇప్పటికే ప్రభాస్ తో పాటు చిత్రబృందం తిరుపతికి చేరుకుంది. ఈ క్రమంలో ప్రభాస్ తెల్లవారుజామునే సంప్రదాయ పంచె కట్టులో తిరుమల శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నాడు. పంచె కట్టులో ప్రభాస్ ను చూసి అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. అనంతరం ప్రభాస్ గెస్ట్ హౌస్ కు రాగా, ఆయన్ను చేసేందుకు అభిమానులు ఎగబడ్డారు. వారిని కంట్రోల్ చేయడానికి పోలీసులు నానా తంటాలు పడ్డారు. ఇక మంగళవారం జరుగబోయే ప్రీ రిలీజ్ వేడుక కోసం ముంబై నుంచి రెండొందల సింగర్స్, రెండొందల డ్యాన్సర్లు రానున్నట్లు తెలుస్తుంది. సంగీత ద్వయం అజయ్-అతుల్ జై శ్రీరామ్ పాటను లైవ్ గా ప్రదర్శించబోతున్నారు. చిన్న జీయర్ స్వామి గెస్ట్ గా రానున్న ఈ ప్రీ రిలీజ్ వేడుకలో యాక్షన్ ట్రైలర్ ను విడుదల చేయబోతున్నారు. టీజర్ తో ట్రోలర్ రాయుళ్లకు టార్గెట్ అయిన ఆదిపురుష్ సినిమాను.. ట్రైలర్ చూసి వాళ్లే పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. సినిమాకు ఏ మాత్రం పాజిటీవ్ టాక్ వచ్చిన తొలిరోజే వంద కోట్లు సాధించడం పెద్ద విషయమే కాదు. పైగా ప్రస్తుతం ఆదిపురుష్ కు అన్నీ అనుకూలిస్తున్నాయి. వేసవిలో సరైన విందులేక బోసిపోయిన ప్రేక్షకులకు ఆదిపురుష్ మంచి వెజ్ బిర్యానీలా కనిపిస్తుంది. అంతేకాకుండా ఈ వారం కూడా చెప్పుకోదగ్గ సినిమాలు ఏ భాషలోనూ విడుదల కావట్లేదు. ముందుగా అనుకున్నట్లుగా గత సంక్రాంతికి రిలీజ్ చేసుంటే ఈ సినిమాపై కచ్చితంగా కలెక్షన్ల ప్రభావం పడుండేది కానీ ఇప్పుడు సోలోగా వస్తుంది. అది కూడా విపరీతమైన హైప్ తో. ఇక మరికొన్ని గంటల్లో రిలీజయ్యే యాక్షన్ ట్రైలర్ సినిమా హైప్ ను వేరే లెవల్ కు తీసుకెళ్తుందని ఇన్ సైడ్ టాక్. రామాయణం ఇతిహాసం నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాకు ఓం రౌత్ దర్శకత్వం వహించాడు. ప్రభాస్ రాముడిగా.. కృతిసనన్ సీతగా కనిపించనుంది. ఇక బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్ లంకాధిపతి రావణాసురుడుగా కనిపించనున్నాడు. టీ సిరీస్, రెట్రో ఫైల్స్ సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమాను తెలుగులో పీపుల్ మీడియా సంస్థ రిలీజ్ చేస్తుంది. ఇప్పటికే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాకు జీఎస్టీతో కలిసి రూ.185 కోట్ల మేర బిజినెస్ జరిగింది. ఆర్ఆర్ఆర్ తర్వాత ఆ రేంజ్ లో బిజినెస్ జరిగిన సినిమా ఇదే. పైగా కేవలం ప్రభాస్ బ్రాండ్ నేమ్ తోనే ఈ రేంజ్ లో ప్రీ బిజినెస్ జరిగింది.

### మహాభారత్ శకుని పాత్రధారి

# గుఫీ పైంతాల్ కన్నుమూత



బీఆర్ చోప్రా రూపొందించిన 'మహాభారత్' సీరియల్‌లో శకుని పాత్ర ద్వారా దేశవ్యాప్తంగా గుర్తింపును సంపాదించుకున్న సీనియర్ నటుడు గుఫీ పైంతాల్ (79) సోమవారం ఉదయం ముంబయిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కన్నుమూశారు. గత కొంతకాలంగా ఆయన గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు.

గుఫీ పైంతాల్ మహాభారత్‌తో పాటు పలు టీవీ సీరియల్స్‌లో నటించారు. బహదూర్ షా జఫర్, కానూన్, ఓం నమః శివాయ, సీఐడీ, కోయి హై ద్వారకాధీష్ భగవాన్ శ్రీకృష్ణ, రాధాకృష్ణ, జే కనియా లాల్ వంటి ధారావాహికల్లో తనదైన నటనతో మెప్పించారు. 'రఫూ చక్కర్' (1975) చిత్రంతో హిందీ చిత్రసీమలో అడుగుపెట్టిన ఆయన దిల్లగి, దేశ్ పరదేశ్, సుహాగ్ వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. గుఫీ పైంతాల్ మృతిపట్ల పలువురు బాలీవుడ్ ప్రముఖులు సంతాపం ప్రకటించారు. సోమవారం సాయంత్రం ముంబయి అంధేరి శ్మశాన వాటికలో ఆయన అంత్యక్రియలను నిర్వహించారు.

### ఇండియన్ 2లో విలన్‌గా ఎస్‌జే సూర్య..

## కెరీర్‌లో టాప్ రెమ్యునరేషన్..!




ఉలగనాయగన్ కమల్‌హాసన్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం ఇండియన్ 2 . శంకర్ డైరెక్ట్ చేస్తున్నాడు. కాజల్ అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన కొత్త అప్‌డేట్ బయటకు వచ్చింది. ఇండియన్ 2లో టాలెంటెడ్ యాక్టర్ ఎస్‌జే సూర్య మెయిన్ విలన్‌గా నటిస్తున్నాడు. ఎస్‌జే సూర్య ఇండియన్ 2కు సంబంధించిన షూటింగ్ కూడా ఇటీవలే పూర్తి చేశాడని ఇన్‌సైడ్ టాక్. . తాజా అప్‌డేట్ ప్రకారం ఇండియన్ 2లో విలన్ పాత్ర కోసం ఎస్‌జే సూర్య కెరీర్‌లోనే అత్యధికంగా రెమ్యునరేషన్ తీసుకున్నాడని సమాచారం. ఈ యాక్టర్ మరోవైపు శంకర్ డైరెక్షన్‌లో రాంచరణ్ హీరోగా వస్తున్న గేమ్ చేంజర్‌లో కీ రోల్ చేస్తున్నాడు. భారతీయుడు చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న ఇండియన్ 2 చిత్రంలో బాబీ సింహా, సిద్దార్థ్, సముద్రఖని, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇండియన్ 2 చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ -రెడ్ జియాంట్ మూవీస్ పై ఉదయనిధి స్టాలిన్-సుభాస్కరన్ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే విడుదలైన ఇండియన్ 2 ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. కమల్ హాసన్ మరోవైపు మణిరత్నం దర్శకత్వంలో 234వ ప్రాజెక్ట్‌కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఇండియన్ 2 పూర్తయ్యాక ఈ సినిమాను సెట్స్‌పైకి తీసుకెళ్లబోతున్నాడు. ఇప్పటికే ఇండియన్ 2 షూటింగ్ తైవాన్, సౌతాఫ్రికాలోని జోహాన్నెస్‌బర్గ్‌తోపాటు పలు ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకుంది. శంకర్ టీం సాంగ్స్‌తోపాటు గూస్ బంప్స్ తెప్పించే యాక్షన్ సీక్వెన్స్ ను ఈ షెడ్యూల్‌లో పెట్టినట్టు ఇప్పటివరకు వచ్చిన అప్‌డేట్స్ చెబుతున్నాయి.

### సత్యప్రేమ్ కీ కథ ట్రైలర్ రిలీజ్..

## కార్తిక్, కియారా కెమెస్ట్రీ అదిరిపోయింది..!



కరోనాతో కష్టకాలంలో పడిపోయినా బాలీవుడ్ బాక్సాఫీస్ కు ఏడాది క్రితం విడుదలైన 'భూల్ భూలయ్య-2' ఊపిరి పోసింది. హార్రర్ బ్యాక్ డ్రాప్ గా తెరకెక్కిన ఈ సినిమా రెండొందల కోట్లకు పైగా కలెక్షన్లు కొల్లగొట్టి విజయ ఢంకా మోగించింది. ముఖ్యంగా ఈ సినిమాలో కార్తిక్ ఆర్యన్, కియారా అద్వాణీల కెమిస్ట్రీ అద్భుతంగా వర్కవుట్ అయింది. ఇక ఇప్పుడు అదే మ్యాజిక్ ను రిపీట్ చేసేందుకు ముస్తాబయింది ఈ జంట. వీరిద్దరూ కలిసి తాజాగా 'సత్య ప్రేమ్ కీ కథ' సినిమా చేస్తున్నారు. నేషనల్ అవార్డు విన్నర్ సమీర్ విద్వాన్స్ దర్శకత్వం వహించాడు. ఇప్పటికే రిలీజైన గ్లింప్స్, టీజర్ లు సినిమాపై తిరుగులేని హైప్ తీసుకొచ్చాయి. రొమాంటిక్ కామెడీ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా జూన్ 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో చిత్రబృందం ట్రైలర్ ను రిలీజ్ చేసింది.లేటెస్ట్ గా రిలీజైన ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. పూర్తి స్థాయి ప్రేమ కథగా ఈ సినిమా తెరకెక్కినట్లు స్పష్టమైంది. ఇక మరోసారి కార్తిక్, కియారా జోడీ పర్ ఫెక్ట్ గా కుదిరినట్లు అనిపిస్తుంది. ఇక ఎమోషన్స్ కూడా బాగానే దట్టించినట్లు తెలుస్తుంది. దాంతో పాటుగా కార్తిక్ స్టైల్ ఆఫ్ కామెడీ ఈ సినిమాలో పుష్కలంగా ఉండబోతుందని ట్రైలర్ తో అర్థమైంది. సత్యప్రేమ్ గా కార్తిక్ ఆర్యన్ కనిపించగా.. కథ పాత్రలో కియారా నటించనట్లు తెలుస్తుంది. వీళ్లిద్దరి పరిచయం, ప్రేమ, పెళ్లి, మనస్పర్థలు, భావోద్వేగాల సమ్మేళ్లనంగా సినిమా ఉండబోతుందని ట్రైలర్ తో స్పష్టమయింది. నేను వర్జిన్ ని, నా వైఫ్ కోసం శీలాన్ని దాచుకున్నాను. నేను ఈ భూమ్మిదికి నిన్ను ప్రేమించడానికి మాత్రమే వచ్చాను అనే డైలాగ్స్ ట్రైలర్ కే హైలెట్ గా నిలిచాయి. నదియా వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైనమెంట్స్, నమహా పిక్చర్స్ ప్రొడక్షన్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

# నాగ చైతన్య భూల్ భూలయ్యా-2 రీమేక్ చేస్తున్నాడా.. క్లారిటీ ఇచ్చిన చై టీమ్



ప్రస్తుతం నాగచైతన్య ఓ మంచి కంబ్యాక్ కోసం ఎదురు చూస్తున్నాడు. రెండేళ్ల క్రితం వచ్చిన లవ్ స్టోరీ తర్వాత ఇప్పటివరకు ఆయనకు సాలిడ్ హిట్ లేదు. నాగ్ తో కలిసి చేసిన బంగార్రాజు బ్రేక్ ఈవెన్ కంప్లీట్ చేసుకోకుండానే వెనుదిరిగింది. ఇక థ్యాంక్యూ సినిమా గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత బెటర్. అక్కినేని అభిమానులు సైతం ఈ సినిమా రిజల్ట్ ను జీర్ణించుకోలేకపోతున్నారు. ఇక రీసెంట్ గా విడదులైన కస్టడీ కూడా ఘోరంగా పరాజయం పాలైంది. కొన్ని ఏరియాల్లో పబ్లిసిటీ ఖర్చులు కూడా వెనక్కి తీసుకురాలేకపోయింది. దాంతో నాగచైతన్య ఇప్పుడు మంచి కంబ్యాక్ కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ క్రమంలో చైతన్య కొత్త కథతో వెళ్లడం కంటే రీమేక్ స్టోరీతో సేఫ్ కావడం బెటర్ అని భావిస్తున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. అంతేకాకుండా గతేడాది బాలీవుడ్ లో కోట్లు కొల్లగొట్టిన భూల్ భూలయ్య-2 సినిమాను రీమేక్ చేస్తున్నట్లు తెగ చర్చలు నడుస్తున్నాయి. అయితే తాజాగా వీటిపై నాగచైతన్య టీమ్ స్పందించింది. రీమేక్ చేస్తున్న వార్తల్లో నిజం లేదని, వాటిని నమ్మొద్దని తెలిపింది. అంతేకాకుండా నాగచైతన్య సినిమాలకు సంబంధించిన ప్రకటనలు అఫీషియల్ గా తామే చెప్తామని, అంతవరకు ఎలాంటి న్యూస్ పట్టించుకోవద్దని స్పష్టం చేసింది. దాంతో రీమేక్ పై వస్తున్న వార్తలకు క్లారిటీ వచ్చేసింది. ఇక నాగచైతన్య తన తదుపరి సినిమాను గీతా ఆర్ట్స్-2 బ్యానర్లో సినిమా చేయనున్నాడు. దర్శకుడి ఎవరన్నది ఇంకా క్లారిటీ లేదు కానీ.. చైతూ ఈ సినిమాలో ఫిషింగ్ బోటు డ్రైవర్‌గా కనిపించబోతున్నట్టు తెలియజేశాడు. గుజరాత్‌లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా సినిమా ఉండబోతుందని టాక్. దీనితో పాటు నాగచైతన్య నటించిన ధూత వెబ్ సిరీస్ షూటింగ్ పూర్తి చేసుకుని స్ట్రీమింగ్ కు రెడీ ఉంది.

# “మేడమ్”కనుసైగల్లో
# అక్రమ నిర్మాణాలు



- సికింద్రాబాద్ సర్కిల్ ఏసీపి ముంతాజ్ బేగం అవినీతికి అంతం లేదా.?
- టౌన్ ప్లానింగ్ అధికారులు ఆడిందే ఆట పాడింది పాట
- అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న వీరికి కనపడవా.?
- స్థానికులు ఫిర్యాదు చేసిన పట్టించుకోరా.?
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది.?
- అధికారులకు కావలసినవి అందిస్తే నిర్మాణాలు కనపడవా.?
- కార్పొరేటర్ల అండ దండలతో ఎన్ని అంతస్తులైనా కట్టొచ్చా.?



**సీతాఫలమండి (ప్రశ్న న్యూస్)** నలుగురు చూసి నవ్విపోదురు నాకేం సిగ్గు అన్నట్లుగా మారింది సికింద్రాబాద్ నియోజకవర్గం లోని ప్రజా ప్రతినిధుల పరిస్థితి. అధికారులను కలిసి మరీ అక్రమ నిర్మాణాలకు సహకరించండి అంటూ మరి అవినీతికి అక్రమాలకు పాల్పడుతున్నారు బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు. మున్సిపల్ శాఖ మంత్రి కార్పొరేటర్లు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు అన్నారు అంతా ఉత్తిత్తితేనా.? ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారి ఏసిపి ముంతాజ్ బేగం కు కనపడతలేవా.? ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న జోనల్ కమిషనర్, ఉన్నత స్థాయి అధికారులకు, విజిలెన్స్ అధికారులకు ప్రజలు ఫిర్యాదు చేసిన ఏసీపీ ముంతాజ్ బేగంపై చర్యలు తీసుకోకపోవడంతో స్థానిక ప్రజలు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారుకు కావలసింది చెల్లిస్తే అక్రమ నిర్మాణాలు వీరికి కనపడవా.? మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాలను కూడా టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం చూస్తుంటే భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఉన్నతాధికారులకు కూడా తెలుసా.? టౌన్ ప్లానింగ్ ఏసిపి లు క్షేత్రస్థాయిలో పర్యటించక పోవడంతో కిందిస్థాయి సిబ్బందితో కావలసిన పనులు చేసుకోవడం వలన సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ కట్టడాలు భారీగా వెలుస్తున్నాయని టౌన్ ప్లానింగ్ అధికారులు, కార్పొరేటర్లు, అధికార పార్టీ నాయకులు అక్రమ నిర్మాణాలకు పూర్తి సహాయ సహకారాలు ఉండడంవల్ల అక్రమ నిర్మాణాల దగ్గరికి అధికారులు ఎవరూ వెళ్లడం లేదని సామాన్య ప్రజలు చిన్న ఇల్లు కట్టుకుంటే మున్సిపల్ అధికారులు వచ్చి హడావుడి చేస్తారే ఇంత భారీగా 6 అంతస్తుల అక్రమ నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ ఏసీపీ ముంతాజ్ బేగం ఎందుకు వీరిపై చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. లంచాలు ఇస్తే చాలు ఎన్ని అంతస్తులైనా కట్టుకోవచ్చా అలాంటప్పుడు జిహెచ్ఎంసి నియమనిబంధనలు ఎవరికోసమని ప్రశ్నిస్తున్నారు. సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు కావలసింది ముట్ట జెప్పితే ఎంతైనా అక్రమ నిర్మాణం చేసుకోవచ్చు అంతేగా మరి. రాజకీయ నాయకులు, టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ అక్రమ నిర్మాణాలను భారీగా ప్రోత్సహిస్తున్నారని ఇలాంటి వారిపై జిహెచ్ఎంసి కమిషనర్, ఉన్నత అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మెట్టుగూడ డివిజన్ పరిధిలోని 12-8-275/6/2 బిజెపి గల్లీ కంపౌండ్ వెనుక భాగంలో ఆరు అంతస్తులు అక్రమ నిర్మాణం జరుగుతున్న ఇప్పటివరకు నోటీసులు ఇవ్వకుండా ముందు రంగులు వేసుకోవాలని చెబుతూ టౌన్ ప్లానింగ్ ఏసీపీ ముంతాజ్ బేగం జిహెచ్ఎంసి ఆదాయాన్ని పూర్తిగా తన ఖాతాలో వేసుకుంటున్నారనిస్థానికులు మండిపడుతున్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని అధికారులకు తెలిసిన పట్టించుకోరా.? ఉన్నత స్థాయి అధికారులతో క్షేత్రస్థాయిలో పర్యటించి అక్రమ నిర్మాణం చేపట్టిన వారిపై ప్రోత్సహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



### జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించడం మరిచిపోయారా.?



జిహెచ్ఎంసి పరిధిలోని జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి కమిషనర్ లోకేష్ కుమార్ స్పందించడం మర్చిపోయారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక ఐఏఎస్ అధికారి పరిధిలో ఇన్ని అక్రమ నిర్మాణాలు జరగడం సిగ్గుచేటు అంటున్నారు. జిహెచ్ఎంసి కమిషనర్ కు జోనల్ కమిషనర్లకు విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదులు చేసిన పత్రికలో వచ్చిన కథనాలను ట్విట్టర్ ద్వారా పెట్టిన కనీసం స్పందన లేదని ఈ అధికారులు అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించడం వలన కిందిస్థాయి అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాక్షాత్ జిహెచ్ఎంసి కమిషనర్ సైతం ట్విట్టర్ ఫిర్యాదులపై స్పందించినప్పుడు ట్విట్టర్ అకౌంట్ క్లోజ్ చేసుకోవాలని లేక ఫిర్యాదులపై చర్యలు తీసుకోమని మీడియా ముఖంగా తెలియజేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సికింద్రాబాద్ సర్కిల్ ఏసిపి ముంతాజ్ బేగం చేస్తున్న అవినీతి అక్రమాలపై వెంటనే విజిలెన్స్ అధికారులచే విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డుపై గొడవ, మూడు రోజులు జైలు శిక్ష

- పోలీస్ స్టేషన్లో సెటిల్మెంట్లకు పాల్పడుతున్న నేతలు - ఎఫ్ఐఆర్ కూడా సరిగా రాయలేని దుస్థితిలో అధికారులు
- కిందిస్థాయి అధికారుల బాధ్యతారాహిత్యాన్ని పట్టించుకోని ఉన్నత అధికారులు



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** యువతకు హద్దు అదుపు లేకుండా విచక్షణ రహితంగా గొడవలు పడుతున్నారు.చిన్న పెద్ద తేడా లేకుండా క్షణికావేశంలో స్పృహ తప్పి భౌతిక దాడులకు దిగుతున్నారు.జంటనగరల్లో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం ప్రతి చిన్నదానికి గొడవపడుతూ ఇతరులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.కొన్ని సందర్భాల్లో ఇలాంటి గలాటాలను చూసి పౌరులు భయాందోళనలకు గురి అవుతున్నారు.మరొ విషయం ఏమిటంటే ఈ సంఘటనల వల్ల ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఒక్క గొడవ ఎంతమంది ని ఇబ్బందులకు గురి చేస్తుందంటే, ఉదాహరణకు సంఘటన చోటు చేసుకున్న సంబంధింత (పోలీస్ స్టేషన్)ల్యాండ్ అండ్ ఆర్డర్, ట్రాఫిక్ రెండు విభాగాల అధికారులను ఇబ్బందికి గురి చేసే సంఘటనలు. సభ్యసమాజంలో ఇలాంటి సమస్యలు ప్రజలను ఇబ్బందులు గురి చేస్తున్న నేపథ్యంలో పోలీసులు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన పరివర్తన రాకపోవడంతో, బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నిన్న ఓ హెూటల్ ముందు రాంగ్ పార్కింగ్ చేసినందుకు యజమాని వాహనదారున్నిమందలించడంతో గొడవకు దారితీసింది.చిన్నపాటి విషయం కాస్త పెద్ద గాలి వాన గా మారడంతో స్థానికులు చోరవతీసుకొని ఇరువురిని విడిపించె ప్రయత్నం చేసినా ఇద్దరు మాటా మాటా పెరిగి పిడిగుద్దులతో ఒకరి పై ఒకరు దాడి చేసుకున్నారు.విషయంచేయి జారుతున్నదని బోయిన్ పల్లి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని ఇరువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.మాట్లాడుకుంటే పోయే సమస్యను అందరికీ ఇబ్బంది కల్గిస్తారా అంటూ సెక్టార్ ఎస్సై రాజు కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు.సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టు లో పద్నాలుగవ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ గమనించిన న్యాయ మూర్తి యువతకు సమాజం పట్ల గౌరవం బాధ్యతఉండాల్సింది పోయి రోడ్డు నడిబొడ్డున చిన్న విషయానికి పెద్ద గొడవను సృష్టిస్తారా అంటూ ఇద్దరికీ మూడు రోజుల జైలు శిక్ష విధించారు.గతంలోనగర పౌరులు బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్నారనిఫాస్ట్ ట్రాక్ కోర్టులు సోషల్ పన్నిమెంట్ ఇచ్చేవారు.కానీ వీరి విషయంలోప్రజలు కోర్టు తీర్పును స్వాగతిస్తున్నారు .అలస్యంగా వెలుగులోకి వచ్చిన విషయం తిరుమల గిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల ఇరవై ఎనిమిది వ తారీఖున బోయిన్ పల్లి మార్కెట్ పక్కనే ఉన్న పెట్రోల్ పంపు లో పెట్రోల్ గురించి వచ్చిన యువకులుపెట్రోల్ సిబ్బంది పై పిడిగుద్దులతో దాడి చేశారు.యాజిమాని ఫిర్యాదు తో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సిసి కెమెరాలు పరిశీలించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ఆపై 70 బీ పిట్టి కేసు నమోదు చేశారు .

ఇలా నగరంలో వివిధ పోలీస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంటున్న సంఘటనలు కోకొల్లలు. నగరంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కోర్టు తీర్పు యువతను మార్చే విధంగా ఉందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### ఎఫ్ఐఆర్ కూడా సరిగ్గా రాయలేని దుస్థితి..

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ఓ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫుట్ పాత్ పై బిర్యాని వ్యాపారి ఓవరాక్షన్ తో జర్నలిస్టులపై దాడి చేస్తే ఎన్నిసార్లు డయల్ 100కు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయితే అంతవరకు బాగానే ఉన్నా ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు సదరు బిర్యానీ సెంటర్ వ్యాపారిని తీసుకువచ్చి పూర్తి వివరాలు సేకరించారు. ఎఫ్ ఐ ఆర్ లో జర్నలిస్టులపై దాడి చేసిన ఫుట్ పాత్ వ్యాపారి పేరు మాత్రం నమోదు చేయకుండా అన్నోన్ అంటూ ఎఫ్ ఐ ఆర్ రాయడం విడ్డూరంగా మారింది. దాడి చేసిన వ్యక్తిని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి పూర్తి వివరాలు సేకరించి అతని మందలించి ఎఫ్ఐఆర్ లో అతని పేరు రాయకపోవడం వెనుక అంతర్యం ఏమిటో.? ఎఫ్ ఐ ఆర్ కూడా సరిగ్గా రాయలేని దుస్థితిలో మన పోలీస్ శాఖ అధికారులు ఉన్నారా.? లేక ఫుట్ పాత్ వ్యాపారులతో కుమ్మక్కై ప్రజలను కొడుతున్న పోలీసులు పట్టించుకోవడం లేదా.? దేశానికి ఆదర్శవంతమైన తెలంగాణ పోలీస్ శాఖ అంటూ గొప్పలు చెప్పుకుంటున్న మన ముఖ్యమంత్రి, డిజిపీలు కనీసం ఎఫ్ఐఆర్ కూడా సరిగ్గా రాయలేని ఇలాంటి అధికారులపై ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. ఒక జర్నలిస్టుకే ఇలాంటి చేదు అనుభవం ఎదురైతే ఇక పోలీస్ స్టేషన్ కు వెళ్లే సామాన్యుల పరిస్థితి ఎంత అధ్వానంగా ఉంటుందో.

## చత్తీస్గడ్‌కి తరలిపోతున్న
# తెలంగాణ యూరియా

- అధికారుల అండదండలు లేకుండా ఇదంతా జరుగుతుందా
- అక్రమార్కులపై చర్యలు తీసుకుంటారా లేదా
- చెరుకూరు ఫెర్టిలైజర్ దుకాణాలకు నిబంధనలు వర్తించవా
- అధికారుల సహకారం లేకుండా సాధ్యమేనా




**వాజేడు (ప్రశ్న న్యూస్ )** వాజేడు మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని వ్యవసాయానికి అనువుగాని కాలంలో యూరియా తెప్పిస్తూ నిలువ చేస్తున్నట్టు నమ్మ పలుకుతూ చత్తీస్గడ్ రైతులకు అధిక రేట్లకు అమ్ముతున్న వైనం ములుగు జిల్లా వాజేడు మండలంలోని చెరుకూరు ఫెర్టిలైజర్ దుకాణాలలో జరుగుతున్నాయని వార్తలు మండలమంతా గుప్పు మంటున్నాయి ఫెర్టిలైజర్ దుకాణదారులు మండలంలో పేరు ఉన్న వ్యక్తులు కావడం చేత పై అధికారులు సూసి సూడనట్లు వ్యవహరిస్తున్నారని అనుమానాలకు తావిస్తూ నెల రోజులుగా యూరియా ఛత్తీస్గఢ్ కి తరలింపు ప్రక్రియ యదేచ్ఛగా సాగుతున్న కనీసం అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేయకపోవడం విడ్డూరంగా ఉందని స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు చత్తీస్గడ్ రాష్ట్రంలో సకాలంలో యూరియా దొరకక నానా అవస్థలు పడుతున్నారు రైతులు తెలంగాణ లోని ములుగు జిల్లా వాజేడు మండలం చెరుకూరు గ్రామంలోని కొన్ని ఫెర్టిలైజర్ దుకాణాలను మాట్లాడుకొని అదే పనిగా యూరియా 163 జాతీయ రహదారి గుండా యదేచ్ఛగా తరలించకపోతున్న వ్యవసాయ అధికారులు అంటి ముట్టనట్లు వ్యవహరించడం తో స్థానిక రైతులు వ్యవసాయ సీజన్ కాలంలో యూరియా దొరకక నానా అవస్థలు పడుతున్నారు ఇదే అదనుగా ఫర్టిలైజర్ యజమానులు 266 రూపాయలకు అమ్మాల్సిన యూరియా బస్తా 450 నుండి 700 రూపాయల వరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు మండలంలోని రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడినప్పుడు మాత్రం ప్రభుత్వం వ్యవసాయ శాఖ అంచనా వేయలేక పోయిందని త్వరలోనే యూరియా కొరత అధిగమించి సప్లై చేస్తామని చెబుతారు కానీ ఇలాంటి అక్రమాలు జరిగే టప్పుడు మాత్రం ఏ అధికారి స్పందించకపోవడంతో తెలంగాణ రైతులు నష్టపోతున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఛత్తీస్గఢ్ కు యూరియా తరలిపోకుండా ఆపాలని అక్రమాలకు పాల్పడే ఫెర్టిలైజర్ దుకాణాలపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

# డ్యామ్ పేల్చివేత
## ఉక్రెయిన్ అనుకున్నదే జరిగింది..

- డ్యామ్ పేల్చివేత పని రష్యాదే: ఉక్రెయిన్
- పరిసర ప్రాంతాల్లోని వారిని యుద్ధ ప్రాతిపదికన ఖాళీ
- పేల్చివేత నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ అత్యవసర భేటీ



ఉక్రెయిన్ : కొద్ది నెలలుగా సాగుతున్న ఉక్రెయిన్ – రష్యా యుద్ధంలో మరో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ఇటీవల కాలంలో జరుగుతున్నపరిణామాల నేపథ్యంలో ఉక్రెయిన్ లోని భారీ డ్యామ్ ను పేల్చేసే ప్రమాదం ఉందని భావించారు. అందుకు తగ్గట్లేగా ఈ రోజు (మంగళవారం) తెల్లవారుజామున నీపర్ నదిపై ఉన్న ‘నోవా కఖోవ్కా’ డ్యామ్ ను పేల్చేసిన దారుణ ఉదంతం చోటు చేసుకుంది.దీంతో.. నీరు వరదలా ముంచుకు రావటంతో.. దీని పరిసర ప్రాంతాల్లోని వారిని యుద్ధ ప్రాతిపదికన ఖాళీ చేయిస్తున్నారు. దక్షిణ ఉక్రెయిన్ లోని ఖెర్సాన్ కు 30కి.మీ. దూరంలో ఉండే ఈ డ్యామ్ ను వ్యూహాత్మకంగా కీలకమైనదిగా చెబుతారు.ఈ డ్యామ్ సైజ్ ఎంతన్న విషయాన్ని చెప్పాల్సి వస్తే.. 30మీటర్ల ఎత్తు.. వందల మీటర్ల పొడవుతో ఉంటుంది. దీన్ని 1956లో కఖోవ్కా జలవిద్యుత్ కేంద్రంలో భాగంగా నిర్మించారు. ఈ రిజర్వాయర్ లో 18క్యూబిక్ కిలోమీటర్ల నీటిని నిల్వ ఉంచే కెపాసిటీ ఉంది.ఇందులో ఉండే నీరు.. గ్రేట్ సాల్ట్ లేక్ లోని నీటితో సమానంగా చెబుతున్నారు. ఈ డ్యామ్ పేల్చివేతతో ఉక్రెయిన్ కు కరెంటు కష్టాలు మరింతగా పెరగనున్నాయి. ఇప్పటికే దేశానికి అణువిద్యుత్ ను ఇచ్చే జపోరిజియా రష్యా స్వాధీనంలోకి వెళ్లిపోయిన విషయం తెలిసిందే.గడిచిన కొన్ని నెలలుగా ఈ డ్యామ్ సమీపంలో పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయి. డ్యామ్ పేల్చివేత పని రష్యాదేనని ఉక్రెయిన్ ఆరోపిస్తోంద.? అయితే.. అదేమీ కాదని రష్యా చెబుతోంది. ఈ పేల్చివేత ఉగ్రదాడిగా రష్యా అభివర్ణిస్తోంది. ఖెర్సాన్ లో లోతట్టు ప్రాంతాలను రానున్న ఐదు గంటల్లో వరద ముంచెత్తుతుందని అంచనా వేస్తున్నారు. ఈ డ్యామ్ పేల్చివేతతో వేలాది మంది ప్రాణాలు ప్రమాదంలో పడినట్లుగా చెబుతున్నారు.డ్యామ్ లోతట్టు ప్రాంతంలోని వారు.. ఎలక్ట్రానిక్ వస్తువులు.. అత్యవసర వస్తువులతో పాటు.. నిత్యవసరాలు తీసుకొని ప్రజలు తమ ప్రాంతాల్ని ఖాళీ చేయాలని అధికారులు కోరుతున్నారు. డ్యామ్ పేల్చి వేతను పర్యావరణ విధ్వంసంగా ఉక్రెయిన్ అధికారులు అభివర్ణిస్తున్నారు. ఈ పేల్చివేత నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ అత్యవసర భేటీని నిర్వహిస్తున్నారు.

### మహిళలకు నరక కూపంగా మారుతున్న ఆఫ్ఘనిస్తాన్

**న్యూ ఢిల్లీ /ఆఫ్ఘనిస్తాన్ :** ప్రపంచం మొత్తం అభివృద్ధి విషయంలో ముందుకుపోతుంటే... తాలిబన్ల పాలనలో ఆఫ్ఘనిస్తాన్ మాత్రం గంటకు 10000 కి.మీ. వేగంతో తిరోగమనంలో దూసుకుపోతుంది! లింగ వివక్ష మాటున ఆటవిక చర్యలకు పాల్పడుతున్నారు తాలిబన్లు. ఫలితంగా మహిళలకు ఆఫ్ఘనిస్తాన్ ఒక నరక కూపంగా మారుతుంది. ఈ క్రమంలో తాజాగా జరిగిన ఒక సంఘటన... ఆ దేశంలో ఆడపిల్లగా వారి పుట్టిన పరిస్థితిని కళ్లకు కట్టినట్లు చూపిస్తుంది.అఫ్గానిస్తాన్ లో గల పాఠశాళల్లో విషప్రయోగం జరిగింది. బాలికలే లక్ష్యంగా ఈ సంఘటన జరిగింది. ఇందులో భాగంగా సుమరు 80 మంది బాలికలు ఆసుపత్రి పాలయ్యారు. పైగా 1వ తరగతి నుంచి 6వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ విషప్రయోగం చోటుచేసుకుందని తెలుస్తుంది. ప్రపంచం మొత్తం విస్తుపోయేలా జరిగిన ఈ దారుణ ఘటన వెనక లింగ వివక్ష ఉండటం గమనార్హం!ఆఫ్ఘన్ లోని నస్వాన్-ఎ-కబోద్ ఆబ్ స్కూల్ లో 60 మంది నస్వాన్-ఎ-ఫైజాబాద్ పాఠశాలలో మరో 20 మంది పిల్లలు విషప్రయోగానికి గురయ్యారని తెలుస్తుంది. ఈ రెండు ప్రాథమిక పాఠశాలలు ఒకదానికొకటి దగ్గరగానే ఉంటాయి. అయితే ఆడపిల్లలు చదువుకోవడాన్ని ఏమాత్రం అనుమతించని అంగీకరించని తాలిబాన్ల సానుబూతిపరులే ఈ పనికి పూనుకునారని కథనాలు వస్తున్నాయి.కాగా అమెరికా సేనలు వెనక్కి వెళ్లిపోవడంతో అఫ్గానిస్తాన్ లో 2021 ఆగస్టు నుంచి తాలిబన్ల పరిపాలన మళ్లీ మొదలైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా... తాము పూర్తిగా మారిపోయామని ప్రజలను కన్నబిడ్డల్లా కాపాడుకుంటామని తొలుత ప్రపంచాన్ని నమ్మించే ప్రయత్నం చేసిన ఈ తాలిబన్ ముష్కరులు ఆచరణలో మాత్రం రాక్షస పాలనను తలదన్నేలా పరిపాలిస్తున్నారు.వీరిపాలనలో ఆఫ్ఘన్ లో బాలికలకు చదువులు లేవు ఉద్యోగాలు లేవు ఆర్థిక స్వేచ్ఛ అనే మాటే లేదు. అయితే అఫ్గాన్ లో కొన్నిచోట్ల బాలికలకు ప్రాథమిక విద్య వరకూ అందుబాటులో ఉంది. అంటే ఆరో తరగతి వరకూ పాఠశాలలకు వెళ్లి చదువుకోవచ్చు. అయితే తాజాగా ఆ హక్కును కూడా అక్కడి బాలికలు కోల్పోతున్నారు. ఎదురుతిరిగి నడుస్తున్న స్కూళ్లలో ఇలా విషప్రయోగాలు జరుగుతున్నట్లు తెలుస్తుంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588